ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM


PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

విజయవాడ fb.com/vaartha

9-9-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 221, పేజీలు : 10+4 వెల : 6.50

జగజ్జనని చిట్‌ఫండ్స్ ఆస్తులు జప్తు: సిఐడి 6లో

రాష్ట్రంలో 14 నుంచి మరో 5 వైద్యకళాశాలలు


శుక్రవారం రాత్రి న్యూఢిల్లీలో భేటీ అయిన అమెరికా అధ్యక్షుడు బైడెన్, ప్రధాని మోడీ

# జి-20కి అంతా రెడీ

## భారత్ అధ్యక్షతన న్యూఢిల్లీలో సదస్సు నేడే ఆరంభం

- హాజరవుతున్న అమెరికా అధ్యక్షుడు బైడెన్, బ్రిటన్ ప్రధాని సునాక్, జపాన్ ప్రధాని ఫుమియో కిషిడా, కెనడా ప్రధాని ట్రుడో, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మక్రాన్, బంగ్లా ప్రధాని హసీనా బేగం, ఇంకా మరికొన్ని దేశాల అధినేతలు
- దాదాపు 40మంది అధినేతలు, ప్రముఖులు ఇతర దేశాలనుంచి రాక
- బైడెన్‌కు తన నివాసంలో ప్రైవేటు విందు ఇచ్చిన ప్రధాని మోడీ
- విదేశీ అతిథులకోసం కనీవినీ ఎరుగని రీతిలో భారీ ఏర్పాట్లు రాజధాని అంతటా అత్యంత భారీ బందోబస్తు

### మోడీ, బైడెన్ భేటీ

#### పలు ద్వైపాక్షిక ఒప్పందాలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** భారత్ సారథ్యంలో జరిగే జి20 శిఖరాగ్రసమావేశానికి ఢిల్లీ వచ్చిన అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ భారతప్రధాన మంత్రి నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. ద్వైపాక్షిక చర్చల్లో పలు కీలక అంశాలు ప్రస్తావకు వచ్చినట్లుసమాచారం. హైటెక్నాలజీ, రక్షణ, వాణిజ్యం, శుద్ధ ఇందని, రష్యా ఉక్రెయిన్ యుద్ధం తదితర అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఇటీవలప్రధాని మోడీ అమెరికా పర్యటనలో జరిగిన ≫2

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** భారత్ అధ్యతన రెండురోజులపాటు జరిగే జి20 దేశాల కూటమి సదస్సుకు సర్వం సిద్ధం అయింది. అగ్రరాజ్యాల అధినేతలతోపాటు సుమారు 40 దేశాలకు చెందిన 40 మంది ప్రతినిధులు వారి వెంట వచ్చే ప్రతినిధిబృందాలు శని, ఆదివారాల్లో జరిగే జి20 సమావేశాల్లో పాల్గొంటున్నారు. వీరితోపాటుగా జి20 దేశాల సెంట్రల్ బ్యాంకుల గవర్నర్లు, అంతర్జాతీయ ఆర్థిక సంస్థల ఎండిలు కూడా పాల్గొంటుండటంతో భారత్ జి20 చరిత్రలోనే అత్యంత ఘనంగా ప్రతిష్టాత్మకంగా ఈసమావేశాలను నిర్వహిస్తోంది. న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో ఉన్న భారత్ మండపంలో ఈ సదస్సు జరుగుతుంది. ముందురోజు సమా వేశాల్లోనే ప్రధానిమోడీతో పలు దేశాల అధ్యక్షులు, ప్రధానులు ద్వైపాక్షిక భేటీలు నిర్వహిస్తారు. వాస్తవానికి ప్రధానిమోడీ శుక్రవారంనుంచే ద్వైపాక్షిక భేటీల్లో నిమగ్నం అయ్యారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, జపాన్ ప్రధాని ఫుమియోకిషిడా, కెనడా ప్రధాని జస్టిన్‌ట్రుడావు, బ్రిటన్‌ప్రధాని రిషిసునక్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్‌మాక్రాన్, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని అల్బనీస్, జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్‌షోల్జ్, దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్‌సుక్ యోల్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామ్ ≫2


శుక్రవారం బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌కు పాలం విమానాశ్రయంలో ఘనస్వాగతం పలుకుతున్న కేంద్రమంత్రి అశ్విని కుమార్




## బిజీబిజీ మోడీ

### 15 పైగా ద్వైపాక్షిక భేటీలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** భారత్ అధ్యక్షత వహిస్తున్న ప్రతిష్టాత్మక జి 20 శిఖరాగ్ర సదస్సు వేళ ప్రధానమంత్రి నరేంద్రమోడీ వరుస సమావేశాలతో బిజిబిజీగా గడపనున్నారు. నేటి నుంచి మూడు రోజులపాటు ప్రపంచనేతలతో 15కు పైగా ద్వైపాక్షిక భేటీల్లో పాల్గొనను న్నారు. ఈ మేరకు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ప్రధాని మోడీ తన నివాసంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాతో ద్వైపాక్షిక సమావేశాలు జరపనున్నారు. మారిషస్ నేతలతోనూ ఆయన భేటీ కానున్నారు. ఇక, జి20 సదస్సు మధ్యలో యూకె ప్రధాని రిషి సునాక్‌తో పాటు జపాన్, జర్మనీ, ఇటలీ దేశాధినేతలతోనూ ఆయన ద్వైపాక్షిక సమావేశాల్లో ≫2

### అధ్యక్ష హోదాలో మొదటిసారి

## వచ్చిన బైడెన్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** జి20 సమావేశాల్లో పాల్గొనేందుకు అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ భారత్‌కు వచ్చేసారు. అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికయిన తర్వాత మొట్టమొదటి సారిగా బైడెన్ భారత్‌లో పర్యటిస్తున్నారు. ఎయిర్‌ఫోర్స్ విమానంలో వచ్చిన బైడెన్ ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో దిగారు. వెంటనే ఈరోజే ప్రధానమంత్రి నరేంద్రమోడీతో పాటు ద్వైపాక్షికచర్చల్లో పాల్గొన్నారు. అలాగే భారత్‌నుంచి మధ్య ప్రాచ్యదేశాలు, యూరోపియన్ దేశాలతో నేరుగా కనెక్టి విటీని పెంచే మార్గంఏర్పాటుకు ఉన్నప్రాజెక్టు పైనే చర్చకు వస్తుందని అంచనా. భారత పర్యటనకు బయలుదేరే ముందు బైడెన్ తన సోషల్‌మీడియాలో ట్వీట్‌చేసారు. ≫2

### ఖర్గేకు అందని ఆహ్వానం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** భారత్ అధ్యక్షతన ప్రతిష్టాత్మకంగా రెండురోజులపాటు జరిగే జి20 సమావేశాలకుగాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇస్తున్న అధికారిక విందుకు రాజ్యసభ విపక్షనేత, ఎఐసిసి అద్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గేకు ఆహ్వానం లేదు. ఖర్గే కేబినెట్ మంత్రి ర్యాంకుతో ఉన్నారు. అంతేకాకుండా శతాధిక వర్షపార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడుగా కూడా ఉన్నారు. అయితే అధికారిక సమాచారం ప్రకారం ఏపార్టీకి చెందిన నాయకుడిని కూడా ఆహ్వానించలేదని అందుకే ఖర్గేను కూడా ఆహ్వానించలేదని చెపుతున్నారు. అందరు కేబినెట్; సహాయ మంత్రులు, అందరు ముఖ్యమంత్రులను ఈ విందుకు ఆహ్వానించారు. అలాగే కేంద్రప్రభుత్వశాఖల్లోని అందరు కార్యదర్శులకు కూడా ఆహ్వానాలు పంపిం చారు. మాజీ ప్రధానమంత్రులు డా.మన్మోహన్ సింగ్; హెడి దేవేగౌడలను కూడా ఆహ్వానిం ≫2

## వ్యవసాయ అభివృద్ధిలో 'రైతు భరోసా' కీలకం



### ఈ కేంద్రాల నుంచే రైతులకు సహకార బ్యాంకింగ్ సేవలు
### 10,750 ఆర్బీకేల ద్వారా యంత్రసేవ: సిఎం జగన్ ఆదేశం

**విజయవాడ, సెప్టెంబరు8 ,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయరంగ అభివృద్ధిలో రైతు భరోసా కేంద్రాలను ఏపీ ప్రభుత్వం కీలకంగా తీర్చిదిద్దుతుంది.సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా ఈ వ్యవస్థను అత్యంత సమర్ధ వంతంగా రూపొందిస్తుంది.సహకార బ్యాంకింగ్ సదుపాయాలను అందుబాటులోకి తీసుకుని వచ్చింది.వ్యవసాయ,ఉద్యాన ఉత్పత్తుల నుంచి ఆక్వా ఉత్పత్తుల వరకు రైతుభరోసా కేంద్రాల ద్వారా సేవలు అందించే దిశగా కార్యచరణను సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా అమలు చేస్తోంది. కంప్యూటీకరణ,డిజిటైలేజషన్ పరమైన సేవలు అందుబాటులోకి తీసుకుని వస్తుంది. వ్యవసాయ,మార్కెటింగ్,సహకారశాఖ అధికార యంత్రాంగం నుంచి లభించిన సమాచారాన్ని అనుసరించి ఈ విషయంలో సీఎం జగన్ ఎప్పటికప్పుడు అప్డేట్ సమాచారం అధికారుల నుంచి తీసుకుంటున్నారు.ఈ సందర్భంగా సీఎం జగన్ గ్రామీణ వ్యవసాయరంగంలో కీలకంగా రైతు భరోసా కేంద్రాలు ఆవిర్భవించాలని ఆదేశిస్తున్నారు.వ్యవసాయఉత్పత్తిదారుల సంఘాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు 40శాతం రాయితీలపై వ్యవసాయ పరికరాలను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణ యించింది.వ్యవసాయ పరికరాల కొనుగోలు కోసం రైతులకు ప్రభుత్వం సహకార సంఘాల ద్వారా అవసరమైన రాయితీ రుణాలను అందిస్తుం దన్నారు.రైతుభరోసా కేంద్రాలు, బహుళార్దక కేంద్రాలకు సంబంధించి, వ్యవ సాయంలో సాగు అవసరాలు, పంటకోత,నూర్పిడి తదితరంశాలకు సంబం ధించి సీఎం జగన్ అధికారులకు కొన్ని మౌలికాదేశాలు జారీ చేసారు.ఈ విషయంలో వ్యవసాయ సహాయకులు, విస్తరణాధికారులు, వ్యవసాయాధికారులు ఈ అంశంపై పూర్తి దృష్టిని కేంద్రీకరించాలన్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయాధికారులు ఎప్పుటికప్పుడు ఇందుకు సంబందించి అప్డేట్ సమాచారాన్ని కలిగి ఉండవ్యవసాయ పనిముట్లు విలువలో 10శాతం నిధులను ఆయా సహకార సంఘాలు సమకూర్చుకుంటే,బ్యాంకులు 50శాతం రుణాన్ని అందజేస్తాయన్నారు.మిగిలిన 40శాతం రాయితీని ప్రభుత్వం ఇస్తుందన్నారు.ఇందులో భాగంగానే ఇప్పటికి రెండు విడుతల రైతులకు యాంత్రీక పరికరాలు అందించామన్నారు.గతంలో ఎన్నడులేని రీతిలో పంటల నష్టానికి ఎప్పటికప్పుడు ఇన్‌పుట్ సబ్సీడీ అందిస్తున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. రాష్ట్ర ఆర్దిక వ్యవస్థలో ముఖ్యమైన వ్యవసాయాన్ని పరిపుష్టం దిశలో రాష్ట్ర ప్రభుత్వం సంస్కరణలను చేపట్టిందని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రైతులకు దేశచరిత్రలో ఎన్నడులేని రీతిలో అనేక ప్రోత్స హకాలను, పథకాలను,సదుపాయాలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నట్లు తెలిపారు.వ్యవసాయాన్ని రైతులకు అత్యంత లాభసాటి మార్చాలన్నదే తమ ప్రభుత్వలక్ష్యమన్నారు. సాగు విధానాల్లోను రైతులకు అవసర ≫2

## కానిస్టేబుల్ ఆత్మహత్య

**కర్నూలు క్రైం, సెప్టెంబరు 8,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లోకాయుక్త కార్యాలయంలో హెడ్‌కానిస్టేబుల్ ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆత్మహత్య అని ఒక వాదన ఉండగా, మరోవైపు ఆయన చేతిలో ఉన్న గన్ మిస్‌ఫైర్ అయిందన్న వాదన ఉంది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. కర్నూలు అర్మ్డ్ రిజర్వు విభాగంలో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న 1992 బ్యాచ్‌కు చెందిన సత్యనారాయణ (52) అలియాస్ సత్యం కొంతకాలంగా కర్నూలు నగరంలోని లోకాయుక్త కార్యాలయంలో గార్డుగా విధులు నిర్వహిస్తున్నారు. యధా ప్రకారం శుక్రవారం విధులకు హాజరయిన సత్యనారాయణ బాత్రూంలోకి వెళ్లాడు. లోపలి నుంచి పెద్ద శబ్దం రావడంతో అక్కడి వారు బాత్రూంవైపు వెళ్లి డోర్ తెరిచి లోపలికి చూశారు. అప్పటికే సత్యనారాయణ రక్తపు మడుగులో చనిపోయి ఉన్నారు. అతని చేతిలో ఉన్న ఎస్ఎల్ఆర్ గన్‌ఫైర్ అయినట్లు గుర్తించారు. బుల్లెట్ గడ్డంలో నుంచి తలలోకి వెళ్లి పైభాగంలో నుంచి బయటకు వచ్చింది. దీంతో ఆయన అక్కడికక్కడే మృతిచెందారు. బాత్రూంలో ఘటన జరగడంతో అది ఆత్మ హత్యనా? మిస్‌ఫైర్ అయిందా అనే విషయంపై స్పష్టత లేదు. కాగ సత్యనారాయణకు ఆర్థిక సమస్యలతో పాటు కుటుంబ సమస్యలు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఆత్మహత్య చేసుకునే స్థాయిలో సమస్యలు లేవని పోలీస్ అధికారులు తెలుపుతున్నారు. మృతునికి భార్య అనురాధ, ఇద్దరు కుమార్తెలు పద్మనందిని, మౌనికలు ఉన్నారు. పెద్దకుమార్తె ఉద్యోగం చేస్తుండగా రెండవ కుమార్తె బిటెక్ పూర్తి చేసి ఉద్యోగం ప్రయత్నాలు చేస్తుంది. ఉదయం ఇంటి నుంచి వెళ్లిన సత్యనారాయణ మరణ వార్త విన్న కుటుంబసభ్యులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు.వెంటనే లోకాయుక్త కార్యాల ≫2


కానిస్టేబుల్ సత్యనారాయణ (ఫైల్)



## కొండపై ఒంటరి 'చిరుత'!

### స్పెషల్ టైప్ కాటేజీల పరిసరాల్లో సంచారం

2లో


టాటా ఎస్ వాహనాన్ని, కారు, బైకులను ఢీకొన్న లారీ

### నగరిలో ఘోర ప్రమాదం

## ఐదుగురి మృతి

**నగరి, సెప్టెంబరు 8 ప్రభాతవార్త:** మున్సిపల్ పరిధి ధర్మాపురం వద్ద జాతీయ రహదారిలో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో 5మంది మృతి చెందగా, నలుగురు తీవ్ర గాయాలకు పాలయ్యారు. సీఐ సురేష్ వివరాల మేరకు ధర్మాపురం వద్ద జాతీయ రహదారి సిబ్బంది వారి టాటా ఎస్ వాహనాన్ని రోడ్డుపై ఉంచి నిర్వహణ పనుల నిమిత్తం జనరేటర్ రిపేరు చేస్తుండగా తిరుపతి నుంచి చెన్నైకి వెళుతున్న సిమెంటు లారీ అదుపు తప్పి టాటా ఎస్ వాహనాన్ని వేగంగా ఢీకొనడంతో పాటు అదే సమయంలో నగరి నుంచి పుత్తూరు వైపుగావస్తున్న కారు, బైకులను కూడా ఢీకొంది. ఏక కాలంలో నాలుగు వాహనాలు ప్రమాదానికి గురికావడంతో 9 మంది ఈ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలు కాగా వీరిలో 5 మంది మృతి చెందారు. మండలంలోని మిట్టపాళెం గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన భూపాలన్ (29), నితిన్(4), ఉమేష్(3), నీలావతి(26)గాయాలకు గురై తిరుపతి రుయాలో చికిత్స పొందుతూ సాయంత్రం మృతిచెందినట్టు తెలిపారు.తమిళనాడు కాంచీపురంకు చెందిన కన్నన్ (50) మృతిచెందారు.తమిళనాడు కంచికి చెందిన తిరునావుక్కరసు(32), విళుపురంకు చెందిన ≫2

## జగన్ సర్కార్ ప్రజల పాలిట శాపం

### నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత్‌చార్జీలు భారీగా పెంచారు

### నంద్యాల బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**నంద్యాల, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** ఈనాలుగు సంవత్సరాల కాలంలో వైసీపీ ప్రభుత్వం దోపిడికి దుర్మార్గానికి తెరలేపి ప్రజల పాలిట శాపంగా మారిందని నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత్ చార్జీలు విద్యుత్ కోతలతో ప్రజలు సతమతం అవుతుంటే ఈ సైకో ముఖ్యమంత్రి లండన్‌లో తిరుగుతున్నారని పరిశ్రమలను రాష్ట్రం నుంచి పారద్రోలిన ఈ ముఖ్యమంత్రిని ప్రజలు తరిమే రోజు దగ్గరలో ఉందని మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. పట్టణంలో ఫిరోజ్ అధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం బనగానపల్లె నుంచి నంద్యాలకు చేరుకున్న చంద్రబాబుకు నంద్యాల ప్రజలు అఖండస్వాగతం పలికారు. వేలాది మంది సభ ప్రాంగణానికి తరలివచ్చారు. రాజ్ థియోటర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు అలస్యంగా వచ్చినప్పటికి ప్రజలు ఎదరుచూపులు చూశారు. ఈ అరాచక ప్రభుత్వాన్ని తరమికొట్టెందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారా అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, మాండ్ర శివానందరెడ్డి, ప్రముఖ న్యాయవాది లీగల్‌సెల్ మాజీ అధ్యక్షులు తాతిరెడ్డి తులసిరెడ్డి. వైసీపీ నుండి 2000 వేల మంది అనుచరులుతో టిడిపి పార్టీలోకి వచ్చిన వహిద్‌లు ప్రసంగించారు. ఈముఖ్యమంత్రి కరుడుగట్టిన నేరస్థుడు అంటూ పలికారు. నేరస్థులకు ప్రజలను ఇబ్బంది పెట్టే మనస్థత్వం ఉంటుందని పేర్కొన్నారు. రాయలసీమకు ద్రోహం చేసిన వ్యక్తి ఈ ముఖ్యమంత్రి అంటూ పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో జరిగిన అభివృద్ధి తప్పా ఈ ప్రభుత్వంలో ఏ మాత్రం అభివృద్ధి లేదని పేర్కొన్నారు. ప్రజలపై పన్నుల భారం వేసి ఆనందంగా ఉన్న ముఖ్యమం త్రిని ప్రజలు తరిమికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. రాయలసీమకు పరిశ్రమలు తెచ్చి అభివృద్ధి చేస్తే ఈముఖ్యమంత్రి పరిశ్రమలు రాకుండాతరమికొట్టారని ఈలాంటి ≫2


శుక్రవారం నంద్యాల సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

### ఢిల్లీ మద్యం కుంభకోణం

## అప్రూవర్‌గా మారిన ఎంపి మాగుంట

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మరో నాటకీయ పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో కేంద్ర దర్యాప్తుసంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి) విచారణను ఎదుర్కొంటున్న వైఎస్సార్సీ ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి అప్రూవర్‌గా మారారు. శుక్రవారం సాయంత్రం అప్రూవర్‌గా మారిన ఎంపి ఈకేసుకు సంబంధించి ఇడి అధికారు ≫2



శుక్రవారం ఢిల్లీ వచ్చిన బంగ్లా ప్రధాని హసీనాకు స్వాగతం పలుకుతున్న కళాకారులు



శుక్రవారం ప్రధాని మోదీతో భేటీ అయిన మారిషస్‌ప్రధాని ప్రవింద్ జగన్నాథ్

# జి-20కి అంతా రెడీ

≫ ఫోసా, టర్కీ అధ్యక్షుడు రెసిప్ తయ్యిప్ ఎర్డోగాన్‌లు భారత్‌కు చేరుకున్నారు. కాగా ఈసదస్సుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ హాజరుకావడంలేదు. చైనా బృందానికి ప్రీమియర్ లీక్వియాంగ్ నేతృత్వంవహిస్తున్నారు. అలాగే వ్లాదిమిర్‌పుతిన్‌కూడా ఈ సదస్సుకు హాజరుకావడంలేదు. అంతర్జాతీయ కోర్టు ఆయనపై జారీచేసిన అరెస్టు వారంటే ఇందుకు కారణమని తెలుస్తోంది. పుతిన్‌కు బదులుగా రష్యా విదేశాంగమంత్రి సెర్గీ లావ్‌రోవ్ పాల్గొంటున్నారు. స్పెయిన్ అధ్యక్షుడు పెడ్రో సాంచెజ్‌కు కోవిడ్ సోకడంతో రావడంలేదని ధృవీకరించారు. మెక్సికో అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయెల్ లోపెజ్‌ఒబ్రడార్‌కూడా రావడంలేదు. జి20 సభ్యదేశాల ప్రతినిధులతో పాటు ఈసారి ప్రత్యేక ఆహ్వానితులుగా బంగ్లాదేశ్, నెదర్లాండ్స్, నైజీరియా, ఈజిప్టు, మారిషస్, ఒమన్, సింగపూర్, స్పెయిన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాల ప్రతినిధులు అధినేతలు హాజరవుతున్నారు. అలాగేప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ఐక్యరాజ్యసమితి ప్రతినిధులు కూడా ఈ సదస్సులో పాల్గొంటుండటం విశేషం. దాదాపుగా 40 మంది అధినేతలు, ప్రముఖులు మొత్తం సిబ్బందితోకలిపి సుమారు పదివేలమందికిపైగా ఈరెండురోజులపాటు ఢిల్లీలోజరిగే జి20 సదస్సులో పాల్గొంటున్నారు. గత ఏడాదినుంచే కార్యాచరణను షురూచేసిన భారత్ జి20 సదస్సు నిర్వహణనుప్రతిష్టాత్మకంగా తీసుకుంది. కేంద్ర మంత్రులు, కార్యదర్శులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించి వేరువేరు విభాగాల పర్యవేక్షణకు నియమించారు. షెర్పాల సదస్సుకు మాత్రం నీతి ఆయోగ్ మాజీ కార్యదర్శి అమితాబ్ కాంత్ కీలకంగా వ్యవహరించారు. సదస్సులో ఈసారి ఆఫ్రికా కూటమి 55 దేశాల సభ్యత్వం చర్చకు వస్తుందన్నది సమాచారం. అదేజరిగితే యూరోపియన్‌కూటమితోపాటు ఇకపై ఆఫ్రికా కూటమి కూడా చేరుతుంది. అయితే ఇందుకు అగ్రరాజ్యాల సమ్మతికూడా అవసరం. డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించేందుకుగాను సదస్సులో డిజిటల్ యుపిఐ లావాదేవీల కార్యాచరణతోపాటు, ఉగ్రవాదంపై సమిష్టిపోరు, వాతావరణ మార్పులకు కార్యాచరణ వంటివి కీలకంగా చర్చకురానున్నాయి. సదస్సులో ఉక్రెయిన్‌రష్యా యుద్ధం అంశం కూడా ప్రస్తావనకు వస్తుందని అంచనా. భారత్‌ చేరుకున్న అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌తో ప్రధానిమోడీ భేటీ అయ్యారు. మోడీ తన నివాసంలో అమెరికా అధ్యక్షుడికి ప్రైవేటు విందు ఇచ్చారు. మోడీ సన్నిహితులతోపాటు బైడెన్‌తో వచ్చిన ప్రతినిధిబృందం మాత్రమే ఈ విందుకు హాజరయింది. ఆహూతులకు ఎక్కడా ఆతిథ్యలోపం లేకుండా మోడీ ప్రభుత్వం పటిష్టమైన ఏర్పాట్లుచేసింది. విదేశీ అతిథులకోసం బంగారు, వెండి పళ్లాలు, ఇతర ఉపకరణాలను ప్రత్యేకంగా తయారుచేయించి సిద్ధంచేసింది. సదస్సు జరిగే ప్రగతిమైదాన్ ప్రధాన ద్వారం వద్ద అతిపెద్ద నటరాజ విగ్రహాన్ని ప్రదర్శనకు పెట్టింది. మొత్తం 1.40 లక్షలమంది బందోబస్తుకు నియమితులయ్యారు. ఎన్ఎస్‌జి, ఎస్‌పిజి, ఇంటెలిజెన్స్, ఆర్మీ, పారామిలిటరీ, ఇతర కేంద్ర రిజర్వుబలగాలు కూడా ఇందుకు నియమితులయ్యారు. ఎయిర్‌పోర్టునుంచివచ్చేప్రత్యేక కారిడార్లు ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. సాంప్రదాయ నృత్యాలతో విదేశీ అతిథులను ఆహ్వానించే ఏర్పాట్లుచేసారు. చిరుధాన్యాలతో తయారయిన వంటకాలు, భారతీయ సాంప్రదాయ వంటలను అతిథులకు విందులో ఏర్పాటుచేసారు. ప్రతిముఖ్యకూడలివద్ద అగ్నిమాపక శకటాలను సిబ్బందిని సిద్ధంచేసారు. ఇందుకోసం సుమారు 300కుపైగా వాహనాలు రెడీ అయ్యాయి. అలాగే ప్రముఖుల కాన్వాయ్‌కు ట్రాఫిక్ ఇక్కట్లు లేకుండా మొత్తం ఆంక్షలుప్రకటించారు. అలాగే ఢిల్లీలో అన్ని విద్యాసంస్థలకు మూడురోజులు శెలవులు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ, రాష్ట్రప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు ప్రకటించారు.ప్రైవేటు కార్పొరేట్ సంస్థల ఉద్యోగులకు వర్క్‌ఫ్రంహోమ్ అనుమతినిచ్చారు. అలాగేప్రముఖులందరూ బస ఏర్పాట్లుకూడా పూర్తిచేసారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌కు ఐటిసి మౌర్యలో ఏర్పాట్లుచేసారు. అలాగే వివిధ దేశాధినేతలకు సైతం ఈ ఏర్పాట్లు చకచకా పూర్తిచేసారు.

# కొండపై ఒంటరి 'చిరుత'!

**తిరుమల,సెప్టెంబర్ 8(ప్రభాతవార్తప్రతినిధి):** నిత్యం భక్తుల సంచారంతో రద్దీగాఉండే తిరుమలకొండపై ఎంటిసి ప్రాంతంలోని ప్రముఖులు బసచేసే స్పెషల్‌టైపుకాటేజీల సమీపంలో ఒంటరి చిరుత కదలికలు ఉన్నాయి. గత రెండురోజులుగా పరిసరాల్లో చిరుత సంచరిస్తున్నట్లు ట్రాప్ కెమెరాల ద్వారా గుర్తించారు. ఇక్కడ అటవీశాఖ, విజిలెన్స్ వర్గాలు అప్రమత్తమై ప్రత్యేక బోనులు ఏర్పాటు చేశారు. అయితే రెండు రోజులుగా చిరుత కదలికలు గమనిస్తున్నా బోనుకు చిక్కడం లేదనేది సమాచారం. మళ్లీగురువారం రాత్రి ఒంటరి చిరుత అదే ప్రాంతంలో సంచరించిందన్ని గుర్తించారు. జులై 13వతేదీ చిరుతపులి అలిపిరి కాలినడక మార్గంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపం లో కర్నూలుకు చెందిన నాలుగేళ్ల కౌశిక్‌పై దాడిచేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన విదితమే. గతనెలలో 11వతేదీ అదే ప్రాంతంలో నెల్లూరుకు చెందిన లక్షిత ఆరేళ్లపాప పై దాడిచేసి తీవ్రంగా తలకొరికి చంపిన విషాద ఘటనజరిగింది. దీంతో అప్రమత్తమైన టిటిడి అధికారులు, అటవీశాఖ వర్గాలు ఆపరేషన్ చిరుత మొదలుపెట్టి 300కుపైగా ట్రాప్ కెమెరాలు ఏర్పాటుచేసి బోనులు ఉంచడంతో ఐదు చిరుతలు బంధీ అయ్యాయి. ఇప్పుడు రెండు రోజులుగా ఒంటరి చిరుత తిరుమలకొండపై ఎంటిసి ప్రాంతంలో ఇఖ బంగ్లాల సమీపంలో స్పెషల్‌టైపుకాటేజీల పరిసరాల్లో చిరుత కదలికలు ఉండటంతో భక్తులను అప్రమత్తం చేశారు. అలాగే కాలినడక మార్గంలోనూ లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపంలో మరో చిరుత కదలికలున్నట్లు గుర్తించారు. రెండు చిరుతలను పట్టివేయడానికి బోనులు ఏర్పాటు చేశారు. రెండు రోజుల్లో కొండపై చిరుతను పట్టివేయడానికి అటవీశాఖ అధికారులు నిరంతరం గమనిస్తున్నారు.

## కానిస్టేబుల్ ఆత్మహత్య

≫ యానికి చేరుకొని అక్కడ సత్యనారాయణ మృతదేహం వద్ద తీవ్ర స్థాయిలో రోదించారు. వారి రోదన విన్న స్థానికులు సైతం కంటతడి పెట్టడం గమనార్హం. ఇదిలా ఉండగా సత్యనారాయణకు విధుల్లో కూడా మంచి పేరుఉంది. గతంలో ఎస్పీ, డిఐజి స్థాయి అధికారుల వద్ద డ్రైవర్‌గా పనిచేసి మంచి గుర్తింపు పొందారు. సత్యనారాయణ మృతిపట్ల కర్నూలు జిల్లా పోలీసులు ప్రగాఢ సానుభూతిని వెల్లడించారు. కర్నూలు నాల్గవ పట్టణ పోలీస్‌స్టేషన్ ఇంఛార్జ్ ఇన్‌స్పెక్టర్ శ్రీరాంశేషు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎంపి మాగుంట

≫ లకు కీలక సమాచారం అదించారని తెలిసింది. ఈ కేసులో ఇప్పటి వరకు అప్రూవర్లుగా మారిన వారంతా సౌత్ గ్రూప్‌కు చెందిన వారే అధికంగా వుండడం గమనార్హం. ఈ కేసులో తీవ్రమైన అభియోగాలు ఎదుర్కొంటున్న ఇండో స్పిరిట్ కంపెనీలో కీలక భాగస్వామ్యం మాగుంట శ్రీనివాసులు రెడ్డిదే కావడం గమనార్హం. ఇదే కేసులో మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవ రెడ్డి అప్రూవర్‌గా మారడం తెలిసిందే. అంతకు ముందు అర బిందో ఫార్మ డైరెక్టర్ శరత్‌చంద్రా రెడ్డి కూడా అప్రూవర్‌గా మారారు. రాఘవరెడ్డి, శరత్‌చంద్ర రెడ్డిలు వెల్లడించిన వివరాల ఆధారంగా ఈడీ అధికారులు లిక్కర్ స్కాంలో అనేక మందిని విచారించారు. ఈ కేసులో హైదరాబాద్ నుంచి ఢిల్లీకి ఛార్టెడ్ ఫ్లైట్‌లో నగదు తరలింపుకు సంబంధించి ఈడీ ఎక్కువగా దృష్టి సారించిందని తెలిసింది.

## బిజీబిజీ మోడీ

≫ పాల్గొననున్నారు. ఆదివారం ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో ప్రధాని మోడీ లంచ్ మీటింగ్ నిర్వహించనున్నట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఆ తర్వాత కెనడా ప్రధానితో కొంతసేపు ముచ్చటించనున్నారు. తుర్కియే, యూఎఇ, దక్షిణ కొరియా, కొమొరోస్, ఇయు, ఇసి, బ్రెజిల్, నైజీరియా దేశాల నేతలతోనూ ప్రధాని మోడీ ద్వైపాక్షికంగా భేటీ కానున్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. సెప్టెంబరు 9,10 తేదీల్లో జరిగే జి 20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సుకు సర్వం సిద్ధమైంది. ఇందుకోసం పలు దేశాల అధినేతలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధుల రాకతో ఇప్పటికే ఢిల్లీలో సందడి మొదలైంది. ఈ సమావేశం కోసం దేశ రాజధాని అత్యంత కట్టుదిట్టమైన భద్రతా వలయంలో ఉంది. గత ఏడాది కాలంగా జి 20కి అధ్యక్షత వహిస్తున్న భారత్ ఈ సమావేశంలో ఆ బాధ్యతలను బ్రెజిల్‌కు అప్పగించనుంది.

## ఖర్గేకు అందని ఆహ్వానం

≫ చారు. బీహార్ సీఎం నితిష్‌కుమార్, జార్ఖండ్‌సిఎం హేమంత్‌సోరెన్; మమతా బెనర్జీ, ఎంకె స్టాలిన్, అరవింద్‌కేజ్రీవాల్, పంజాబ్‌నుంచి భగవంత్‌మాన్‌లను కూడా రాష్ట్రపతి ఇచ్చే విందుకు ఆహ్వానాలు పంపించారు. తొమ్మిదవ తేదీసాయంత్రం 5.45 గంటలకల్లా పార్లమెంటు హౌస్‌కు రావాలని అతిథులకు సమాచారం పంపించారు. ప్రత్యేక రవాణా ఏర్పాట్లుకూడా వారికి అక్కడినుంచి చేసారు. పార్లమెంటు హౌస్‌నుంచే వారు భారత్ మండపంకు వెళతారు. మళ్లీ అక్కడినుంచే వెనక్కివస్తారు.

## మొదటిసారి వచ్చిన

≫ ప్రతిసారి జి20 సదస్సుల్లో తమ లక్ష్యాలను సాధించేందుకు కృషిచేసామన్నారు. అభివృద్ధిచెందు తున్న దేశాలకున్న ప్రాధాన్యతలను గుర్తించి జి20 కూటమినుంచి వాటిని అందించేందుకు కృషిచేసామన్నారు. ప్రతిసారి కూడా తాము అనుకున్న లక్ష్యాలు జి20 పరంగా సమిష్టిగా సాధించగలిగామని అన్నారు. బైడెన్ తన పర్యటనలో తన వెంటనేప్రత్యేక విమానంలో వచ్చిన లిమోసిన్‌నే వినియోగిస్తారని సమాచారం. ముందుగానే అక్కడకు బైడెన్ భద్రతా సిబ్బంది, భద్రతా సలహాదారు జాక్ సల్లివాన్‌లు చేరుకున్నారు.

## మోడీ, బైడెన్ భేటీ

≫ఒప్పందాలపురోగతిపైనా చర్చించారు. భేటీ అనంతరంప్రధానిమోడీ ట్వీట్‌చేసారు. లోక్‌కల్యాణ్ మార్గ్‌లోకి బైడెన్‌ను ఆహ్వానించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. బైడెన్‌తో భేటీ ఫలప్రదంగా సాగిం దన్నారు. ఇరుదేశాల ఆర్థిక, ప్రజాసంబంధాలపై చర్చలుజరిపామన్నారు. రెండుదేశాలమధ్య పలు ఒప్పందాలుజరిగాయి. అమెరికా నేషనల్ సైన్స్ ఫౌండేషన్, భారత బయోటెక్నాలజీ విభాగం మధ్య బయోటెక్నాలజీ, బయో మాన్యుఫ్యాక్చరింగ్ ఆవిష్కరణల్లో సహకారం. శాస్త్రీయ సాంకేతికపరిశోధనల్లో రెండుదేశాలు కలిసి పనిచేయడం, సెమీ కండక్టర్ల పరిశోధన భవిష్యత్ తరం కమ్యూనికేషన్ వ్యవస్థపై సహకారం వివిధ రంగాల్లోపరిశోధనలు అభివృద్ధికి 300 మిలియన్ డాలర్ల పెట్టుబడులకు అంగీకారం, ఐదేళ్లలో అధునాతన మైక్రో డివైస్‌లో 400 మిలి యన్ డాలర్ల పెట్టుబడులకు అంగీకారం.

## నాసిరకం మందులపై విచారణ కొనసాగిస్తున్న డ్రగ్స్ కంట్రోల్ శాఖ

**విజయవాడ.సెప్టెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో డ్రగ్స్ కంట్రోల్ శాఖ నాసిరకం మందులపై విచారణ కొనసాగిస్తోంది. విజయవాడలో నిన్న డ్రగ్స్ కం ట్రోల్‌శాఖ వన్‌టౌన్(పాత బస్తీ),భవానిపురంలోని హోల్‌సేల్ మందుల దుకాణాలపై దాడులు నిర్వహించింది.ఈ దాడుల్లో ఎటువంటి బిల్లులు లేకుండా తెలంగాణా నుంచి మందులు తీసుకుని వచ్చి విక్రయిస్తున్న వారిని గుర్తించింది.మార్కెట్ విలువలను అనుసరించి రూ.లక్షల్లో మందులను స్వాధీనం చేసుకుంది, ఇద్దరు వ్యక్తులపై భవానీపురం పోలీసుస్టేషన్‌లో ఇద్దరిపై ఫిర్యాదు చేసింది.దాడుల నేపథ్యంలో ఆయా దుకాణాలల్లో మందుల సరఫరాపై శుక్రవారం విచారణ సాగించింది.లక్ష్మీపద్మావతి ఏజెన్సీ ద్వారా రూ.కోటి విలువైన నాసిరకం మందులను నీలి కిరణ్ అనేవ్యక్తి తెలంగాణ నుంచి విజయవాడ సరఫరా చేసినట్లు గుర్తించింది.అతని ద్వారా నాసిరకం మందులదందాకు సంబంధించి కీలక సమాచారాన్ని సేకరించినట్లు సమాచారం. డ్రగ్స్ కంట్రోల్ శాఖ ద్వారా జరిగిన దాడుల్లో లభించిన మందుల్లో కాలంచెల్లిన మెడిసిన్స్‌ను గుర్తిం చారంటున్నారు. శుక్రవారం కుడా డ్రగ్స్ కంట్రోల్ శాఖ నాసిరకం మందులు అమ్ముతున్నట్లుగా సమా చారం ఉన్న మందుల షాపులపై దాడులు నిర్వహి స్తుంది.ఈ వివరాలు సమగ్రంగా తెలియవలసి ఉంది.డ్రగ్స్ కంట్రోల్ శాఖదాడులు నిర్వహిస్తున్న సమాచార నేపథ్యంలో విజయవాడ సూర్యారావు పేటలోని కొన్ని మందులుదుకాణాలు యాజమానులు తెరవలేదు.

## ఐదుగురి మృతి

≫ మణికంఠన్(23), హరికృష్ణ(21), అలందూర్‌పేటకు చెందిన దినేష్(18)లు గాయాలపాలై తిరుపతి రుయాలో చికిత్స పొందుతున్నారు. వీరిలో తిరునావుక్కరసు పరిస్థితి విషమంగా ఉందన్నారు. డీఎస్పీ రవికుమార్, ఆర్డీవో సృజన హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని క్షత గాత్రులను ఆస్పత్రికి తరలించారు.

## వారం - వర్జ్యం

**9-9-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, వర్షఋతువు, కృష్ణ పక్షం
దశమి రా.7.18; ఆరుద్ర మ.2.26
వర్జ్యం రా.3.46-5.33
దుర్ముహూర్తం ఉ.5.56-6.45
శుభ సమయం ఉ.8.00-8.40
రాహుకాలం ఉ.9.00-10.30 వరకు

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:08/09/23

DAY - SINGAM SERIES Dr No:203
1st Prize Rs.100000/- 316132
2nd Prize Rs.7000/- 85968
3rd Prize Rs.3500/-
06327 08903 29163 57680 58028
63558 69994 81109 81802 84977
4th Prize Rs.200/-
0318 1417 1513 2341 3959 4031 4863
4890 6893 7198
5th Prize Rs.100/-
0160 0371 2312 2892 3250 3459 5259
5607 6512 7017
6th Prize Rs.50/-
0095 1081 2503 4685 6187 7845 9042
0102 1257 2660 4885 6254 7936 9137
0205 1374 2679 4985 6355 8400 9351
0364 1426 2826 5035 6498 8427 9419
0390 1510 2974 5154 6548 8435 9461
0482 1530 2999 5199 6566 8592 9548
0510 1587 3286 5262 6749 8646 9587
0516 1606 3375 5263 6902 8719 9646
0557 1891 3546 5305 7011 8729 9709
0592 1905 3632 5389 7035 8810 9781
0595 1964 3681 5548 7103 8816
0706 1987 3716 5590 7378 8821
0766 2138 3743 5985 7593 8835
0909 2354 3977 6117 7594 8871
1048 2372 4378 6176 7637 9023

DAY - KUIL SERIES Dr No:203
1st Prize Rs.100000/- 782954
2nd Prize Rs.7000/- 11415
3rd Prize Rs.3500/-
06364 09382 12332 20949 23428
50592 56686 70651 76696 97268
4th Prize Rs.200/-
0338 0398 1091 2146 3216 4234 4290
6376 7026 7524
5th Prize Rs.100/-
0335 2445 2518 2582 3318 4324 7822
8577 8654 9648
6th Prize Rs.50/-
0031 1905 3310 4603 6047 7419 8852
0318 1958 3376 4778 6092 7456 8993
0448 2114 3456 4857 6121 7468 9020
0671 2411 3535 4865 6136 7654 9142
0980 2637 3570 4945 6379 7681 9201
1094 2753 3624 5036 6450 7869 9311
1130 2933 3665 5055 6642 8094 9630
1158 2970 3676 5157 6816 8241 9690
1215 3081 3745 5198 6891 8244 9810
1275 3120 3914 5269 6913 8250 9836
1296 3182 4099 5532 7171 8389
1383 3214 4294 5834 7262 8470
1634 3218 4362 5904 7320 8674
1660 3238 4388 5965 7322 8686
1667 3268 4591 6003 7326 8798

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:08/09/23

DAY - ROSA SERIES Dr No:203
1st Prize Rs.100000/- 445204
2nd Prize Rs.7000/- 64917
3rd Prize Rs.3500/-
22110 36111 53680 58528 67867
69688 70168 72938 78227 84076
4th Prize Rs.200/-
0040 0326 1807 2687 3138 3745 4953
5192 7985 9441
5th Prize Rs.100/-
1374 2857 3854 3975 4317 5543 5578
7192 7532 9124
6th Prize Rs.50/-
0101 1304 3813 5081 6481 7527 8942
0117 1341 3960 5143 6553 7556 9001
0136 1530 4050 5262 6650 7565 9236
0215 1679 4185 5548 6745 7617 9271
0406 1766 4343 5596 6748 7750 9289
0448 1889 4356 5763 6774 7826 9304
0508 1998 4374 5846 6792 8028 9634
0630 2330 4471 5940 6885 8086 9671
0635 3072 4646 5989 6930 8096 9820
0694 3081 4659 6016 6949 8222 9989
0716 3087 4800 6166 6991 8237
0782 3246 4812 6207 7346 8853
0789 3329 4891 6233 7464 8872
0831 3344 4992 6280 7486 8898
0973 3448 5032 6346 7489 8905

DAY - DEAR SERIES Dr No:203
1st Prize Rs.100000/- 619427
2nd Prize Rs.7000/- 31451
3rd Prize Rs.3500/-
21409 21970 29475 38603 42851
59996 64903 75171 91282 95265
4th Prize Rs.200/-
0613 0796 1258 2068 2629 2775 4782
5490 7485 9196
5th Prize Rs.100/-
1725 3213 3899 4094 7173 7850 8731
8800 9358 9397
6th Prize Rs.50/-
0188 1488 3146 4418 5521 7283 9572
0368 1673 3166 4518 5663 7542 9604
0473 1782 3233 4543 5667 7553 9659
0496 1960 3281 4642 5748 7586 9700
0735 2056 3353 4686 5828 7821 9705
0749 2142 3357 4693 6089 7950 9824
0862 2151 3457 4733 6149 8039 9826
1084 2199 3650 4828 6201 8448 9938
1086 2473 3663 4927 6286 8729 9956
1109 2613 3840 4928 6817 8821 9992
1141 2683 4045 5310 6893 9024
1226 2737 4133 5322 7009 9039
1269 2757 4246 5339 7031 9127
1300 3074 4316 5416 7170 9173
1411 3128 4390 5479 7261 9406

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:08/09/23

DAY - THANGAM SERIES Dr No:203
1st Prize Rs.100000/- 161700
2nd Prize Rs.7000/- 40786
3rd Prize Rs.3500/-
06197 11791 16558 19366 40445
41177 59980 65061 68075 89721
4th Prize Rs.200/-
1243 1430 3580 4651 6326 6622 7806
7915 9234 9826
5th Prize Rs.100/-
0307 2481 2732 5236 5590 6075 7332
7698 8961 9517
6th Prize Rs.50/-
0058 0948 2736 4947 6529 7815 9246
0159 0969 2792 4968 6585 8070 9385
0230 1106 2876 5004 6595 8124 9482
0259 1111 2898 5360 6802 8188 9609
0260 1123 2944 5642 6806 8231 9622
0277 1258 3132 5717 6878 8258 9678
0287 1400 3138 5781 7041 8316 9739
0305 1628 3899 5784 7184 8335 9796
0479 1773 4359 5821 7223 8371 9865
0597 1942 4406 5854 7386 8525 9995
0665 1968 4497 5932 7422 8670
0703 2265 4614 5994 7471 8818
0858 2273 4788 6195 7554 8958
0892 2349 4878 6350 7801 9193
0909 2385 4906 6450 7803 9194

DAY - VAIRAM SERIES Dr No:62
1st Prize Rs.50000/- 371829
2nd Prize Rs.7000/- 30170
3rd Prize Rs.3500/-
01861 08843 34852 53545 53810
67389 68978 80993 96945 97947
4th Prize Rs.200/-
0512 0978 1242 1939 2077 2271 4588
5523 6180 7327
5th Prize Rs.100/-
0147 0613 1076 1243 1760 2572 3631
3972 7608 9691
6th Prize Rs.50/-
0000 1391 2546 3630 5850 7090 8738
0176 1462 2557 3677 5974 7107 8782
0180 1597 2605 3822 5997 7209 8850
0546 1671 2629 4037 6022 7261 8867
0588 1694 3137 4109 6302 7418 9012
0593 1759 3144 4219 6429 7574 9346
0645 1951 3146 4234 6510 7691 9364
0653 1968 3238 4550 6602 7714 9571
0672 1996 3308 4721 6724 7843 9616
0873 2010 3463 4829 6746 7900 9868
0889 2019 3504 4865 6790 8068
0965 2209 3528 4963 6794 8175
1067 2237 3548 5288 6894 8313
1280 2472 3567 5460 6966 8344
1325 2509 3569 5770 6986 8567

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:08/09/23

DAY - NALLANERAM SERIES Dr No:203
1st Prize Rs.50000/- 911941
2nd Prize Rs.7000/- 94840
3rd Prize Rs.3500/-
11797 27573 28037 41639 50210
59101 66985 82022 84105 89414
4th Prize Rs.200/-
0032 1851 1883 2352 3969 7143 7742
8063 8780 9859
5th Prize Rs.100/-
0194 1243 1748 1989 2208 4496 5577
6174 7166 7933
6th Prize Rs.50/-
0235 2498 4041 4676 6119 7521 8520
0452 2593 4082 4875 6325 7569 8602
0601 2664 4170 4941 6431 7611 8779
0657 2843 4202 4987 6538 7646 9034
0702 2923 4261 5011 6617 7827 9189
0860 2954 4351 5018 6641 7957 9389
0976 2960 4375 5199 6664 7972 9512
1047 3178 4404 5299 6739 8073 9839
1371 3212 4465 5442 6746 8106 9922
1537 3533 4481 5468 6776 8176 9946
1600 3639 4504 5512 6806 8191
1894 3760 4596 5602 7041 8195
1993 3806 4641 5613 7149 8236
2197 3890 4647 5836 7456 8455
2327 3984 4663 5909 7503 8477

DAY - MANI SERIES Dr No:62
1st Prize Rs.50000/- 436518
2nd Prize Rs.7000/- 77157
3rd Prize Rs.3500/-
00896 22374 39817 53717 57246
76126 78091 78329 94177 94650
4th Prize Rs.200/-
3291 5025 5076 5482 6875 7085 7936
7954 8409 9910
5th Prize Rs.100/-
1433 1564 1977 4965 5122 5883 6929
7585 7586 9901
6th Prize Rs.50/-
0044 0966 2907 3881 5375 7007 8929
0045 0979 3047 3968 5410 7030 9049
0116 1099 3057 3981 5556 7077 9263
0212 1283 3231 4042 5586 7105 9317
0225 1623 3330 4065 5739 7431 9344
0268 1929 3366 4156 5858 7644 9508
0283 1949 3457 4256 6017 7710 9643
0290 2127 3509 4341 6218 7772 9644
0295 2183 3544 4514 6353 7802 9799
0401 2214 3601 4763 6476 7871 9856
0501 2327 3638 4825 6660 7893
0515 2445 3675 4861 6764 8284
0526 2559 3752 4973 6769 8376
0586 2710 3755 5050 6837 8501
0887 2722 3808 5363 6995 8747

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:08/09/23

DAY - KUMARAN SERIES Dr No:203
1st Prize Rs.50000/- 745120
2nd Prize Rs.7000/- 39318
3rd Prize Rs.3500/-
01581 03854 21531 22282 40706
44894 65048 73927 82851 85604
4th Prize Rs.200/-
0654 1223 4122 4203 4775 6034 6213
6261 6506 7873
5th Prize Rs.100/-
0373 1869 3306 4106 4802 5279 5507
8391 8903 9134
6th Prize Rs.50/-
0127 1365 3263 4657 6278 7907 9105
0155 1435 3274 4862 6816 7942 9154
0234 1470 3407 4882 7008 7996 9239
0255 1625 3455 4988 7075 8249 9298
0436 1634 3491 5344 7216 8263 9356
0442 1689 3619 5414 7411 8393 9370
0588 1733 3833 5446 7472 8437 9407
0594 1812 3944 5553 7516 8503 9579
0656 2411 4087 5603 7523 8677 9724
0876 2561 4109 5696 7633 8692 9730
0966 2843 4266 5782 7765 8743
0980 2938 4424 5851 7773 8801
1007 3043 4518 5993 7802 8806
1213 3107 4623 6200 7859 8877
1229 3237 4639 6257 7905 8939

DAY - VISHNU SERIES Dr No:203
1st Prize Rs.50000/- 157727
2nd Prize Rs.7000/- 43190
3rd Prize Rs.3500/-
05008 28446 42704 43740 65907
70701 80268 84375 86300 92460
4th Prize Rs.200/-
0266 3197 4359 4701 4924 6125 6478
6914 7142 8625
5th Prize Rs.100/-
0465 2637 2679 2914 3730 3749 4995
5873 8117 8122
6th Prize Rs.50/-
0001 1986 3630 5209 6733 7580 9067
0317 2030 4021 5242 6800 7595 9259
0517 2076 4037 5424 6806 7629 9404
0523 2113 4113 5572 6811 7686 9536
0681 2297 4411 5598 6860 7687 9550
0840 2431 4463 5759 6913 7758 9646
0941 2445 4552 5803 6942 7937 9795
0971 2665 4689 5954 7107 8114 9812
1081 2836 4777 6006 7186 8296 9837
1111 2854 4780 6024 7274 8380 9881
1189 2896 4876 6071 7391 8434
1211 3118 4909 6282 7435 8674
1493 3167 4919 6335 7558 8770
1501 3195 5010 6538 7566 8850
1868 3280 5014 6543 7570 8973

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:08/09/23

SWARNALAXMI SERIES Dr No:203
1st Prize Rs.50000/- 761624
2nd Prize Rs.7000/- 61953
3rd Prize Rs.3500/-
15910 26310 37636 48414 59922
61115 72820 83619 94303 94801
4th Prize Rs.200/-
1029 1035 2154 3239 3407 4573 6043
7054 7648 8375
5th Prize Rs.100/-
0540 2530 3195 4008 4382 6458 6780
6781 7535 7559
6th Prize Rs.50/-
0179 1550 3357 4296 5427 7289 9139
0331 1585 3374 4403 5874 7334 9273
0447 1739 3468 4424 6180 7416 9289
0490 1743 3472 4474 6396 7547 9405
0646 1791 3474 4527 6760 7551 9571
0860 2314 3498 4536 6775 7799 9575
0942 2348 3627 4559 6788 8024 9660
0948 2457 3644 4607 6792 8131 9772
1116 2493 3648 4613 6796 8160 9800
1174 2581 3691 4767 6935 8336 9806
1201 2582 3729 4940 6949 8409
1256 2705 3831 5036 7011 8787
1317 2797 3962 5088 7022 8862
1347 3090 4023 5150 7193 9048
1450 3292 4292 5274 7214 9125

DAY - LION SERIES Dr No:62
1st Prize Rs.50000/- 558768
2nd Prize Rs.7000/- 36984
3rd Prize Rs.3500/-
14730 25621 36102 47376 58211
69778 71506 82488 82888 93574
4th Prize Rs.200/-
0267 3630 3639 3725 5363 5929 6042
6812 7013 8865
5th Prize Rs.100/-
0940 0950 2584 2750 3856 4661 4662
6419 6460 7108
6th Prize Rs.50/-
0015 1484 3072 5122 7077 8829 9461
0233 1630 3105 5227 7258 8847 9558
0363 1640 3295 5444 7430 8921 9564
0401 1851 3328 5458 7556 9049 9625
0405 1902 3338 5927 7682 9074 9697
0537 1977 3351 6020 7747 9116 9770
0561 2072 3735 6059 8017 9164 9827
0566 2093 4025 6445 8181 9230 9845
0628 2107 4035 6478 8204 9238 9901
1030 2108 4379 6818 8384 9314 9934
1054 2308 4744 6821 8503 9361
1092 2317 4748 6864 8505 9376
1115 2585 4753 6926 8513 9392
1142 2854 4996 6977 8696 9441
1217 3050 5023 7052 8712 9452

# 'రైతు భరోసా' కీలకం

≫ మైన సాంకేతిక,యాంత్రీక సహకారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. సేంద్రీయ వ్యవసాయ విధానాలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తామన్నారు.తక్కువ పెట్టుబడితో ఎక్కువ వ్యవసాయ ఉత్పత్తులను సాధించే దిశలో నూతన సాగుపద్ధతులను ప్రోత్సహిస్తామన్నారు.ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకు ఆర్థిక సహకారంతో ఈ సంఘాలు పరికరాలను సమకూర్చుకునే వెసులుబాటు కల్పించామన్నారు.ఈ సదుపాయానికి సంబంధించిన మార్గదర్శకాలను రైతులకు వివరించే బాధ్యతలను క్షేత్రస్థాయి నుంచి అధికారులు బాధ్యతగా స్వీకరించాలన్నారు,రైతులకు యాంత్రీకరణకు సంబంధించి రైతులకు వ్యవసాయ పరికరాల కోసం కనిష్టంగా రూ.12లక్షల నుంచి రూ.15లక్షలు,గరిష్టంగా రూ.1.20 కోట్లు నుంచి రూ.1,30కోట్లును ఆప్కాబ్ రుణంగా మంజూరు చేస్తారు.గ్రూపులకు పరికరాలను సరఫరా చేసిన తరువాతనే,ఉత్పత్తిదారులకు రాయితీ మొత్తాలను ప్రభుత్వం జమచేస్తుంది. యంత్రిక పరికరాలను రాయతీపై పొందిన సంఘాలు,కస్టమ్ హైరింగ్ సెంటరును ఏర్పాటు చేసుకుని అక్కడి ఇతర రైతులకు ఆ పరికరాలను అద్దెకు ఇచ్చుకోవచ్చు,ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ఈ రైతు ప్రయోజిత సదుపాయంపై అధికారులకు మరి కొన్ని మార్గదర్శకాలను సీఎం జగన్ కీలక ఆదేశాలు జారీ చేసారు. వ్యవసాయరంగంలో యాంత్రీకరణను ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. వ్యవసాయంలో సెంద్రీయ విధానాలను ప్రోత్సహిస్తునే,ఆధునీకంగా వచ్చిన యంత్రాలను వినియోగిస్తామన్నారు. నాణ్యమైన విద్యుత్తును పగటిపూట తొమ్మిదిగంటల పాటు సరఫరా చేయడానికే మీటర్లు వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు అధికారులు రైతులకు అర్థమయ్యే విధంగా చెప్పాలన్నారు.ఆ ప్రక్రియలో భాగంగా గ్రామ,మండల,డివిజన్.జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.ట్రాన్స్‌ఫార్మర్లు,మీటర్లు ఏర్పాటులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. అవసరమైతే కేంద్రప్రభుత్వ ఎజెన్సీ(ఈఈఎస్ఎల్)తో మాట్లాడాలన్నారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్తు విషయంలో మరో మూడు,నాలుగ దశాబ్దాలు పాటు ఇబ్బందులు లేకుండా మనం చర్యలు తీసుకుంటున్నామన్నారు. 10వేల మోగా వాట్ల సౌర్యవి ద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటుకు సంబందించిన ప్రణాళిక,ఏర్పాట్లు చురుగ్గా ముందుకు సాగాలన్నారు.మనం ఒక పథకాన్ని ప్రకటించిన తరువాత కార్యచరణలో జాప్యం ఉండకూడదన్నారు.తమ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానానికి అనుగుణంగా రైతులందరికి పగటి పూట వ్యవసాయ అవసరాల కోసం తొమ్మిదిగంటల పాటు నిరాటంకంగా విద్యుత్తును సరఫరా చేస్తుందన్నారు.ఏపీలో ఆర్థిక వ్యవస్థలో కీలకమైన వ్యవసాయాన్ని ప్రభుత్వం ఎన్నటికి నిర్లక్ష్యం చేయదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. వ్యవసాయరంగంలో సేంద్రీయ విధానాలతో పాటుగా యాంత్రీకరణను అత్యధికంగా అమలు చేసేందుకు ప్రభుత్వం అవసరమైన నిధులను అందిస్తోందన్నారు.ఎక్కడా వ్యవసాయరంగ అభివృద్ధి చేసే విషయంలో ప్రభుత్వం వెనుకంజ వేయదన్నారు.ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయంతోపాటుగా యాంత్రీక పనిముట్లను అందుబాటులోకి తీసుకుని వచ్చిందన్నారు.

# జగన్ సర్కార్ ప్రజల పాలిట శాపం

≫ ముఖ్యమంత్రి ప్రజలను పాలించే అర్హత లేదని అన్ని రంగాలు వెనకబడిపోయాయని పేర్కొన్నారు. ఎన్నికలముందు ఒక మాట, ఎన్నికల తరువాత మరోమాట మాట్లాడుతున్న ఈ ముఖ్యమంత్రిని పారద్రోలుదామని పేర్కొన్నారు. ఓర్వకల్లు ఎయిర్‌పోర్టు నేను కట్టిస్తే ఈస్టిక్కర్ ముఖ్యమంత్రి తనపేరు వేసుకోవడం విశేషమన్నారు. కరెంటు చార్జీలు విపరీతంగా పెంచి ప్రజలపై పెనుభారం మోపి విద్యుత్ కోతలు పెట్టి ప్రజలను హింస్తున్నారని అరోపించారు. రూ.6 వేల కోట్లతో సోలార్ పార్కును ఏర్పాటు చేశామని, రూ.365 కోట్లుతో ఇంటిగ్రేటెడ్ పరిశ్రమలు ఏర్పాటు చేశామని, గోదావరి నీళ్ళను శ్రీశైలం ద్వారా రాయలసీమ ప్రాంతానికి తరలించానని పేర్కొన్నారు. సిపిఎస్ రద్దు అన్నారు మాట తప్పారు. 200 యూనిట్లు ఉచితం అన్నారు ఎగ్గొట్టారు. వర్షాలు పడక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఒక నెల క్రితం టమోట రూ.100లు పలికితే నేడు కేజీ రూపాయ కూడ పలకడం లేదని రైతులను పట్టించుకోని ఈప్రభుత్వం మనకు అవసరమా అన్నారు. జిల్లాలో ఓ ఆర్థికమంత్రి పిట్టల కథలు చెబుతున్నారు. మరో మంత్రి దౌర్జన్యాలు, భూ అక్రమణలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఒక్కొక్క మం త్రిని పేరుపెట్టి వారిని విమర్శించారు. ఈ చెత్త ప్రభుత్వాన్ని అసమర్థ ప్రభుత్వాన్ని తరిమెద్దామన్నారు. ఓ మంత్రి గురువుకంటే గుగూల్ గొప్పని చెబుతారని ఏమైనా తెలివితేటలున్నాయా అని ప్రశ్నించారు. సండే ఎమ్మెల్యే ఏ అభివృద్ధి సాధించారంటూ ప్రశ్నించారు. భూమా నాగిరెడ్డి సమయంలో నంద్యాలలో కొన్ని కోట్ల రూపాయలతో రోడ్ల వెడెల్పు, టిడ్కో గృహాలు ఏర్పాటు చేశామని తెలిపారు. సమావేశంలో టిడిపి నాయకులు,మాజీ ఎమ్మెల్యేలు గౌరుచరితారెడ్డి, గౌరు వెంకటరెడ్డి, మాజీ మంత్రి అఖిల ప్రియ, జగత్‌విఖ్యాత్‌రెడ్డి, ఎవి సుబ్బారెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు, పాల్గొన్నారు.

## వార్తాఫలం

**మేషం:** ప్రతి విషయాన్ని సూక్ష్మదృష్టితో పరిశీలిస్తారు. మిత్రులతో కలిసి సూక్ష్మమైన వ్యాపారం ప్రారంభిస్తారు.

**వృషభం:** అపవాదులను తొలగించుకునే ప్రయత్నాలు చేస్తారు. మీ ఆలోచనలు సరైన దారిలో వుండడం వల్ల ఫలిస్తాయి.

**మిథునం:** జీవిత భాగస్వామితో స్వల్ప విభేదాలు. అవసరాలకు తగిన ధనం సమకూర్చుకుంటారు. దేవాలయం దర్శిస్తారు.

**కర్కాటకం:** ప్రతి విషయాన్ని సూక్ష్మ దృష్టితో పరిశీలిస్తారు. కుటుంబ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**సింహం:** నూతన వ్యక్తితో పరిచయం మిత్రత్వానికి దారి తీస్తుంది. ఉన్నతాధికారుల మెప్పు లభిస్తుంది.

**కన్య:** మిత్రులతో కలిసి విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఎదుటి వారికి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటారు.

**తుల:** మీ హోదాను పెంచే విధంగా సంతానం అభివృద్ధి పథంలో పయనిస్తారు. మొండి ధైర్యంతో ముఖ్య నిర్ణయం తీసుకుంటారు.

**వృశ్చికం:** ప్రజా సంబంధాలు వృద్ధి చేసుకుంటారు. ఇందుకుగాను అధిక మొత్తంలో ధనం ఖర్చు చేస్తారు.

**ధనుస్సు:** మిత్రవర్గంలోని ఒకరితో అభిప్రాయ భేదాలు. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం:** స్థిరాస్తి కొనుగోలు వ్యవహారం సానుకూలపడుతుంది. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**కుంభం:** మనసుకు తోచించే చేయడం తప్ప ఇతరుల మాటను లెక్క పెట్టరు. ఆదాయ, వ్యయాలు సమానంగా ఉంటాయి.

**మీనం:** సామాజిక సేవా సంస్థలను, వృద్ధాశ్రమా లను సందర్శిస్తారు. ఇన్‌కంటాక్స్ అధికారులతో ఇబ్బందులు ఏర్పడే సూచనలున్నాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# టిడిపిలోనే ఉన్నా.. బయటకు వెళ్లిపొమ్మంటారా?



## విజయవాడ ఎంపి కేశినేని నాని

**విజయ వాడ, సెప్టెంబరు 8, ప్రభాత వార్త ప్రతి నిధి:** తెలుగు దేశం పార్టీనే తనకు భవిష్యత్తు నిచ్చిం దని, ఆ పార్టీలోనే ఉంటానని విజయవాడ లోక్‌సభ నియోజకవర్గ సభ్యుడు కేశినేని శ్రీనివాస్(నాని) స్పష్టం చేసారు. టీడీపీలో నుంచి తనను బయటకు వెళ్ళిపొమ్మంటారా ?, అలా ఎవ్వరైనా కోరుకుంటున్నారా ? అని ప్రశ్నించారు. శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా నందిగామలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను మూడవ పర్యాయం కుడా టీడీపీ అభ్యర్థిగానే ఎంపీగా పోటీ చేస్తానన్నారు. చంద్రబాబు దేశంలోనే మచ్చలేని రాజకీయ నేతల్లో చంద్రబాబు ఒకరన్నారు. ఐటీ నోటీసులు చంద్రబాబుకు రావడం పెద్ద విషయమేమీ కాదన్నారు. అవి చంద్రబాబుకు అందితే సమాధానం ఇస్తారన్నారు. ఇందులో పెద్ద విషయమేమీలేదన్నారు. ఐటీ నోటీసులు ఇవ్వడం అంటే అరెస్టులు జరుగుతాయనుకోవడం సరికాదన్నారు. అది అంత తేలికైన విషయం కాదన్నారు. మళ్ళీ, మళ్ళీ చెబుతున్నానని, దేశంలో నిజాయితీగా ఉన్న కొద్దిమంది నేతల్లో తెలుగుదేశం పార్టీ అధినేతగా చంద్రబాబు ఉన్నారన్నారు. ఆయన 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో అవినీతి మచ్చలేదని చెప్పారు. చంద్రబాబుకు ఐటీ నోటీసులు ఇవ్వడం సాధారణ విషయమన్నారు. దానికి ఆయనే సమాధానమిస్తారన్నారు. విజయవాడ నియోజకవర్గం నుంచే తాను తెలుగుదేశం పార్టీ నుంచే లోక్‌సభకు పోటీ చేస్తానని కేశినేని నాని స్పష్టం చేసారు. ఎన్నికల్లో మూడో సారి పార్లమెంట్ వెళ్తానని ఆయన ధీమా వ్యక్తం చేసారు. కేశినేని నాని టీడీపీ నేత చంద్రబాబు వైఖరి పట్ల అసంతృప్తితో ఉంటున్నారనే రాజకీయవర్గాల్లో నానుతున్న సమాచారం. విజయవాడ ఎంపీ టిక్కెట్ ఆయన సోదరుడు కేశినేని చిన్నికి ఇస్తారనే ప్రచారం ముమ్మరంగా ఉంది. దాదాపు విజయవాడ నగరంలోను, ఆయా అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జీలు ఒక్కరిద్దరు తప్ప ఆయనను పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించడంలేదు. ఆయన అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయాలకు అతీతంగా వైకాంగ్రెస్ ఎంఎల్‌ఏలతో కలిసి పాల్గొంటునారు. లోకేశ్ యువగళం పాదయాత్రకు ఆయన హాజరు కాలేదు. అయితే ఢిల్లీ పర్యటన సందర్భంలోగాని, ఇతర ప్రాధాన్యత కార్యక్రమాల సందర్భంలో చంద్రబాబును నాని అంటిపెట్టుకుని వస్తున్నారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ఆయా సందర్భాల్లో ప్రభుత్వ విధానాలకు అనుకూలరీతిలో మాట్లాడినా, రాజకీయంగా సీఎం జగన్‌పై నాని విరుచుకుని పడుతున్నారు. ఈ క్రమంలో తాను తాజాగా టీడీపీతోనే ఉన్నానని కేశినేని స్పష్టం చేసారు.

**కేశినేని నానికి వసంత నాగేశ్వరరావు ప్రశంసలు, కెఎల్‌రావుతో పోలిక**

విజయవాడ, సెప్టెంబరు8, ప్రభాతవార్త ప్రతినిధి: విజయవాడ ఎంపీగా కేశినేని నాని తిరిగి గెలవాలని తాను కోరుకుంటున్నానని మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామలో వసంతను ఎంపీ కేశినేని నాని కలుసుకున్న సందర్భంలో విజయవాడ అభివృద్ధిపై ప్రస్తావన వచ్చింది. విజయవాడకు సునాయాసంగా వెళ్ళగలుగుతున్నామంటే దాని కారణం నానినేనన్నారు. కెఎల్‌రావు తరువాత విజయవాడ లోక్ సభ నియోజకవర్గంలో రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేసిన ఘనత నానిదన్నారు. రెండు రోజుల వ్యవధిలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో మాట్లాడి విజయవాడ కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణానికి అనుమతిని తీసుకుని వచ్చారన్నారు, మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావును నాని మర్యాదపూర్వకంగా కలిసారని ఆయనకు కుమారుడు మైలవరం నియోజకవర్గం అధికార పార్టీ ఎంఎల్‌ఏ వసంత కృష్ణప్రసాద్ సన్నిహితులు చెబుతున్నారు. నానిపై వసంత నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని వారు స్పష్టం చేసారు.

# అయిదు ఆలయాలకు బాలాలయాల ఏర్పాటు

## పరిశీలించిన అర్చకులు



వేయిలింగాల కోనలో ఆలయాన్ని పరిశీలిస్తున్న చైర్మన్ తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ఆలయాల జీర్ణోద్ధారణకు ప్రణాళికా బద్దంగా చర్యలు తీసుకుంటున్నట్లు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం చైర్మెన్ ఆలయ అర్చకులతో కలసి ఐదు ఆలయాలను పరిశీలించారు. తాము బాధ్యతలు చేపట్టిన తరువాత శ్రీకాళహస్తికి సమీపంలోని ఆలయానికి అనుబంధంగా ఉన్న చిన్న ఆలయాల జీర్ణోద్ధారణకు ప్రణాళిక బద్దంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శ్రీకాళహస్తీశ్వరుని పాలకమండలి పగ్గాలు రావ టం తన పూర్వజన్మ సుకృతమని ఆ ముక్కంటీశుడు తనకు అవకాశం కల్పించారని తనకు అవకాశం ఉన్నంత వరకు అనుబంధ ఆలయాల బాగుకు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సహాకారంతో చర్యలు తీసుకుంటున్నామన్నారు. పురాతన కాలం నాటి ఆలయం కాబట్టి చుట్టుపక్కల గ్రామాల్లో వెలసిన ఆలయాలను బాగు చేసే కార్యక్రమాలను చేపట్టామన్నారు. ఇప్పటికే పది ఆలయాల జీర్ణోద్ధారణ గావించామని ప్రస్తుతం మరో ఐదు ఆలయాల జీర్ణోద్ధారణకు బాలాలయాల ఏర్పాటుకు అర్చకులతో కలసి పరిశీలించామన్నారు. కాగా రూ.40లక్షలతో ఏడుగంగమ్మల ఆలయ జీర్ణోద్ధారణ చేపట్టనున్నట్లు వివరించారు.

ఆలయాల పరిశీలన: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న బాలాలయాలు ఏర్పాటు చేయాల్సిన ఆలయాలను శుక్రవారం చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, అర్చకులతో కలసి పరిశీలించారు. ఇటిసి సెంటర్‌లో ఉన్న శివాలయం, వేయిలింగాల కోనలో ఉన్న మార్కండేయుని ఆలయం, పిట్టల వారి సందులోని దుర్గామల్లేశ్వరాలయం, భక్త కన్నప్ప వద్ద సుబ్రమణ్యం స్వామి ఆలయాలను పరిశీలించారు .

వీటికి బాలలయాలను ఈ నెల 17న ఏర్పాటు చేయటానికి అర్చకులు తేదీలు ఖరారు చేసారు. ప్రతి ఆలయంలోనూ భక్తి భావంతో పాటు ఆధ్యాత్మిక చింతనవెల్లి విరిసేటట్లు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, ఇంజనీరింగ్ విభాగానికి చెందిన వేణుగోపాల్ దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నూతన రిజిస్ట్రేషన్ విధానంపై హైకోర్టులో పిల్

**విజయవాడ, సెప్టెంబరు8, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రిజిస్ట్రేషన్ విధానంపై రాష్ట్ర హైకోర్టు ప్రజా వ్యాజ్యం దాఖలైంది, కృష్ణా జిల్లా కంకిపాడుకు చెందిన కొత్తపల్లి శివరామ్ ప్రసాద్ దీన్ని దాఖలు చేసారు. కొత్త విధానం రిజిస్ట్రేషన్ చట్టాలకు వ్యతిరేకమని ఫిల్‌లో శివప్రసాద్ పేర్కొన్నారు. అనుభవం లేని వార్డు సెక్రటరీల ద్వారా రిజిస్ట్రేషన్ విధానం సరికాదన్నారు. శివరామ్ ప్రసాద్ తరపున న్యాయవాది జడ శ్రవణ్‌కుమార్ ఈ పిటిషన్‌ను దాఖలు చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కొత్తగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ విధానాన్ని(కార్డు ఫ్రైమ్2.0) తీసుకుని వచ్చింది. ఈ విధానం అనేక సమస్యలు తలెత్తవచ్చునని పిటిషనర్ తన వ్యాజ్యంలో ఆరోపించారు. ఓటీపీ విధానం అమలు, ఒరిజనల్ డాక్యుమెంట్లు ఇవ్వకుండా సాధారణ కాగితాలపై రిజిస్ట్రేషన్ జరుగుతుండటం వలన ఇబ్బందులు ఎదురవుతాయని పిటిషనర తరుపు న్యాయవాది జడశ్రావణ్‌కుమార్ వివరించారు. దీని వలన బ్యాంకుల నుంచి రుణాలు రావని సందేహాని పిటిషనర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ఢిల్లీలో ఇండియా జైవిక్ అవార్డులు అందుకున్న రాష్ట్ర రైతు సాధికార సంస్థ



ఇండియా జైవిక్ అవార్డును అందుకుంటున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

**విజయవాడ, సెప్టెంబరు8, ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం( రైతుసాధికార సంస్థ) అంతర్జాతీయ సేంద్రీయ వ్యవసాయ విస్తరణా పటిమా ప్రేరణ కేంద్రం(ఐసిసిఓఏ) నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ జైవిక్ ఇండియా పోటీల్లో ప్రథమస్థానం పొందింది. గతరాత్రి ఢిల్లీ నోయిడాలో జరిగిన బయెపాక్ ఇండియా న్యాచురల్స్ ఎక్స్‌పో కార్యక్రమంలో ఏపీ సహకార, మార్కెటింగ్, వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అవార్డును అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహంతో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న బాపట్ల జిల్లా యద్దనపూడి మండలం చిమటావారి పాలెం గ్రామానికి చెందిన గనిమిశెట్టి పద్మజ్ జైవిక్ అవార్డు అవార్డును అందుకున్నారు. రైతు సేంద్రీయ ఉత్పాదక(ఎఫ్‌పివో) కేటగిరిలో పల్నాడు జిల్లాకు చెందిన అత్తలూరు పాలెం ఆర్గానిక్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్‌కు అవార్డు లభించింది. పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి, ఎఫ్‌పీవో ఎండి సురేంద్రబాబు అవార్డును అందుకున్నారు.

# ఇస్రో వీక్షణ కోసం ప్రపంచ వ్యాప్తంగా ఉత్సాహం

## - ట్విట్టర్, యూట్యూబ్‌లలో చంద్రయాన్‌పై పెరిగిన ఆసక్తి



గగన్‌యాన్ ప్రయోగానికి సంబంధించి క్రూమాడ్యూల్‌ను పరిశీలిస్తున్న ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్

**శ్రీ వారి కోట (తడ), సెప్టెంబర్ 8 ప్రభాతవార్త** ఇస్రో ఇప్పుడు ప్రపంచ వ్యాప్త ఆకర్షణకు కేంద్రమైంది. చంద్రయాన్-3, ఆదిత్య ఎల్1 ప్రయోగాలం తర్వాత ఇస్రో అకౌంట్‌కు లక్షల మంది ఫాలోయర్స్ పెరిగినట్లుగా టెక్‌వర్గాలు ప్రకటించాయి. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఎలాన్ మస్క్ టోక్యోమెట్రో ఇన్‌ఫోల తర్వాత మన ఇస్రో ట్విట్టర్ ఖాతాలో గత 30 రోజుల్లో మూడవ స్థానం సాధించింది. యూ ట్యూబ్ వీక్షణలో అయితే ఏకంగా ప్రపంచంలోనే మొదటి స్థానాన్ని ఆక్రమించడం విశేషం. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఒకేసారి సూర్య చంద్రుల అధ్యయనాల కోసం తమ ఉపగ్రహాలను ప్రయోగించింది. ఇందులో చంద్రయాన్-3 ప్రపంచ రికార్డు సాధించింది. అగ్ర రాజ్యాలకు కూడా సాధ్యంకాని చంద్రుడి దక్షిణ ధ్రువంపై విక్రమ్ ల్యాండర్‌ను సాఫ్ట్ ల్యాండింగ్ చేసింది. దీనిద్వారా ప్రజ్ఞాన్ రోవర్ చంద్రుడిపై పరిశోధనలు చేసి ఇస్రోకు అందించింది. ఆ ఆనందం అలా ఉండగానే, సూర్య పరిశోధనల కోసం ఆదిత్య ఎల్1ను ప్రయోగించగా అది అత్యంత సామర్థ్యంతో పనిచేస్తూ సూర్యుడి వైపు దూసుకెళుతోంది. ప్రస్తుతం ఇస్రో అకౌంట్‌కు ఏకంగా 12 లక్షల మంది ఫాలోయర్స్ పెరిగినట్లు ప్రకటించారు. మన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చేసే ట్వీట్స్‌ను తెలుసుకునేందుకు లక్షల మంది ఎదురు చూస్తున్నారు. గత నెలలో ప్రపంచ వ్యాప్తంగా ట్విటర్ ఎక్స్‌ను వీక్షించిన వారిలో ఇస్రో ఫోలోయర్స్ ఎక్కువమంది ఉండటం విశేషం. ఇదిలావుంటే కొత్త ఢిల్లీలో జీ20 సదస్సు జరుగుతున్న నేపథ్యంలో కేంద్ర శాస్త్రసాంకేతికశాఖ మంత్రి జితేంద్రసింగ్ ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూ కూడా వైరల్ అవుతోంది. కేంద్రప్రభుత్వం ఇస్రోకి తక్కువ మొత్తం నిధులు విడుదల చేస్తోందన్న ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ గత పార్లమెంట్ సెషన్‌లోనే ప్రైవేటు పెట్టుబడుల గురించి కీలక నిర్ణయం తీసుకున్నామని, అంతరిక్ష రంగంలో ఎక్కువ పెట్టుబడులు, విదేశీ ఉపగ్రహాల ప్రయోగాలు మనకు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఇస్రోకు ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ పెరగడంతో భవిష్యత్‌లో గగన్‌యాన్ ప్రయోగానికి సంబంధించి ఇది రెట్టింపు అవుతుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. రోదశిలోకి మనిషిని పంపించకముందే వ్యోమగాములు లేకుండా జరిగే మానవ రహిత ప్రయోగాలు అతి త్వరలో జరగనున్నాయి. అన్నీ అనుకూలిస్తే వచ్చే నెలలోనే మన శ్రీహరికోట నుంచి క్రూమాడ్యూల్ ఎస్కేప్ సిస్టమ్‌గా చెప్పుకునే ఒక గగన్‌యాన్ ముందస్తు ప్రయోగం జరపనున్నారు. ఈ క్రూమాడ్యూల్ పరికరాన్ని ఇప్పటికే కొన్ని కీలక పరీక్షలు చేశారు.

ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ రెట్టించిన ఉత్సాహంతో గగన్‌యాన్ ప్రయోగానికి సిద్ధమయ్యారు. బాహుబలి రాకెట్ ఎల్‌వీఎం3 ద్వారా 8200 కిలోల బరువు ఉన్న క్రూమాడ్యూల్ ఎస్కేప్ సిస్టంలు శ్రీహరికోట నుంచి ప్రయోగించే అవకాశం ఉంది. 3.25 వెడల్పు, 3.58 పొడవుతో ఈ క్రూమాడ్యూల్‌ను రూపొందించారు. దీన్ని లోయర్ ఎర్త్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టి వారంరోజుల తర్వాత మళ్లీ కిందకు సురక్షితంగా తీసుకొచ్చే ప్రక్రియను నిర్వహిస్తారు. ఇదిలావుంటే చంద్రయాన్-3 మీద రికార్డు చేసిన ఒక పాట సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. భువి నుంచి దివికి ఎగిరొచ్చే ఎగిరొచ్చే అనే పల్లవితో వచ్చిన ఈ పాటను ఆదిభట్ల కామేశ్వర శర్మ రచించగా, ప్రశాంతి చోప్రా సుమధురంగా ఆలపించారు. చంద్రయాన్-3 ఘన విజయాన్ని, చంద్రుడి ప్రాధాన్యతను ఈ పాటలో వివరించారు.

# భద్రతా విభాగంలో అర్హత లేని వారు సెక్యూరిటీ సంఖ్య పెంచాలి

## అక్టోపస్ కమెండోల సమీక్షా సమావేశంలో వెల్లడి



**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న శ్రీకాళహస్తీశ్వరుని భద్రత డొల్లగా మారిందని ఆలయంలో సెక్యూరిటి సంఖ్యను పెంచాలని శుక్రవారం జరిగిన అక్టోపస్ కమెండోల సమీక్షా సమావేశంలో అభిప్రాయపడ్డారు. ఇక్కడి ఆలయంలో ఏ మాత్రం అర్హతల్లేని వారిని సెక్యూరిటిగా తీసుకుంటున్నారని సమీక్షలో అభిప్రాయపడ్డారు. శ్రీకాళహస్తీశ్వరాలయ భద్రతకు సంబంధించి గత పదేళ్ళుగా అక్టోపస్ నివేదికలు అందిస్తుంది. కానీ ప్రతిపాదనలు నివేదికలకే పరిమితమౌతుంది. ప్రభుత్వం కీలక ఆలయాలకు ప్రత్యేక భద్రత కల్గించాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రధాన ఆలయాల్లో సమీక్షలు జరుపుతున్నారు. ఈనేపథ్యంలో సమీక్షలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులుఅక్టోపస్ అదనపు ఎస్‌పి కే.రామచంద్రమూర్తి, డివైయస్‌పిఎం. చిన్నకొండయ్యలు శ్రీకాళహస్తీశ్వరాలయ దేవస్థానంకు భద్రతపై ఏ విధంగా ఏర్పాటు చేయాలని భవిష్యత్తులో ఒక వేళ మూకుమ్మడి దాడులు జరిగినపుడు భక్తులను, ఆలయ ఆస్తులను ఎలా కాపాడాలనే అంశంపై దేవస్థానం అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో ఎస్‌పిఎఫ్ సిబ్బంది, హోంగార్డులు, సెక్యూరిటి సిబ్బందితో సమీక్షించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన భద్రతపై ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. భక్తుల దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చర్యలు తీసుకున్నామన్నారు. ఉన్న సిబ్బంది, ఎస్‌పిఎఫ్ దళాలతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. అయితే అత్యవసర పరిస్థితిలో సెక్యూరిటి సిబ్బంది సరిపోవటం లేదని కాబట్టి అక్టోపస్ మార్క్ డ్రిల్‌తోపాటు దేవస్థానంకు సెక్యూరిటి సిబ్బందిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చి అర్హులైన సెక్యూరిటిని ప్రత్యేకాధికారిని నియమించాలన్నారు. ప్రభుత్వం నుంచి సెక్యూరిటి అధికారిని నియమిస్తే ఎవరి వత్తిడులకు లొంగకుండా అడ్డదారి దర్శనాలకు చెక్ పడుతుందని అక్టోపస్ అధికారుల దృష్టికి తెచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రధాన దేవాలయాల్లో భద్రతకు సంబంధించి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్ణయం తీసుకుందన్నారు. ప్రతి ఆలయాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అక్టోపస్ అధికారులు అభిప్రాయపడ్డారు. ఎస్‌పి కె.రామచంద్రమూర్తి స్పందిస్తూ రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో భద్రతపై ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఆయా దేవాలయాల్లో ఉన్న భద్రత ఏర్పాట్లు వాటి పరిస్థితి ఇంకా ఏం చేయాలనే ప్రతిపాదనలను రూపొందిస్తున్నామని తెలిపారు. ఇక్కడి భద్రత గురించి సమగ్ర నివేదికలను చైర్మెన్ సూచనలను ప్రభుత్వానికి అందిస్తామన్నారు. డివైయస్‌పి చిన్న కొండయ్య మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరాలయం పరిధి, భక్తుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న సెక్యూరిటి సరిపోదని ఇక్కడ అర్హులైన సెక్యూరిటి సిబ్బందిని పెంచాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఉన్న సిబ్బంది, వారి అర్హతలు, వారు పని చేస్తున్న పాయింట్లు పరిశీలించామని ఇంకా సెక్యూరిటిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ ఇన్స్‌పెక్టర్ శివాజి, సబ్‌ఇన్స్‌పెక్టర్ యు.నాగేశ్వరరావు, వి.కుమార్, శ్రీకాళహస్తి వన్‌టౌన్ ఇన్స్‌పెక్టర్ అంజూ యాదవ్, దేవస్థానం ఇఇ నూకారత్నం, ఎఇఒ సతీష్‌మాలిక్, సూపరింటెండెంట్ శ్రీహరి, ఎఇఇ కిషోర్ కుమార్, వేణుగోపాల్, శోభారాణి, ఎలక్ట్రికల్ ఎఇఇ మురళి, దేవస్థానం సిఎస్ఓ రాజశేఖర్‌రెడ్డి, వర్క్ ఇన్స్‌పెక్టర్ సూర్య ప్రసాద్, ఎస్‌పిఎఫ్‌కు చెందిన చంద్రమౌళిరెడ్డి, ఎల్లారెడ్డి, హోంగార్డు రాజశేఖర్, చెంచయ్య, సెక్యూరిటి సూపర్‌వైజర్ చంద్రమౌళి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్ హత్య కేసులో 5గురు అరెస్ట్ - ఎస్పీ శ్రీధర్ వెల్లడి

**కోనసీమ బ్యూరో, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** రౌడీషీటర్ పోలిశెట్టి రామకృష్ణ కిషోర్ హత్య కేసులో చిరు వివాదం ఈ సంఘటనకు దారి తీసిందని డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్పి ఎస్.శ్రీధర్ తెలిపారు. తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కేసులో 5గురు నిందితులను అరెస్టు చేశామన్నారు. ఈదరపల్లికి చెందిన బళ్ళ సతీష్, తాటికాయల శేష సుధీర్, కొప్పుల మణికంఠ అలియాస్ (మణికంఠ నాయుడు) , కోడూరి లోవ శివ కళ్యాణ్, అడబాల వీరబాబులను గురువారం అదుపులోకి తీసుకుని శుక్రవారం కోర్టులో హాజరు పరిచామన్నారు. వీరి వద్ద నుంచి ఒక కారు, రాయల్ ఇంఫిల్డ్ బుల్లెట్, హీరో హోండా స్ప్లెండర్, ఇనుపరాడ్, రెండు సర్వే కర్రలు, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులో ఇంకా కొంతమంది నిందితులను అరెస్టు చేయాల్సి ఉందన్నారు. వారి కోసం ప్రత్యేక బృందాలు వెతుకుతున్నాయని త్వరలో అరెస్టు చేస్తామన్నారు. అమలాపురం రూరల్ మండలం ఈదరపల్లికి చెందిన రౌడీషీటర్ పోలిశెట్టి రామకృష్ణ కిషోర్ అతని స్నేహితులు గత 31వ తేదీన బళ్ళ సతీష్ మరికొంతమంది యువకులపై చేయి చేసుకుని దౌర్జన్యం



చేశారు. దాంతో ఆ యువకులు ఈదరపల్లి గ్రామంలో కిషోర్ ఆధిపత్యం ఎక్కువ అవుతుందనే కారణంతో నిందితులు బళ్ళ సతీష్ తన స్నేహితులతో సంప్రదించి వారి సహకారంతో ప్లాన్ చేసుకుని ఒకటో తేదీ మద్యాహ్నం సమయంలో మద్యం తాగి ఈదరపల్లి శ్మశానం కాలువ గట్టు వద్ద ఉన్న మృతుడిని కొట్టి చంపినట్లు తెలిపారు. అతనితో ఉన్న అడపా సాయిని గాయపరిచారన్నారు.

# చంద్రబాబు భవిష్యత్తుకు నో గ్యారెంటీ!

## - ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** కుట్రలు, కుతంత్రాలతో తన రాజకీయ జీవితాన్ని గడుపుతున్న చంద్రబాబు నాయుడుకు ఏమాత్రం భవిష్యత్తు లేదని, నిరంతరం అవినీతితో కూడుకున్న ఆలోచనలు చేసే చంద్రబాబు వైఖరికి నో గ్యారెంటీ అంటూ ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను జోస్యం చెప్పారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో ఉదయభాను శుక్రవారం మీడియాకు ఒక ప్రకటన విడుదలచేస్తూ ఐటి శాఖ జారీచేసిన నోటీసులకు చంద్రబాబు వద్ద సమాధానం లేదన్నారు. చంద్రబాబు ఆయన కుమారుడు నారా లోకేష్ పెద్ద అవినీతి పరులని, దోచుకుని పంచుకోవడమే పనిగా వారు ముందుకు వెళ్తున్నారని ఆరోపించారు. లోకేష్ పాదయాత్రలో సంఘ విద్రోహ శక్తులు, రౌడీ షీటర్లు ఉన్నారని, యువగళం-ఎర్ర టీషర్టుల ముసుగులో ఇతర ప్రాంతాల నుండి రౌడీలను తీసుకువచ్చి దాడులకు తెగబడుతున్నారన్నారు. పుంగనూరు, భీమవరంలో హింసను ప్రేరేపించటమే కాకుండా లా అండ్ ఆర్డర్‌ను సవ్యంగా నిర్వహిస్తున్న పోలీసులపై దాడి చేసి వారి రక్తం కళ్ళచూశారన్నారు. రెచ్చిపోయి పోలీసులు కాల్పులు చేస్తే ఎవరైనా చనిపోతే శవ రాజకీయం చేయవచ్చునని బాబు కొడుకులు తాపత్రయ పడ్డారని విమర్శించారు. ఎన్నికల్లో గెలవలేని వారు విచక్షణ కోల్పోయి ఇప్పుడు హింసను కోరుకుంటూ రెచ్చిపోతున్నారన్నారు. రాబోవు ఎన్నికల్లో వీరికి ప్రజలు తగిన గుణపాఠం చెపుతారన్నారు.

# కోనసీమలోకి ప్రవేశించిన యువగళం, పాదయాత్ర

**కోనసీమ బ్యూరో, అమలాపురం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోకి శుక్రవారం ప్రవేశించింది. చించినాడ బ్రిడ్జి దాటి రాజోలు అసెంబ్లీ నియోజకవర్గంలోకి అడుగుపెట్టిన టిడిపి యువనేత నారా లోకేష్‌కి అనూహ్య స్పందన లభించింది. చించినాడ బ్రిడ్జి పరిసరాలు జనసంద్రంగా మారడంతో పార్టీ శ్రేణులు ఉత్సాహం వెల్లివిరిసింది. గోదావరి నదిలో బోట్లపై యువగళం జెండాలతో యువనేత లోకేష్‌కు మత్స్యకారులు స్వాగతం పలికారు. మాజీమంత్రి, రాజోలు ఇంచార్జి గొల్లపల్లి సూర్యారావు నేతృత్వంలో యువనేతకు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. టిడిపికి లోకేష్‌కి మద్దతుగా నినాదాలు, కేరింతలు



నడుమ యువనేతకు జిల్లా ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. భారీ గజమాలలు, పూల వర్షంతో బాణాసంచా మోతలతో నీరాజనాలు పలికారు. యువనేతకు స్వాగతం పలికేందుకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా నాయకులు తరలివచ్చారు.

వార్త

ప్రముఖ రాజకీయపక్షాలు ఫలితాలకుగాక, విధానాలకు ప్రాధాన్యమిస్తాయి.

-డి. టోక్వివిల్లి

# నేరచరితులను తిరస్కరించలేమా?

'రాజ్యం వీరభోజ్యం' అన్న రాజుల కాలం నాటి క్షాత్రధర్మాన్ని నేటికీ మన నేతలు మరిచిపోలేకపోతున్నారేమోననిపిస్తున్నది.


డబ్బులు వెదజల్లో, మద్యం ఏరులా పారించో, టక్కు టమార విద్యలెన్నైనా ప్రదర్శించో ఎన్నికల్లో విజయం సాధించాలనే ఏకైక లక్ష్యంగా చాలా మంది నేతలు వ్యవహరిస్తుండడంతో రాజకీయాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఇది ఇప్పటికిప్పుడు పుట్టిన సంప్రదాయంకాకపోయినా రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ప్రధానంగా ఎమ్మెల్యే లాంటి పదవులకు గతంలో ఎన్నడూలేని విధంగా ప్రాధాన్యత పెరగడంతో ఆ పదవుల ఆరాటంలో చేయరాని, చేయకూడని పనులకు కూడా కొందరు ప్రజాప్రతినిధులు సాహసం చేస్తున్నారు. ఏమిచేసి అయినా పదవి దక్కించుకోవాలనే పోరాటంలో కొందరు తొక్కుతున్న అడ్డదారులకు అంతే లేకుండాపోతున్నది. రాత్రికిరాత్రే పార్టీలు మారడానికి వెనుకాడడం లేదు. ప్రజలు ఏమనుకుంటారో? వారికి ఏమని సమాధానం చెప్పుకోవాలి? తదితర విషయాలు ఏమీ పట్టించుకోవడం లేదు. ఎవరు ఏమనుకున్నా చీదరింపులు ఎదురైనా పదవుల ఆరాటంలో అవేమీ కన్పించడం లేదు. ఆరాట పోరాటాల్లో చట్టం, నిబంధనలను ఖాతరు చేయని వారు కూడా ఎందరో ఉన్నారు. చట్టమన్నా, అది అమలు చేసే అధికారులన్నా జంకుబొంకు లేకుండాపోతున్నది. ఎన్నికల సమయంలో తనిఖీల్లో కోట్లాది రూపాయలు పట్టుబడుతున్నదంటే పరిస్థితి ఏ స్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చు. ఓటర్లను ప్రభావితం చేసేందుకు డబ్బు, చీరలు, ముక్కుపుడకలు, కమ్మలు ఒకటేమిటి ఏవి ఇస్తే వారు ఓటు తమకేస్తారోననే తర్జనభర్జనలు చేసి అవి ముందుగానే స్టాక్ చేసుకుంటున్నారు. గత ఎన్నికల సమయంలో కూడా ఇలాంటి ఎన్నో పట్టుబడ్డాయి. ఎన్నికల్లో డబ్బు వెచ్చించడంలో తెలుగు రాష్ట్రాలు కూడా గుర్తింపు తెచ్చుకునే స్థాయిలోకి ఎదిగాయి. అందుకు ముఖ్యకారణం చట్టం పట్ల భయభక్తులు లేకపోవడం. ప్రధానంగా కేసుల పరిష్కారంలో జరుగుతున్న తీవ్ర జాప్యం నేరచరితులకు ధైర్యాన్ని ఇస్తున్నది. ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడినట్లు దాఖలైన కేసులు ఏళ్లతరబడి వివిధ స్థాయిల్లో కోర్టుల్లో పెండింగులో ఉంటున్నాయి. వాటిపై తీర్పు వచ్చేసరికి ఐదేళ్ల కాల పరిమితి కూడా దాటి మళ్లీ కొత్తగా ఎన్నికలు వస్తున్నాయి. పెరుగుతున్న కేసులకు అనుగుణంగా కోర్టుల సంఖ్యను, సిబ్బందిని పెంచక పోవడం వల్ల ఇతర కేసులతోపాటు ఈ కేసులు కూడా పెండింగ్‌లో పడుతున్నాయి. ప్రస్తుతం ఉన్న కేసులు అన్నీ పరిష్కారం కావడానికి ఎన్ని దశాబ్దాల సమయం పడుతుందో చెప్పలేని పరిస్థితి. అందుకే 'సత్వర న్యాయం' అనే నినాదంతో 1990లో ప్రారంభమైన న్యాయసంస్కరణలు నేటికీ పూర్తిగా వాస్తవరూపం దాల్చలేకపోతున్నాయి. కోర్టుల్లో జరుగుతున్న జాప్యంతో కొందరు వక్రమార్గాన్ని ఎన్నుకుంటున్నారు. ప్రజాకోర్టులు, సెటిల్‌మెంట్లు, రౌడీలు, గుండాల రాజ్యంగా మారిపోతున్నది. దీంతో నేరచరితులు పెరిగిపోతున్నారు. వీరిలో కొందరు రాజకీయాల్లోకి ప్రవేశించడంతో మరింత కలుషితమైపోతున్నాయి. సచ్ఛీలురకు చోటులేకుండాపోతున్నది. అంతేకాదు ప్రజల్లో రాజకీయాల పట్ల హేయభావం కూడా ఏర్పడుతుంది. విద్యావంతులు, మేధావులు, రాజకీయాల్లోకి రావాలని కొందరికి మనసులో ఉన్నా పరిస్థితులు, పెరిగిన వ్యయం అన్నీ వారిని ముందుకు అడుగువేయనీయడం లేదు. గతంలో ఎంతో పటిష్టంగా విద్యార్థి సంఘాలు ఉండేవి. వాటికి ఎన్నికలు జరిగాయి. అక్కడి నుంచి మంచి నాయకులు ఉద్భవించేవారు. విద్యాసమస్యలే కాక సాధారణ పౌరుల సమస్యలపై కూడా ఆనాటి విద్యార్థి నాయకులు స్పందించేవారు, ఉద్యమించేవారు. హోటళ్లలో తినుబండారాల రేట్లు పెరిగినా విద్యార్థి సంఘాలు ఉద్యమించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ప్రజాసమస్యలపై విద్యార్థి సంఘాలకు వారి నాయకులకు ఒక అవగాహన ఉండేది. విశాఖ ఉక్కు ఉద్యమం విద్యార్థినాయకులు నిర్వహించిందే. కానీ విద్యార్థి సంఘాల ఎన్నికలు రద్దు కావడంతో పోటీతత్వం సన్నగిల్లింది. పార్టీలకు అనుబంధంగా ఉన్న సంఘాల్లో నామినేషన్లపై నియమితులవుతున్నారు. దీంతో విద్యార్థుల్లో కూడా నాయకత్వ లక్షణాలు కొరవడుతున్నాయి. మరొకపక్క నేర చరితులు నేరుగా రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారు. గతంలో ఉత్తరభారతంలో ఉండే సంస్కృతి ఇప్పుడు దక్షిణానికి కూడా విస్తరించింది. మొత్తం మీద ప్రజాస్వామ్యం ఖరీదైన వ్యాపారంగా మారిపోయింది. రాజకీయాలు రానురాను డబ్బున్న నేరచరితుల గుత్తసొత్తుగా మారిపోయి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. ఆదర్శ విధానాలు, నీతి నిజాయితీలు దూరంగా నెట్టబడుతున్నాయి. గెలుపు గుర్రాల కోసమే పార్టీలు కూడా అన్వేషిస్తున్నాయి. ఏమి చేసిఅయినా, మరెన్ని తప్పులకు పాల్పడైనా విజయం దక్కించుకోగలడనే నమ్మకం ఉన్నవారికే టిక్కెట్లు కేటాయించే దుస్సంప్రదాయానికి రాజకీయాలు దిగజారాయి. తాముచేసిన తప్పులు ఎక్కడ తమను భూస్థాపితం చేస్తాయో అనే అనుమానంతో పదవీవ్యామోహంతో భయపడిపోయి ఆత్మవిశ్వాసం కోల్పోయి నైతిక విలువల కు తిలోదకాలు ఇచ్చి ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని మంటగలుపుతున్నారు. ఏదిఏమైనా నేరచరితులను రాజకీయాల్లోకి ప్రవేశించకుండా అన్ని పార్టీలు నిర్ణయం తీసుకుంటే తప్ప ప్రజాస్వామ్యం వర్ధిల్లే పరిస్థితి లేదు.

అధికారం సంపాదించడం, నిలబెట్టుకోవడం, దానిని చెలాయించడం అనే కళే రాజకీయం.



జార్జి ఆర్వెల్

రాజకీయాలను, నీతిని విడివిడిగా పరిగణించేవారు ఆ రెండింటిలో దేనినీ, ఎన్నటికీ అర్థం చేసుకోలేరు.



రూసో

# ఏలినవారి నిర్వాకంతో వెక్కిరిస్తున్న ధరలు

**ఎన్ని చట్టాలు తెచ్చినా, మరెన్ని చర్యలు తీసుకుంటున్నా ఈ ధరల పెరుగుదల ఆగడం లేదు. బీదాబిక్కేకాదు సామాన్యులు అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచని వారికి, నల్లధనస్వాములకు ఏవస్తువు ధర ఎంతపెరిగినా చీకూచింత ఉండకపోవచ్చు. కానీ కూలీనాలి చేసుకునేవారు, రెక్కాడితే డొక్కాడని వారు, నెలజీతం మీదనే ఆధారపడి జీవనంసాగించే మధ్యతరగతి పరిమితి ఆదాయ వర్గాలదే సమస్య అంతా. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర పాలకులు అదుపులేకుండా పెరిగిపోతున్న ధరల విషయంలో నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.**

దామెర్ల సాయిబాబ

'పదాల కన్నా గొప్పది వాక్శక్తి. వాక్శక్తి కన్నా గొప్పది మనస్సు. మనస్సు కన్నా గొప్పది సంకల్పం. మన పాలకుల్లో ఆ సంకల్ప లోపం కారణంగా ప్రజలకు ఇక్కట్ల మీద ఇక్కట్లు వచ్చిపడుతున్నాయేమోననిపిస్తున్నది. ఇతర సమస్యల మాట ఎలా ఉన్నా రోజురోజుకు పెరిగిపోతూ ప్రజాజీవితాలను నరకప్రాయంగా మారుస్తున్న నిత్యావసర వస్తువులను అదుపులోకి తెచ్చే ఆలోచన కానీ, ప్రయత్నం కానీ త్రికరణశుద్ధిగా జరగడం లేదేమోననిపిస్తున్నది. ధరల నియంత్రణకు సమీక్షలకు, సమావేశాలకు కొరత లేదు. కమిటీల మీద కమిటీలు వేస్తున్నారు. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, అవసరమైతే ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తాం అంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కానీ ఇవేమీ పట్టించుకునే పరిస్థితులు దళారులు లేరు. ప్రస్తుత పాలకులే కాదు ఏ పార్టీ అధికారంలో ఉన్నా ధరలు పెరగడం, వాటిని నియంత్రిస్తామని చెప్పడం అక్రమ నిల్వలు చేసేవారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని బెదిరించడం ఒక రివాజుగా మారిపోయింది. ఈ విషయంలో గతంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు. రకరకాల చట్టాలు తెచ్చారు. బ్లాక్ మార్కెటీరియన్లను జైళ్లకు పంపించారు. ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా గడగడలాడిన సందర్భాలు లేకపోలేదు. కానీ రానురాను అవి తగ్గిపోతున్నాయి. అధికారులను వారి వారి విధులను స్వేచ్ఛగా చేయనీయడం లేదేమోననిపిస్తున్నది. అన్నింటిలోనూ మితిమీరిన రాజకీయ జోక్యం పెరిగిపోతున్నది. రాజకీయమే వ్యాపకంగా జీవించే వారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారుతోంది. ఎన్నికలు కూడా అలా రూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కూడా కొంతవరకు ఉందని చెప్పక తప్పదు. కొందరు బడావ్యాపారులతో మరికొందరు రాజకీయాలకు అవినాభావ సంబంధాలు ఏర్పడుతున్నాయి. కావడి ఎన్నివంకర్లు తిరిగినా చివరకు ఇంటికి చేరకతప్పదన్నట్లు ఈభారమంతా ప్రజలు భరించక తప్పడం లేదు. దీంతో ఎన్ని కేకలు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీ చేయలేవనే భావన అక్రమవ్యాపారుల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. ధరలు అదుపు తప్పడానికి కారణాల్లో ఇదొకటి. ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలం కూడా ఉందనేది నిర్వివాదం. ప్రస్తుతం అదుపు లేకుండా పెరుగుతున్న ధరలు అన్ని వర్గాల ప్రజలను ఆందోళన కలిగిస్తున్నాయి. అసలు ధరలు ఎప్పుడు పెరుగుతాయో? ఎందుకు పెరుగుతాయో?, మళ్లీ ఎందుకు తగ్గుతాయో? సామాన్యులకు ఎంతకు అర్థంకాని రహస్యం. మొన్న టమోట ధరలు ఒక్కసారిగా చరిత్రలో లేనివిధంగా కిలో రూ.200కుపైగా ఎగబాకాయి. మళ్లీ ప్రస్తుతం అవి కిలో మూడురూపాయలకు పడిపోయాయి. రవాణా ఖర్చులు రాక అన్నదాతలు గత రెండు మూడు రోజులుగా రోడ్లపై పారబోస్తున్నారు. నిత్యం అవసరమయ్యే బియ్యం ధరలు తీసుకున్నా వాస్తవంగా తెలుగు రాష్ట్రాల్లో అంచనాలకు మించి వరి పంట పండింది. దిగుబడులు ఇబ్బడిముబ్బడిగా వచ్చాయి. వాటిని అమ్ముకోవడం రైతులకు కష్టసాధ్యమైంది. తెలంగాణ ప్రభుత్వమే ముందుకు వచ్చి కొని కొంతమేరకు రైతులను ఆదుకుంది. కానీ ఇప్పుడు ఒక్కసారిగా బియ్యం ధరలు పెరిగిపోయాయి. మొన్నటివరకు క్వింటాలు రూ.3,500 ఉన్న బియ్యం ధర ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో నాణ్యమైన బియ్యం రూ.6000కు పెరిగింది. ఇక ప్రొటీన్ అధికంగా లభించే కందిపప్పు ధర గత ఆరునెలల్లో యాభైశాతానికి పైగా పెరిగింది. మొన్న జనవరిలో రూ.110 ఉంటే ప్రస్తుతం రూ.170 నుంచి రూ.200 వరకు పలుకుతున్నది. కందిపంట సాగు తెలుగు రాష్ట్రాల్లో కొంతమేరకు తగ్గినా పొరుగునున్న మహారాష్ట్ర నుంచి వస్తున్నది. ఉల్లిగడ్డ నిన్నమొన్నటివరకు ఇరవై, ముప్పైరూపాయల వరకుఉన్నది. ఇప్పుడది యాభైకి చేరుకున్నది. మరో రెండు, మూడు వారాల్లో వంద రూపాయలకు చేరుకున్నా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. ఈ ఉల్లి, కంది, తదితర పంటలను మహారాష్ట్రలోని కొందరు రాజకీయపెద్దలు, మరికొందరు బడా వ్యాపారులు నియంత్రిస్తున్నారు. ఇక అన్నింటికంటే జీలకర్ర ధర నాలుగు వారాల క్రితం కిలో రూ.300లోపే ఉండేది. ఇప్పుడది రూ.700లకుపైగా చేరుకుంది. చింతపండు రూ.120 నుంచి

## ఒక్క మాట

రూ.190 వరకు కిలో అమ్ముతున్నారు. నూనెల ధరలు కొంత తగ్గి నిలకడగా ఉన్నా మళ్లీ ఎప్పుడు, ఏమేరకు పెరుగుతాయో చెప్పలేని పరిస్థితి. నియంత్రణ కమిటీ పెట్టినా అవి సమీక్షలతో కాలం గడుపుతు న్నాయి. వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టిలతో పంటల సాగు తగ్గడం చీడపీడలతో వేసిన పంటలు కూడా దిగుబడులు తగ్గడం వాస్తవమే. కానీ ఈ విషయంలో పాలకులకు ముందుచూపు లేకపోవడం దురదృష్టకరం. ఇలాంటి పరిస్థితులు ఎదుర్కొనేందుకు పటిష్టమైన ఒక వ్యవస్థను మన పెద్దలు ఏనాడో ఏర్పాటు చేశారు. కానీ ఆవ్యవస్థ కూడా రానురాను నిర్వీర్యమైపోతున్నది. ప్రజలకు నిత్యం అవసరమయ్యే సరుకుల కొరత ఏర్పడినప్పుడు సామాన్యులకు అందుబాటులో లేకుండా ధరలు పెరుగుతున్నప్పుడు ఒకపద్ధతి ప్రకారం ప్రజలకు కొంతమేరకైనా సరసమైన ధరలకు అందించేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేశారు. కాలక్రమేణ అదే ప్రజాపంపిణీ వ్యవస్థగా రూపాంతరం చెందింది. భారతదేశానికి సంబంధించినంత వరకు 1881 ప్రాంతంలో తీవ్రక్షామం ఏర్పడి సర కులు లభించకపోవడం, లభించినా కొనే ఆర్థిక పరిస్థితి లేకపోవడంతో అనేకమంది ఆకలి చావులతో అసువులు బాయడంతో ఆనాటి బ్రిటిష్ పాలకులు ఈ సమస్యను అధిగమించేందుకు ఆకలిచావుల నుండి బీదాబిక్కి ప్రజలను కాపాడేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఆనాడు ఆహార కొరతకు మూలకారణమైన కరవులు. ఆ కరవులు ఎందుకు వస్తున్నాయి? ఎలా నివారించాలి? ఆహార ధాన్యాలు ప్రజలకు సరసమైన ధరల్లో ఎలాఅందుబాటులో ఉంచాలి? తదితర అంశాలపై అధ్యయనం చేసిన ఆ కమిటీ కొన్ని సూచనలు చేసింది. ఆకలి తీర్చుకునేందుకు ప్రజలకు నేరుగా చౌకదుకాణాల ద్వారా సబ్సిడీ ధరలతో కొంతవరకు సరుకులు అందివ్వడం ఆదాయం కల్పించేందుకు ప్రభుత్వపరంగా పనులు చేపట్టడం, అలాగే సరుకులు కొందరిచేతుల్లో నిల్వఉండకుండా చూడడం వంటి సూచనలు చేసింది. అయినా ఆనాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. 1943లో ఏర్పడిన తీవ్రక్షామం దేశవ్యాప్తంగా ఎంతోమంది ఆకలితో చనిపోగా ఒక్క బెంగాల్‌లోనే ముప్పైలక్షల మందికిపైగా ప్రాణాలు కోల్పోవడంతో బ్రిటిష్ ప్రభుత్వం బెంబేలెత్తింది. పరిస్థితి అంతకంతకు విషమిస్తుండడంతో గతంలో కమిటీ చేసిన ప్రతిపాదనలను బయటకు తీశారు. ఆనాటి నుంచి అంతోఇంతో అమలు చేస్తూనే ఉన్నారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత కూడా కొనసాగించారు. దేశంలో టీ, కాఫీవాడకం పెరగడంతో పెరిగిన డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని చక్కెరను కూడా రేషనింగ్‌లోకి చేర్చారు. ఒకపక్క ఇది కొనసాగుతున్నా అక్రమ నిల్వలు పెరగడం, కృత్రిమకొరత సృష్టించడం రేషనింగ్ సరుకుల సేకరణసమస్యగా మారడం, మరొకపక్క రైతులకు గిట్టుబాటు ధర రాకపోవడం, వ్యాపారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడడం వంటి పరిస్థితులు ఏర్పడ్డాయి. దీనిని అధిగమించేందుకు 1965లో భారత ఆహారసంస్థ (ఎఫ్‌సిఐ) ఏర్పాటు చేశారు. మార్కెట్ ధరలు పడిపోయినప్పుడు రైతులు నష్టపోకుండా వారివద్ద నుండిప్రభుత్వం ప్రకటించిన కనీసమద్దతు ధరకు ఎఫ్‌సిఐ కొనుగోలుచేస్తుంది. మిల్లర్లు, వ్యాపారులు కొనుగోళ్లు చేసిన ధాన్యంలో కూడా కొంతశాతం విధిగా ఎఫ్‌సిఐకి ప్రభుత్వం ప్రకటించిన ధరలకు లెవీగా ఇవ్వాల్సిందిగా నిబంధనలను విధించారు. అలా ఉత్పత్తిదారులు నష్టపోకుండా వినియోగదారులకు భారం పడకుండా ధరలను అదుపులో ఉంచుతూ ఇంకొకపక్క పేద, బడుగు, బలహీనవర్గాలకు సబ్సిడీ కింద సరుకులు అందించే కార్యక్రమంలో ఎఫ్‌సిఐ కీలకపాత్ర వహించింది. అలాగే ధరలను అదుపు చేసేందుకు నల్లబజారులకు తరలకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే నిత్యావసర వస్తువుల చట్టాన్ని కూడా తీసుకువచ్చారు. ఎన్ని చట్టాలు తెచ్చినా, మరెన్ని చర్యలు తీసుకుంటున్నా ఈధరల పెరుగుదల ఆగడం లేదు. బీదాబిక్కేకాదు సామాన్యులు అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచనివారికి, నల్లధనస్వాములకు ఏవస్తువు ధర ఎంతపెరిగినా చీకూచింత ఉండకపోవచ్చు. కానీ కూలీనాలి చేసుకునేవారు, రెక్కాడితే డొక్కాడని వారు, నెలజీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి పరిమితి ఆదాయ వర్గాలదే సమస్య అంతా. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర పాలకులు అదుపులేకుండా పెరిగిపోతున్న ధరల విషయంలో నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

# అందరికీ ఆరోగ్య ఆహారం అందేదెన్నడు?

ఐ.పి.రావు

మేడిపండు చూడు మేలిమై ఉండు, పొట్ట విప్పి చూడు పురుగులుండు అనేమాట మనదేశ మానవాభివృద్ధిలో నిజమే అన్నట్లు కనపడుతుంది. అనేక అంతర్జాతీయ నివేదికల్లో మనం ఏ స్థాయిలో ఉన్నామో తరచూ బహిర్గతం అవుతుంది. పేదరికం, నిరుద్యోగం, విద్య, వైద్యం, మానవాభివృద్ధి, మహిళల భద్రత వంటి అనేక సూచికల్లో మనం చాలా వెనుకబడి ఉన్నట్లు తేలింది. అయినా పాలకులు తరచూజబ్బలు చరుస్తూ ఎంతో అభివృద్ధి సాధించాం అని చెబుతున్నారు. కొన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడంద్వారా కొంత మేరకు ఉపశమనం పొందుతున్నా, అనేకమంది పలు అంశాల్లో వెనుకబడి ఉన్నారు అనే మాటవాస్తవమే. దీనికి ప్రధానకారణం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడం. విద్యావైద్యం ప్రైవేటీకరణ చేయడం. ఉత్పత్తి రంగాలను బలోపేతం చేయకుండా ఓట్లు దండుకునే పథకాలకే ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా నిజతలసరి ఆదాయం క్షీణిస్తుంది. దేశ ప్రజల్లో ఎక్కువ మంది తమ ఆదాయంలో ఎక్కువ శాతం విద్య, వైద్యంకోసం ఖర్చుచేస్తున్నారు. దీంతో ఆరోగ్యం, ఆహారం కోసం నిధులు లేక అనారోగ్యాలకు గురవుతున్నారు. తాజాగా 'స్టేట్ ఆఫ్ ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రిషన ఇన్ ది వరల్డ్' (యస్.ఓ.ఎఫ్.ఐ) నివేదిక 2023 ప్రకారం భారతదేశంలో సుమారు 74శాతం ప్రజలు హెల్తీడైట్ ఆరోగ్య, ఆహారం తీసుకోవడం లేదని తెలిపారు. బ్రిక్స్‌దేశాలు ఇటీవల నూతనంగా బ్రిక్స్‌లో చేరిన సభ్యదేశాలతో పోల్చినా మనదేశంహెల్తీడైట్ సూచికలో అట్టడుగున ఉన్నట్లు యస్.ఓ.ఎఫ్.ఐ, ఎఫ్.ఏ.ఓ సంస్థలు తాజాగా ప్రకటించాయి. అల్పాదాయ వర్గాల ప్రజలు మూడొంతుల్లో రెండువంతులు ఆరోగ్య ఆహారం కోసం ఖర్చు పెడుతున్నా హెల్తీడైట్ విషయంలో వెనుకబడి ఉండటం బాధాకరం. దీనికి ప్రధాన కారణం నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు ఆకాశాన్నితాకుతూ, అందరికీ అందుబాటులో లేకపోవ



డమే. నిన్నమొన్నటి వరకు టమోట ధరలు, నేటి ఉల్లిపాయ ధరలు మనంఅందరం ప్రత్యక్షంగా చూస్తూనే ఉన్నాం. నల్ల బజార్లు మాయాజాలం, దళారీలు, అంతకుమించి నకిలీ, కల్తీ పదార్థాలు ఎక్కడచూసినా కోకొల్లలుగా కనపడుతున్నాయి. రైతులకు లాభసాటిగా వ్యవసాయరంగం మార్చేందుకు పాలకులు చిత్తశుద్ధితో పనిచేయడంలేదు. కౌలు రైతుల కష్టాలు వర్ణనాతీతం. దీనికితోడు క్లైమేట్ చేంజ్ వెంటాడుతుంది. ముఖ్యంగా మన దేశాన్ని ప్రస్తుతం వెంటాడుతున్న అతిపెద్ద సమస్య నిరుద్యోగం. ఉద్యోగఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల పేదరికం పెరుగుతుంది. దీంతో ఆరోగ్య ఆహారం అందని ద్రాక్ష వలే ఉంటుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ప్రజలు తమ ఆదాయంలో సుమారు52శాతం ఆహారం కోసమే ఖర్చుచేస్తున్నారు. మనదేశంలో హెల్తీడైట్ కోసం ప్రతిఒక్కరూ ప్రతిరోజూ 3.066 పిపిపి (పర్చేజింగ్ పవర పారటీ) డాటర్లు ఖర్చు చేస్తున్నారు. అదే ఆహారానికి అమెరికాలో కేవలం ఒక డాలర్ ఖర్చు చేస్తున్నారు. ఇక కొవిడ్-19 ప్రభావంతో 2021నుంచి హెల్త్‌డైట్ కోసం 9శాతం పైబడి ఆదాయాన్ని ఖర్చు చేస్తున్నారు. ఆసియా, ఆఫ్రికా దేశాలు కలిపి సుమారు 92 శాతం మంది హెల్త్‌డైట్ కొనే స్తోమత లేదు. ఆసియా, దక్షిణ ఆసియా దేశాల్లో 1.4 బిలియన్ల జనాభా హెల్త్‌డైట్ లేకుండా బాధపడుతున్నారు. అనగా ప్రపంచంలో హెల్త్‌డైట్ లేమితో బాధపడుతున్న వారిలో 72 శాతం ఈ ప్రాంతంలోనే ఉన్నారు. ఇక ఆఫ్రికా, తూర్పు, పశ్చిమ ఆఫ్రికా దేశాల్లో 712మిలియన్ జనాభా అనగా 85శాతం మంది హెల్త్‌డైట్ లేమితో బాధపడుతున్నారు. ఇక మనదేశంలో అనేకసంక్షేమ పథకాలు, ఉచిత పథకాలు, పెన్షన్‌స్కీమ్‌లు అమలు చేస్తున్నా నేటికీ అనేక చోట్ల కోట్ల మందికి మూడు పూటలా తిండి లేదు అంటే అతిశయోక్తికాదు. ఇక హెల్త్‌డైట్, పోషకాహారం విషయం నేతిబీరకాయలో నెయ్యి వంటిదే. ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు విద్య, వైద్యం, ఆరోగ్యం, మంచినీరు వంటి కనీస వసతుల ఏర్పాటు చేయాలి. ప్రభుత్వాలు అనుత్పాదక వ్యయాలు తగ్గించుకోవాలి. వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేయాలి. ●

# ప్రజలే గతం నుండి పాఠాలు నేర్చుకోవాలి!



సిహెచ్‌వి ప్రభాకర్‌రావు

ప్రజల మనోభావాలతో ఆడుకొంటూ, వారి కనీస అవసరాలను, క్షేత్రస్థాయిలోని మౌలిక సౌకర్యాలకన్నా గతంలో మరిచిపోయిన ఛాందస భావాలకే అధిక ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలపై అధికారం చెలాయించడమే తమ లక్ష్యంగా ఉన్న నిరంకుశ రాజరిక వ్యవస్థలు ఎంతోకాలం పాలించినట్లు చరిత్రలో లేదు. నిరంకుశ, అహంకార భావాల రాజ్యాధినేతలు ఎప్పుడూ ప్రజల వ్యతిరేకతను మూటకట్టుకొన్నారు. రాజరిక వ్యవస్థలు కూలిపోయి, ప్రపంచంలో ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పడి శతాబ్దాలు గడుస్తున్నా, ఇంకా కొంత మంది నాయకులు, పూర్వకాలపు రాచరిక పద్ధతులకు, నిరంకుశ విధానాలకే ప్రాధాన్యత ఇస్తూ, ఆనాటి మూర్ఖపు ఛాందస భావాలను ఆధారం చేసుకొని, సామాన్యుల మనోభావాలతో ఆడుకోవడం, అందుకు కొంతమంది మేధావులు, తమ జ్ఞానాన్ని రంగరించి, వారికి సహకరించడాన్ని ఇంకా ప్రజలు అర్థం చేసుకోకుంటే ఇక రాబోయే రోజులన్నీ సామాన్యుని జీవితంలో చీకటి రోజులే. మళ్లీ మధ్యయుగం నాటి చీకటి రోజులే గొప్పవనే ప్రచారం జరుగుతుంది. భారతదేశంలో నిరంకుశ రాచరిక వ్యవస్థ, భూస్వామ్య పెత్తందారి వ్యవస్థలు కొత్తవేమీ కావు. వీటిని కాపాడుకోవడానికి ఆనాటి చదువుకొన్న మేధావులే రాజ్యం వెన్నంటి, పేద సామాన్య ప్రజానీకాన్ని మోసం చేశారు. ప్రజలపై అధికారం కావాలంటే పాలకులు తాము ఎన్నుకొన్న సన్మార్గంలో మూడు అంశాలు ప్రధానమైనవిగా చెప్పుకోవచ్చు. ఒకటి మతం, రెండు రాజకీయాలు, మూడవది ఆధిపత్యం. ఈ మూడింటి సమ్మేళనమే రాజ్యాధికారం. మతం ఆధారంగా పాలన చేయాలనుకొనే వారికి ప్రజాస్వామ్య విలువలతో పనిలేదు. ప్రజాస్వామ్యం అంటే వీరి దృష్టిలో దైవదూషణ, మాతృదూషణతో సమానం. ప్రజలు ప్రభువును దైవాంశసంభూతునిగా భావించాలనే పురాణకాలం నాటి హితోక్తులే గుర్తుచేస్తారు. అనేక భిన్నత్వాలకు, వైవిధ్యానికి పుట్టినిల్లు భరతఖండం. భారతదేశం ప్రపంచానికే నాగరికత నేర్పిన దేశం. నేటి భౌగోళిక హద్దులకు మించి ఎంతో విశాలమైన భారత వర్షంలోని భరత ఖండం అనే ఉద్యమాలకు, సిద్ధాంతాలకు అన్వేషణలకు నెలవు. పైశాచిక, ప్రాకృత భాష నుండి సంస్కృతం, ఆ తరువాత నేటి అనేక భారతీయ భాషలకు నెలవు. భారతదేశంలో అంతరించిన సిద్ధాంతం ఏది కూడా ఇతర ప్రపంచంలో లేదనే చెప్పవచ్చు. కానీ అన్నీ ప్రజల సార్వభౌమత్వాన్ని నొక్కిచెప్పినవే. వేదకాలంలో ముఖ్యంగా మొదటి వేదకాలంలో ఉన్న సమానత్వం, కుల, మతం, వర్గరహిత సమాజం మలివేదాల కాలంలో అనేక మార్పులు, విధానాలు, పద్ధతులు, ఆచరణలు వెలుగులోకి వచ్చాయి. ప్రకృతిని నమ్ముకొని, విద్య, వేదాంగాలను ఆచరించిన సమాజం చివరికి అవే వేదమంత్రాలను ఆధారం చేసుకొని దుష్ట విద్యలకు, ఇతరులను నాశనం చేసే పూజలకు దారితీసాయి. ప్రజలలో గతంలో లేని వర్గాలను, కులాలను సృష్టించాయి. వాటి దుష్ఫలితాలను ఎదిరించి, భారతదేశంలో జైన, బౌద్ధ మతాలు వెల్లివిరిసాయి. జైనమతాన్ని, బౌద్ధమతాన్ని కూడా రాజరిక వారసులే ప్రబోధించారు. కానీ జైనం కన్నా బౌద్ధమే సామాన్యులను ఎక్కువగా ఆకర్షించింది. ప్రపంచవ్యాప్తమైంది. దీనికి ప్రధాన కారణం ఉన్నత వర్గాల ఆధిపత్య, అహంకారపూరిత అణచివేత విధానాల పట్ల సామాన్యులలో ఉన్న వ్యతిరేకతే. రాజులు ప్రజల సౌభాగ్యాన్ని, సుఖసంతోషాలను కోరుకోకుండా, వారిని చిత్ర హింసలకు గురిచేస్తూ భోగలాలసత్వంతో, నిరంకుశులుగా మారి, ఒక ప్రత్యేక వర్గానికే అధిక ప్రాధాన్యత ఇస్తూ, దేశంలో సామాన్యులకు ఉత్పత్తి వర్గాలకు కావలసిన శాంతి సౌఖ్యాలను, మౌలిక వసతులను నిర్లక్ష్యం చేసినప్పుడే ఈ కొత్త సిద్ధాంతాలు, విధానాలు ప్రజలలో ఆచరణకు నోచుకొన్నాయి. ఆధునిక యుగంలో కూడా, పారిశ్రామిక విప్లవం తరువాత బానిస విధానాలు కొత్త రూపంలో ప్రజలను హింసించే ధోరణిలో, రాజులను మించిన మరో కొత్త పెట్టుబడి దారీ వ్యవస్థను సృష్టించినప్పుడే కమ్యూనిజం పెల్లుబికింది. పెట్టుబడిదారీ వ్యవస్థ, కమ్యూనిజం రెండు కూడా ప్రజల పూర్తి అభ్యున్నతిని కోరుకోకపోవడం, రెండింటిలో ఒకే రకమైన ఆధిపత్య ధోరణి, వేర్వేరు రూపాలలో ఉండడంతోనే, ప్రజాస్వామ్య విధానాలకు ప్రపంచంలో ఆదరణ లభించింది. కమ్యూనిజం సామాన్యుల, ఉత్పత్తి వర్గాల మేలుకోరినా, రాచరికపు ఆధిపత్యమే వారికి గొడ్డలిపెట్టులా మారింది. ప్రజాస్వామ్య పాలనకై, ప్రభుత్వాలకై ప్రజలు ఎన్నో ఉద్యమాలు చేశారు, చేస్తున్నారు. అమెరికాలో మొదలైన బానిసల తిరుగుబాటు, ప్రపంచానికి ప్రజాస్వామ్య ప్రభుత్వాలలోని గొప్పను, మంచిని తెలిపింది. భారతదేశంలో ప్రపంచానికే గర్వకారణమైన నాగరికత, సంస్కృతిని కలిగి ఉన్నా కాలక్రమేణా దేశంలోని రాజుల విపరీత వైఖరి, మతఛాందసవాదాలు, విదేశీ దండయాత్రలను తిప్పికొట్టలేకపోయింది. ఇంత గొప్ప ప్రజాస్వామ్య ఉద్యమాల చరిత్రఉన్న భారతదేశంలో కానీ, ప్రపంచంలోని మరే దేశంలోకానీ రాజ్యాధికారం, ఉద్యమసారధ్యం కొరకు విజయావకాశాలను మెరుగుపరచుకోవడానికో, మతాన్ని రాజకీయాలతో ముడిపెట్టలేదు. మహాత్మాగాంధీ 'ఈశ్వర్ అల్లా తేరా నామ్' అన్నా మండేలా, మార్టిన్ లూథర్ క్రైస్తవాన్ని నమ్ముకొన్నా, ఎవరుకూడా మతం ప్రాతిపదికగా రాజకీయాలు చేయలేదు. కానీ వారు అనుకొన్న లక్ష్యాలను సాధించారు. కానీ నేడు రాజ్యాధికారం కావాలంటే మతం, మతవ్యవహారాలే కావాలని, వాటిని వ్యతిరేకించేవారు దేశద్రోహులనే మధ్యతరగతి భావజాలాన్ని ప్రచారంచేస్తున్నారు. రాచరికపు రోజులలో భూస్వాములు, పెత్తందార్లదే పైచేయిగా ఉంటే, ఈ ఆధునిక కాలంలో పారిశ్రామికవేత్తలదీ, కార్పొరేట్లదే పై చేయిగా ఉంటుంది. ఉండడమేకాదు, వారే పరోక్షంగానో, ప్రత్యక్షంగానో ప్రభుత్వాలను శాసిస్తున్నారు. సామాన్యుల బతుకులకంటే వారి వర్గ ప్రయోజనాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారంటే అతిశయోక్తి కాకపోవచ్చు. శతాబ్దాల, దశాబ్దాల చరిత్ర, ప్రాంతీయ సమస్యలను పరిష్కరించారనే కృతజ్ఞతాభావంతో కాకుండా ప్రజల సంక్షేమాన్ని కోరుకొనే ప్రజా నాయకులనే ఎన్నుకోవాల్సిన గురుతర బాధ్యత సామాన్యులపైఉంది. ●

# ప్రజావాక్కు

## సంపన్న వర్గాల ఆగడాలు

**మనదేశానికి** స్వాతంత్య్రం సిద్ధించి దాదాపు 76 సంవత్సరాలు ముగిసిపోతున్నప్పటికీ ఇంకను సంపన్న వర్గాలు సామాన్య ప్రజానీకంపై పెత్తందారీ పోకడలు అవలంభిస్తుండటం ఈ ప్రజాస్వామ్యానికి సిగ్గు చేటైన విషయం. అంటే దీని అర్థం స్వేచ్ఛ, స్వాతంత్య్రాలు లభించింది కేవలం సంపన్న వర్గాలకే కానీ, సామాన్య ప్రజానీకానికి మాత్రం స్వేచ్ఛ స్వాతంత్య్రాలు లభించింది అనే మాట పచ్చి అబద్ధం. ఎందుకంటే ఈనాటికి కూడా ప్రతి విషయంలో సామాన్యులపై సంపన్న వర్గాల దౌర్జన్యాలు, అరాచకాలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే ఒక దురదృష్టకరమైన విషయం ఏమంటే చట్టాన్ని కాపాడాల్సిన కొంతమంది పోలీసు అధికారులు సంపన్నవర్గాల వారికి తొత్తులుగామారి న్యాయంఅనేది సామాన్య ప్రజానీకానికి అందకుండా చేస్తుండటం చాలా బాధాకరమైన విషయం. అంటే చట్టాన్ని రక్షించాల్సిన పోలీసు వ్యవస్థే ఆ చట్టాన్నే కాలరాస్తూ సంపన్న వర్గాలకు కొన్నిసందర్భాలలో బాసటగా నిలుస్తుండటం అత్యంత ఆందోళన కలిగించే విషయం. ఇంతటి దారుణ, అనారోగ్య పరిస్థితిమన సమాజంలో ఈనాటికి కొనసాగుతుండడం సామాన్య ప్రజానీకం యావత్తు ఏమాత్రం జీర్ణించుకోలేని విషయం.

-బి. మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

## పెరుగుతున్న నిరుద్యోగం

నిరుద్యోగం అనే పెనుభూతంగా విస్తరిస్తోంది. ప్రజల జీవన విధానం మెరుగుపడిందని కొన్ని ఉదాహరణలు చెప్పి రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. తాను మద్యం సేవించి నలుగురికీ మద్యం ఇవ్వడం అభివృద్ధి అంటా. అలాగే ఖరీదైన వస్తువులు కొని వాడడంకూడా అభివృద్ధి అంటున్నారు. నిరుద్యోగం ఉంటే జీతాలుండవు. ప్రజల కొనుగోలు శక్తి క్షీణిస్తుంది. కనుక కనీసం పది శాతం మందికి ఉద్యోగాలు కల్పిస్తే బాగుంటుంది. డబ్బు సర్కులేషన్ ఉంటుంది.

-కె.శశిధర్, విశాఖపట్నం

## దుష్టులతో ప్రమాదం

**మంచివారు,** దుష్టులు చూడటానికి ఒక్క మాదిరిగానే ఉంటారు. అయితే దుష్టుడెవరో, మంచివాడెవరో తెలుసుకోవడం మాత్రం కష్టం. ఎందుకంటే దుష్టులకు మనవల్ల సహాయం కలసివచ్చినప్పుడు వినయవిధేయతలను ప్రదర్శిస్తూ కాళ్లవేళ్ల పడతారు. వాళ్ల అవసరం తీరిన వెంటనే నిటారుగా నిలిచి అహంభావాన్ని వెల్లడిస్తారు. చేసిన ఉపకారాన్ని విస్మరిస్తారు. సహాయం చేసిన వారిపట్ల కృతజ్ఞత చూపకపోగా, అపకారం చేయడానికి కూడా వెనుకాడరు.

-కె. నాగేంద్ర, హైదరాబాద్

## జీ.వో.317 ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

**స్థానికతకు** సరికొత్త నిర్వచనం చెప్పిన జీవో 317 ఉపాధ్యాయులపాలిట గుదిబండగా మారింది. పుట్టి, పెరిగి విద్యాభ్యాసం కొనసాగించి ఉద్యోగం చేస్తున్న సొంత ప్రాంతాన్ని వదిలి పక్క జిల్లాకి పంపించడం అన్యాయం. వందల కిలోమీటర్ల దూరంలో మహిళలు చిన్నపిల్లలు ఉన్నారని కూడా చూడకుండా బలవంతంగా పంపించడం శోచనీయం. స్థానికత కోసం ఉద్యమించడం ఉద్యోగులపాలిట శాపంఅయింది. అధికారులకు ఎన్నిసార్లువిన్నవించినా పట్టించుకోవడం లేదు. ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులతో నిరసన తెలియచేసిన విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం మరీ దారుణం. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కూడా నిరసన తెలియచేసినాఫలితం లేకుండాపోయింది. మానవతా దృక్పథంతో ఉపాధ్యాయులను వెంటనే సొంత జిల్లాలకు పంపిస్తే బాగుంటుంది.

-యాడవరం చంద్రకాంత్‌గౌడ్, హైదరాబాద్

## ఏటిఎం మిషన్లను మార్చాలి

**ఈమధ్యకాలంలో** కొన్ని మండల కేంద్రాలలో ఏటిఎం మెషిన్స్ మొరాయించడంఅనేది ఒక సర్వసాధారణ విషయంగా మారిపోయింది. దీంతో ఆయా మండల కేంద్రంలోని గ్రామాల ప్రజలు, స్థానిక మండల కేంద్రానికి చెందిన ఖాతాదారులకు ఈ వ్యవహారం ఒక తలపోటుగా పరిణమించింది. ఎందుకంటే బ్యాంకులలో డబ్బును డిపాజిట్ చేసేందుకో, విత్‌డ్రా చేసేందుకో వెళ్లే ఖాతాదారులు బ్యాంకులలోఉండే తీవ్రరద్దీవల్ల వారు ఎక్కువగా ఎటిఎం మెషిన్స్‌ను ఆశ్రయిస్తూ ఉంటారు. కొన్ని మెషిన్స్ కేవలం డబ్బు డిపాజిట్ చేసేందుకు మాత్రమే ఉపయోగపడితే, మరికొన్ని మెషిన్స్ ఏమో కేవలం విత్‌డ్రా చేసుకునేందుకు మాత్రమే ఉపయోగపడుతుంటాయి. మరికొన్ని మిషిన్స్ అయితే అసలు పనే చేయవు. పనిచేసినా ఒక్కోసారి డబ్బు ఉండదు. పాతపడినమెషిన్స్‌ను ఎప్పటికప్పుడు మార్చకుండా, వాటికి రిపేర్స్ చేయకుండా కాలయాపన చేస్తూ అప్పటికప్పుడు పని చేసేలా వాటికి స్టిక్కర్స్ వేసి అలాగే ఉంచుతున్నారు.

-బి.మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

## దివ్యాంగులకు రుణమాఫీ!

**తెలంగాణ** రాష్ట్రప్రభుత్వం ఎన్నికలముందు రైతులకు, మహిళాసంఘాలకు, వివిధ అన్నివర్గాల ప్రజలకు ప్రభుత్వ బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను మాఫీ చేయడం జరుగుతుంది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వికలాంగుల సంక్షేమశాఖ ద్వారా వికలాంగుల రుణమాఫీ లక్ష రూపాయల వరకు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలి.

-డాక్టర్ ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా



ఒమన్ డిప్యూటీ ప్రధాని సయ్యద్ అసాద్‌కు ఘన స్వాగతం



న్యూఢిల్లీలో ఇటలీ ప్రధాని జార్జియా మెలోని



జపాన్ ప్రధాని ఫుమియో కిషిదాకు ఘన స్వాగతం



నైజీరియా ఆర్థికమంత్రి జలవాలే ఎడున్‌తో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

# దౌత్యనీతిని పార్టీ రాజకీయాలకు ముడిపెట్టకూడదు

## మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** దేశీయ రాజకీయాలకు విదేశాంగ విధానాలు వాడుకోవడం మంచి పరిణామం కాదని, తన హయాంకంటే ఇపుడు భారత విదేశాంగ విధానం దేశ రాజకీయాల్లో కీలకంగా పనిచేస్తోందని మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ ఆందోళన వ్యక్తం చేసారు. అయితే ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర పరంగా భారత్ అనుసరించిన వైఖరిని మాజీ ప్రధాని సమర్ధించారు. యుపిఎ హయాంలో రెండుపర్యాయాలు ప్రధాన మంత్రిగా పనిచేసిన మన్మోహన్‌సింగ్ జి20 సదస్సుకు భారత్ అధ్యక్షత వహించడం గర్వకారణమేనన్నారు. దౌత్యవిధానాలను దేశంలోని పార్టీ రాజకీయాలకు వర్తింపచేయడం మానుకోవాలని ఆయన సూచించారు. రొటేషన్ పద్ధతిలో భారత్ అధ్యక్షతన జి20 సదస్సు ఈసారి మనదేశంలోనే నిర్వహించుకోవడం గర్వకారణమని అన్నారు. భారత సుపరిపాలన వ్యవస్థకు విదేశాంగ విధానం ఎంతో కీలకమన్నారు. అయితే గతంకంటే ఇపుడు దేశ రాజకీయాల్లో ఈ విదేశాంగ విధానం, దౌత్య విధనాలు కూడా కీలకం అవుతున్నాయని, అయితే దౌత్య పరమైన కార్యకలాపాలు, విదేశాంగ విధానాలను పార్టీ రాజకీయాలు, లేదా వ్యక్తిగత రాజకీయాలకు వినియోగించుకోవడం తగ్గించుకోవాలని 90 యేళ్ల మన్మోహన్ సూచించారు. ఉక్రెయిన్ రష్యా యుద్ధంపై భారత్ సరైన దిశగానే స్పందించిందని అన్నారు. రెండు దేశాలు వివాదంలో రగులుతున్నప్పుడు ఇతర దేశాలపై ఒత్తిడి పెరుగుతుందని, ఎటువైపు ఉండాలన్నది నిర్ణయించుకోవడం సమస్యాత్మకమే అవుతుందన్నారు. భారత్ ఈవిషయంలో ప్రశంసార్హమైన వైఖరి అవలంభించిందని, భారత సార్వభౌమత్వం, ఆర్థిక ప్రయోజనాలను ముందు దృష్టిలో ఉంచుకుని శాంతియుత పరిష్కారానికి ప్రాధాన్యత నిచ్చిందన్నారు. అలాగే జి20 సదస్సు ఎప్పుడూ కూడా సెక్యూరిటీ, రక్షణభద్రత అభిప్రాయభేదాలు పరిష్కరించే వేదికగా కాదని, కేవలం పాలసీ సమస్యలు, వాతావరణ మార్పుల సవాళ్లను అధిగమించడం, ప్రపంచ వాణిజ్యంలో అసమానతలపైనే చర్చలు జరుపుతుంటారని అన్నారు. జి20 సదస్సుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ హాజరుకాకపోవడంపై మన్మోహన్ స్పందిస్తూ ప్రధాని మోడీ భారత ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించే చర్యలు తీసుకుంటారని, ఈవిషయమై ప్రభుత్వానికి తానెటువంటి సలహాలు ఇవ్వలేనని అన్నారు. చంద్రయాన్‌ను విజయవంతంగా ప్రయోగించడంపై ఇస్రో శాస్త్రవేత్తలను ఆయన అభినందించారు. తన హయాంలో భారత్ విదేశీ వాణిజ్యం పెరిగిందని, అందువల్లనే భారత ఆర్థిక వ్యవస్థ సమీకృతం కాగలిగిందని, ప్రపంచ మార్కెట్‌కు ధీటుగా ఎదిగిందని అన్నారు. 2005నుంచి 2015 వరకూ భారత్ విదేశీ వాణిజ్యం జిడిపిలో రెట్టింపు అయిందని అదే మనకు ఎంతో మేలుచేసిందన్నారు. మిలియన్లకొద్దీ జనాభాను పేదరికంనుంచి విముక్తిచేసిందని, 2008 ఆర్థిక సంక్షోభంలోనుంచి భారత్ మెరుగ్గా ఉన్నామన్నారు. జి20 పాలసీ పరంగా ఎంతో సమన్వయంతో పని చేసిందన్నారు. భారత్ ఇతర విదేశాలతో వివాదాలను కొని తెచ్చుకోకుండా విదేశీ వాణిజ్యం పరంగా దేశ ప్రయోజనాలను పరిగణనలోనికి తీసుకుని మసలు కోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.

# మాలిలోని సైనిక శిబిరంపై జెఎన్ఐఎం ఉగ్రవాదుల దాడి : మిలిటరీ జుంటా

**బమాకో (మాలి), సెప్టెంబరు 8:** ఉగ్రవాద సంస్థ అల్‌ఖైదాతో సంబంధాలున్న తిరుగుబాటుదారులు జరిపిన రెండు వేర్వేరు దాడుల్లో 49 మంది పౌరులు, 15 మంది ప్రభుత్వ సైనికులు మృత్యువాత పడి ఒకరోజు కూడా గడవకముందే శుక్రవారం సైనిక శిబిర రెస్పేప్ నార్త్‌పై దాడి జరిగిందని సైన్యం తెలిపింది. గావో ప్రాంతంలోని మాలియన్ సైనిక శిబిరంపై జరిగిన దాడిపై సాయుధ దళాలు ఓ ప్రకటన విడుదల చేశారు. నైగర్ నదిపై టింబక్టు నగర సమీపంలోని ఓ ప్రయాణికుల పడవ, గావో ప్రాంతంలోని దిగువన ఉన్న బాంబాలోని సైనిక స్థావరంపై గురువారం తిరుగుబాటుదారులు దాడులకు తెగపడ్డారని మిలిటరీ జుంటా ఓ ప్రకటనలో పేర్కొన్నట్లు ప్రభుత్వ టివిలో ప్రసారం అయ్యింది. ఈ దాడికి తమదే బాధ్యత అని జెఎన్ఐఎం పేర్కొన్నట్లు మిలిటరీ జుంటా ఆ ప్రకటనలో తెలిపింది. టింబక్టుకు తూర్పున 90 కి.మీ. దూరంలోని జార్హో గ్రామ సమీపంలో ప్రయాణికుల పడవపై ఈ తిరుగుబాటుదారులు దాడులు చేశారని సైన్యం తెలిపింది. అయితే ఈ దాడులకు ప్రతిస్పందనగా ప్రభుత్వం 50 మంది దుండగులను మట్టుబెట్టింది. అలాగే



తిరుగుబాటుదారుల దాడిలో పౌరులు, సైనికులు మరణానికి సంతాపసూచకంగా వారి గౌరవార్థం మూడురోజులపాటు సంతాప దినాలుగా ప్రభుత్వం ప్రకటించినట్లు సైన్యం జుంటా ఆ ప్రకనటలో పేర్కొన్నది. ఇదిలా ఉండగా ప్రయాణికుల పడవపై తిరుగుబాటుదారుల దాడి జరిగినప్పుడు మరణాల సంఖ్య ఎక్కువగా ఉండటానికి అసలు కారణం వారిలో కొందరికి ఈత రాకపోవడంతో వారంతా నీటిలో మునిగి చనిపోయి ఉండవచ్చని మాలియన్ సైనిక అధికార ప్రతినిధి సౌలేమానే డెంబెలే అన్నారు. పడవపై దాడి జరిగినప్పుడు అందులో ఉన్న సైనికులు ఉగ్రవాదులపై కాల్పులు జరిపారు. దురదృష్టవశాత్తూ పడవలో ఉన్న వారు ప్రాణరక్షణ కోసం వారికి ఈత రాకున్నా నీళ్లలో దూకారని మీడియాలో డెంబెలే మాట్లాడారు. అల్‌ఖైదాతో సంబంధాలున్న ఉగ్రవాద గ్రూపులు మాలిలో తమ నియంత్రణలో ఉన్న భూభాగాన్ని యేడాది కూడా గడవకముందే రెండింతల భూభాగాన్ని తమ నియంత్రణలోకి తెచ్చుకున్నారని, అందుకు బలహీనమైన ప్రభుత్వం కూడా ఓ కారణమని ఐక్యరాజ్యసమితి గత నెలలో విడుదల చేసిన ఒక నివేదికలో పేర్కొన్నది. మాలి దేశంలో శాంతి ఒప్పందం అమలు నిలిచిపోవడంతో నిరంతరం ఉగ్రమూకలదాడులు కొనసాగడానికి కారణమైందని, దాంతో 2012 నాటి దుర్భర పరిస్థితి పునరావృతమైనట్టయిందని ఐరాస ఆ నివేదికలో పేర్కొన్నది.

# జెట్ ఇంజిన్ డీల్, ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోళ్లు

## ఇతరకీలక ఒప్పందాలపై అమెరికా చర్చలు

## జోబైడెన్‌తో ప్రధాని మోడీ ద్వైపాక్షిక భేటీ




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** జి20 సదస్సులో పాల్గొనేందుకు వస్తున్న అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ భారత పర్యటనలో కీలక వాణిజ్య ఒప్పందాలు జరిగేందుకు కసరత్తులు జరుగుతున్నాయి. జిఇ జెట్ ఇంజిన్ డీల్, ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోళ్లు, 5జి, 6జి స్పెక్ట్రమ్, కీలకమైన సాంకేతికపరిజ్ఞానంలో సమన్వయం, సివిల్ న్యూక్లియర్ విభాగంలో ప్రగతి వంటివి కీలకంఅవుతాయని అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జాక్ సల్లివాన్ పేర్కొన్నారు. అయితే భారత్‌తో భారీ రైల్ డీల్‌కోసం అమెరికా ప్లాన్‌చేస్తున్నదన్న అంశాన్ని మాత్రం ఆయన ఖరారుచేయలేదు. అరబ్ దేశాలు మొత్తంగా చుట్టివచ్చే మెగా డీల్ కోసం అమెరికా కృషిచేస్తోందన్న వాదనలను ఆయన వ్యతిరేకించలేదు సరికదా అవునని కూడా సమర్ధించలేదు. అయితే అమెరికా తన భాగస్వాములతో కలిసి ఈప్రాజెక్టులో పెట్టుబడులు పెడుతుందన్నారు. భారత్‌నుంచి మధ్యప్రాచ్యం దేశాలు, యూరోప్ దేశాలకు కనెక్టివిటీ అనేది ఎంతోప్రధానమైనదని అందువల్లనే అమెరికా ఈ ప్రాజెక్టుపై ఎంతో ఆసక్తితో ఉందన్నారు. ఈ ప్రాజెక్టువల్ల ఎన్నో ఆర్థిక ప్రయోజనాలు అమెరికాతోపాటు అన్ని దేశాలకు అందుతాయని వ్యూహాత్మక ప్రయోజనాలతోపాటు వాణిజ్య ప్రయోజనాలు కూడా ఈ ప్రాజెక్టు పరిధిలోని దేశాలు అందుకోగలమని సల్లివాన్ చెప్పారు. జి20 దేశాల సదస్సులో ఏదైనా సంయుక్త ప్రకటన వస్తుందా అన్న ప్రశ్నలకు తాను ముందస్తుఊహాగానాలకు ప్రాధాన్యతనివ్వనని చెప్పారు. అయితే అమెరికా పరంగా ఈ ప్రాజెక్టుకు ఎప్పుడూ సిద్ధమేనన్నారు. ఉక్రెయిన్‌పై రష్యాదండయాత్ర, నాటోలో ఉక్రెయిన్‌చేరిక, నాటో దేశాల సైనిక సాయంవంటి వాటితోపాటు వాతావరణ మార్పుల పైనా చర్చలుండవచ్చన్నారు. పర్యావరణ సమతుల్యతపై ప్రతిఒక్క దేశం కదిలి రావాల్సి ఉందని, వాతావరణ మార్పులు అనివార్యమన్నారు. చైనా వాతావరణ మార్పులను అమెరికా చర్యలకు ముడిపెడుతోందని, ఈక్రీడలో అమెరికానుదించడం వివేకవంతమైన చర్యకాదన్నారు. ఇతరదేశాలు కూడా వాతావరణ కాలుష్యంగుప్పెట్లోకి వెళ్ల కూడదన్నముక్తకంఠంతో ఉన్నాయన్న అంశాన్ని ఆయన గుర్తు చేసారు.

# భారత అల్లుడిని , ఈ పర్యటన ఎప్పుడూ ప్రత్యేకమే

## బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ఆసక్తికర వ్యాఖ్యలు



**లండన్, సెప్టెంబరు 8:** జి20 శిఖరాగ్ర సదస్సు నిమిత్తం బ్రిటన్ ప్రధానమంత్రి రిషి సునాక్ భారత్‌కు చేరుకున్నారు. తన సతీమణి అక్షతామూర్తితో కలిసి ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆయనకు కేంద్ర మంత్రి అశ్విని చౌబే, భారత్‌లో బ్రిటన్ హైకమిషనర్ అలెక్స్ ఎలిస్ సహా ఇతర సీనియర్ దౌత్యవేత్తలు ఆయనకు స్వాగతం పలికారు. వారి గౌరవార్థం ఎయిర్‌పోర్టు ఆవరణలో ఏర్పాటుచేసిన సంప్రదాయ నృత్య ప్రదర్శనను వారు ప్రశంసించారు. అంతకు ముందు బ్రిటన్‌లో బయలుదేరే ముందు రిషి సునాక్ అక్కడి మీడియాతో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భారత్‌కు వెళ్లడం తనకు చాలా ప్రత్యేకమన్నారు. తనని భారతదేశ అల్లుడుగా వ్యవహ రిస్తుండడాన్ని ఆయన సరదాగా గుర్తుచేసుకున్నారు. ఆప్యాతతోనే తనని అలా పిలుస్తున్నారని ఆశిస్తున్నానన్నారు. భారత్ తన మనసుకు చాలా దగ్గరి దేశమని సునాక్ వ్యాఖ్యానించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ప్రధాని నరేంద్రమోడీతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో స్థిరత్వం, అంతర్జాతీయ సంబంధాల నిర్మాణం వంటి స్పష్టమైన లక్ష్యాలతో తాను భారత పర్యటనకు వెళుతున్నానని చెప్పారు. ఈ సందర్భంగా రష్యా అధ్య క్షుడు పుతిన్‌పై సునాక్ విమర్శలు గుప్పించారు. జి20 వేదికపై పుతిన్ మరోసారి ముఖం చాటే శారని వ్యాఖ్యానించారు. పుతిన్ స్వయంగా తనకు తానే దౌత్య బహిష్కరణ రూపశిల్పిగా మలుచుకున్నారని పేర్కొన్నారు. అధ్యక్ష భవనంలో ఉంటూ విమర్శలు పట్టించుకోకుండా వాస్తవికతకు దూరంగా ఉంటున్నారని అన్నారు. అదే సమయంలో మిగిలిన జి20 సభ్యదేశాలు ఆయన పతనానికి కలిసి పని చేస్తామని చాటి చెబుతున్నాయన్నారు. పుతిన్ ఆక్రమణలను అంతం చేయడానికి భారత్ తన పరపతిని ఉపయోగించాలని మోడీతో సహా అందరినీ కోరతామని పేర్కొన్నారు.



ఆదిత్య ఎల్1 తీసిన భూమి చిత్రం, దూరంగా చుక్కలా కనిపిస్తున్న చంద్రుడు, తనను తాను సెల్ఫీ తీసిన ఆదిత్య ఎల్1, ఇందులో కీలక పరికరాలు వీఈఎల్‌సి, ఎస్‌యుఐటి కూడా చూడవచ్చు

# అతని కంటే ఘనుడు ఆదిత్య ఎల్1

## సెల్ఫీలు తీసుకుంటూ..భూమిని, చంద్రుడిని కూడా చిత్రాలు తీస్తూ..

**శ్రీహరికోట (తడ), సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** నిన్న చంద్రయాన్-3 ఇస్రోకి ఖండాంతరాలలో ఖ్యాతిని ఆర్జించి పెట్టింది. నేడు ఆదిత్య ఎల్1 కూడా నేనేమీ తక్కువ కాదని అద్భుతాలు సృష్టిస్తూ ముందుకు సాగుతోంది. సూర్య పరిశోధనల కోసం ఇస్రో ప్రయోగించిన ఆదిత్య ఎల్1 తనను తాను సెల్ఫీలు తీసుకుంటూ సూర్య కక్ష్యలోకి దూసుకెళుతోంది. ప్రస్తుతానికి భూమి, చంద్రుడి మధ్యఉన్న ఆదిత్య ఎల్1 పంపించిన వీడియోను ఇస్రో తన అధికారిక ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది. భూమి, చంద్రుడు ఇదిగో ఇలా ఉన్నారంటూ సెల్ఫీలు తీసుకుని పంపించిన ఈ వీడియో, ఫొటోలు చాలా స్పష్టంగా ఉన్నాయి. ఇందులో భూమి ఒకవైపు చీకటిగా, మరోవైపు వెలుగులో కనిపిస్తుండగా, చంద్రుడు మాత్రం దూరంగా నక్షత్రం సైజులో ఉన్నాడు. సూర్యుని వైపు తన ప్రయాణాన్ని కొనసాగిస్తూనే మధ్యలో ఇలా సెల్ఫీలు తీసుకొని పంపిస్తున్న ఆదిత్య ఎల్1 పనితీరు ఎంతో ఆశాజనకంగా ఉందని శాస్త్రవేత్తలు అంటున్నారు. కాగా, ఆదిత్య ఎల్1ను ఈనెల 2న శ్రీహరికోట నుంచి పిఎస్‌ఎల్‌వి సి-57 రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టారు. ఈ నెల3న మొదటిసారి, 5న రెండోసారి దాని కక్ష్య పెంచారు. ఈ నెల 10న మూడోసారి కక్ష్య పెంచాల్సి ఉంది. అనంతరం భూకక్ష్యను వీడి సూర్యుని వైపు మరింత వడివడిగా వెళ్లనుంది.

# మణిపూర్ హింసపైనే రాహుల్‌తో ఐరోపా ఎంపిల భేటీ



**బ్రస్సెల్స్, సెప్టెంబరు 8:** యూరోపియన్ దేశాల పర్యటనలోభాగంగా బెల్జియం రాజధానిబ్రస్సెల్స్ చేరుకున్న ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ యూరోపియన్ యూనియన్ పార్లమెంటుపసభ్యులతో సమావేశం అయ్యారు. బ్రస్సెల్స్‌లో జరిగిన ఈ కీలక సమావేశంలో మణిపూర్‌లోమానవహక్కుల పరిస్థితిపైనే ఎక్కువ ప్రస్తావనకు వచ్చినట్లు తేలింది. అధికారికఅజెండాలో లేని అంశాలు కూడా చర్చకు వచ్చాయని తేలింది. అయితే ఎంఇపిలతో చర్చలు విజయవంతం అయినట్లు రాహుల్ తెలిపారు. ఆ తర్వాత అక్కడి పౌర సంఘాలు నిర్వహించిన కార్యక్రమాల్లో రాహుల్‌గాంధీ పాల్గొన్నారు. యూరోపియన్ పార్లమెంటులో మణిపూర్ హింసపూ చర్చించి భారత్‌చర్యలను విమర్శిస్తూ తీర్మానించిన సంగతి తెలిసిందే. దీనిపైభారత్‌కూడా ఘాటుగానే స్పందించింది. మణిపూర్‌లో పరిస్థితిని సర్దుబాటుచేసేందుకు అధికారికంగా తీసుకోవాల్సిన అన్ని చర్యలను తీసుకుంటున్నట్లు భారత్ గతంలోనే ప్రకటించింది. భారత్ అంతర్గత వ్యవహారాల్లో ఇతర దేశాల జోక్యం అంగీకరించబోమని కూడా స్పష్టంచేసింది. శాంతిసామరస్యవాతావరణం, శాంతి భద్రతలను పరిరక్షించేందుకు భారత ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తున్నట్లు ప్రకటించింది. యూరోపియన్ పార్లమెంటు సభ్యులు అల్విని అల్మెస్టా, పీయరీ లారౌటురోవులు ఈరౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటుచేసినట్లు కాంగ్రెస్‌పార్టీప్రకటించింది. ఆ తర్వాత గాంధీ పౌరసంఘాలు ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. యూరోపియన్ యూనియన్‌లో ఉన్న మానవహక్కుల సమస్యలపైనా ఈ కార్యక్రమంలో చర్చకువచ్చింది. బెల్జియంలోని భారతీయ సంతతితో జరిగిన ముఖాముఖి అనంతరం ఏర్పాటుచేసిన విందులో పాల్గొన్నారు. ఆ తర్వాత రాహుల్‌గాంధీ ప్యారిస్‌కు పయనం అవుతారు. ప్యారిస్‌లో మీడియా సమావేశంలోపాల్గొన్నారు. అలాగేశనివారం ఫ్రెంచ్ ఎంపిలతోపాటు సైన్సెస్‌పో యూనివర్సిటీ విద్యార్థులతోముఖాముఃనిర్వహిస్తారు. ఆదివారం నెదర్లాండ్స్‌కు బయలుదేరి వెళతారు. అక్కడ 400 ఏళ్ల చరిత్ర కలిగిన లీడెన్ యూనివర్సిటీసందర్శించి అక్కడి విద్యార్థులతో ముఖాముః నిర్వహిస్తారు. 11వ తేదీ రాహుల్ నార్వేకు పయనం అవుతారు. రాజధాని ఓస్లోనగరంలో ప్రవాసభారతీయులను కలుస్తారు. ఓస్లో యూనివర్సిటీలో చర్చాకార్యక్రమంలో పాల్గొంటారు. భారత్‌లో జి20 సదస్సు ముగిసిన వేళ అంటే ఈనెల 12వ తేదీ రాహుల్ మళ్లీ భారత్‌కు తిరిగి వస్తారు. ఇండియన్ ఓవర్సీస్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్‌పర్యటన కార్యక్రమాలు ఏర్పాటు చేసారు.



# జెలెన్‌స్కీ స్వస్థలంపై విరుచుకుపడుతున్న రష్యా క్షిపణులు

## ఒక పోలీస్ అధికారి మృతి, 52 మందికి గాయాలు

**క్యీవ్, సెప్టెంబరు 8:** ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్‌జెలెన్‌స్కీ స్వస్థలంపై రష్యా జరిపిన క్షిపణిదాడిలో 52 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఒక పోలీస్ అధికారి కూడా చనిపోయినట్లు తేలింది. మధ్య ఉక్రెయిన్‌ప్రాంతంలో ఉన్న జెలెన్‌స్కీ స్వస్థలాన్ని రష్యా సేనలు టార్గెట్‌చేసాయి. ఖేర్సన్ దక్షిణప్రాంతంలో జరిగిన మరో క్షిపణి దాడిలో ముగ్గురు పౌరులు చనిపోయినట్లు ఉక్రెయిన్ అత్యవసర విభాగం అధికారులు వెల్లడించారు. రాత్రివేళల్లోకూడా ఈ క్షిపణి దాడులు ఎక్కువ జరుగుతున్నాయి. దండయాత్రలతో ఆక్రమించుకున్న ప్రాంతాల్లో స్థానిక ఎన్నికలపై ఇపుడు రష్యా దృష్టిపెట్టింది. వీటిలో కొన్నింటిని ఇప్పటికీ ఉక్రెయిన్‌ప్రతిఘటిస్తుండటంతో రష్యానియంత్రించలేకపోతోంది. ఈ బోగస్ ఎన్నికలను తామెంతమాత్రం గుర్తించబోమని రష్యా విదేశాంగశాఖ ప్రకటించింది. ఇప్పటికే తూర్పు ఉక్రెయిన్‌లో రష్యా డ్రోణులు జరిపిన దాడిలో 16 మంది చనిపోయారు. దాడిచేసిన డ్రోణి శకలాలు రొమేనియాలో లభించాయి. దీనితో స్థానిక ప్రజల్లో ఆందోళన పెరిగింది. ఉక్రెయిన్‌షరిహద్దుల్లోనే ఉన్న నాటో సభ్యదేశం రొమేనియాకు సైతం ఈయుద్ధం విస్తరిస్తున్నదన్న ఆందోళనలు పెరిగాయి. జెలెన్‌స్కీ స్వస్థలం క్రివ్యీరీహ్‌పై శుక్రవారం భారీ దాడులతో రష్యా విరుచుకుపడింది. శిథిలాల కింద చిక్కుకున్న ముగ్గురిని రక్షించినా వారి పరిస్థితి విషమంగా ఉంది. దక్షిణ ఉక్రెయిన్‌లోని ఖేర్సన్ ప్రాంతంలో జరిగిన ఒక బాంబు దాడిలో ముగ్గురు చనిపోయారు.

# ఉక్రెయిన్, రష్యా సంక్షోభంపై భారత ప్రభుత్వ వైఖరితో ఏకీభవిస్తున్నాం: రాహుల్ గాంధీ

**లండన్, సెప్టెంబరు8:** భారత్‌లో వివక్ష, హింస పెరిగిపోతోందని, ప్రజాస్వామ్య సంస్థలపై పూర్తిస్థాయిలో దాడి జరుగుతోందనే విషయం అందరికీ తెలుసునని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఈ విషయంపై ఇటు యూరోపియన్ యూనియన్‌లోనూ ఆందోళనలు ఉన్నాయన్నారు. యూరప్ పర్యటనలో భాగంగా బ్రసెల్స్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడిన ఆయన జి20 సదస్సుకు విపక్షనేతను పిలవకపోవడం, 60 శాతం మందికి ప్రాతినిథ్యం వహిస్తోన్న వారికి విలువ ఇవ్వకపోవడమేనన్నారు. ఇక ఉక్రెయిన్, రష్యా సంక్షోభంపై స్పందించిన రాహుల్ ఈ విషయంలో భారత ప్రభుత్వ వైఖరితో ప్రతిపక్షాలు ఏకీభవిస్తున్నాయని అన్నారు. భారత్‌లో జి20 సదస్సు జరగడం మంచి పరిణామం. కానీ విపక్షనేతను పిలవకూడదని వారు నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. భారత్‌లోని 60 శాతం మందికి ప్రతినిధిగా ఉన్న నేతకు ప్రస్తుత నాయకత్వం విలువ ఇవ్వడం లేదని అర్థమవుతోంది. వాళ్లు ఎందుకలా భావిస్తున్నారు? దాని వెనుక ఉన్న ఆలోచన విధానం ఏమిటి? అనే విషయంపై పౌరులు ఆలోచన చేయాలి. భారత్‌లో హింస, వివక్ష పెరిగిపోతోంది. ప్రజాస్వామ్య సంస్థలపై పూర్తిస్థాయిలో దాడి జరుగుతోంది. ఈ విషయం ప్రతి ఒక్కరికీ తెలుసు అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. రష్యా, ఉక్రెయిన్ విషయంలో భారత్ ప్రదర్శించిన స్వతంత్ర్య వైఖరి సరైందేనని మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ తాజాగా పేర్కొన్న విషయం తెలిసిందే. సార్వభౌమత్వం, దేశ ఆర్థిక ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇచ్చి భారత ప్రభుత్వం మంచి పనిచేసిందని ప్రశంసించారు. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ కూడా ఇదే విధమైన అభిప్రాయాన్ని వెల్లడించారు. భారత్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న జి20 సదస్సు సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రముఖులకు విందు ఏర్పాటు చేశారు. సెప్టెంబర్ 9 సాయంత్రం జరగనున్న ఈ కార్యక్రమానికి విదేశీ అతిథులతో పాటు మన దేశంలోని ప్రముఖులకు ఆహ్వానం అందింది. కానీ ఈ డిన్నర్‌కు కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో విపక్షనేత మల్లికార్జునఖర్గేకు పిలుపు అందలేదని పేర్కొన్న కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై మండిపడింది. మరోవైపు ఐరోపా పర్యటనలో భాగంగా బెల్జియం, ఫ్రాన్స్, నార్వే దేశాల్లో పర్యటిస్తోన్న రాహుల్ యూరోపియన్ పార్లమెంట్‌లోని కొందరు సభ్యులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

# లోక్‌సభ ఎన్నికలకు జెడిఎస్‌తో బిజెపి టైఅప్

## దక్షిణాది రాష్ట్రాలపై ఫోకస్ పెంచిన బిజెపి




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** లోక్‌సభకు 2024లో జరిగే పార్లమెంటు ఎన్నికల కోసం ఇప్పటి నుంచే బిజెపి వివిధ పార్టీలతో పొత్తులు ఏర్పాటు చేసుకుంటోంది. కొన్నింటితో పొత్తులు, మరికొన్నింటితో అవగాహనకు వస్తున్నది. ఇందులోభాగంగానే ఈ ఏడాది జూన్‌నుంచి జరుగుతున్న కర్ణాటక ఎన్నికల ప్రచారానికి నిజరూపం తెచ్చింది. అక్కడప్రధాన పార్టీగా కొనసాగుతున్న మాజీ ప్రధాని దేవగౌడ పార్టీ జెడిఎస్‌తో అవగాహనకు వచ్చింది. కర్ణాటక లోక్‌సభ స్థానాల్లో మొత్తం స్థానాల్లో జెడిఎస్ నాలుగుస్థానాల్లో పోటీ చేస్తుందని, మిగిలిన అన్ని స్థానాల్లో జెడిఎస్ బిజెపికి సహకరిస్తుందని సీట్ల పంపకం కూడా ఖరారయింది. కర్ణాటక మాజీ సిఎం బిఎస్ ఎడియూరప్ప పొత్తుల వివరాలను వెల్లడించారు. జెడిఎస్ మాండ్య, హసన్, బెంగళూరు (రూరల్), చిక్‌బళ్లాపూర్‌స్థానాల్లో పోటీచేస్తుంది. పార్టీ అధ్యక్షుడు హెచ్‌డి దేవేగౌడ తుముకూరుస్థానంనుంచి పోటీచేసి ఓటమి పాలయ్యారు. మొత్తంగా 2019 ఎన్నికల్లో బిజెపి రాష్ట్రంలో 25 స్థానాలు గెలిచింది. 26వ స్థానంలో స్వతంత్ర అభ్యర్థి విజయం సాధించడం, కాంగ్రెస్ ఒకే స్థానం నుంచి ఎంపిక కావడం వంటివి జరిగాయి. గత ఎన్నికల్లో జెడిఎస్ పదిశాతం కంటే తక్కువ ఓట్లను సాధించుకోగలిగింది. అసెంబ్లీ ఎన్నికల్లోకూడా 14శాతం కంటే తక్కువ ఓట్లనే సాధించింది. ఈసారి ఓట్లశాతం కూడా పెరుగుతుందని అంచనాలువేస్తున్నారు. ఇండియా కూటమి చేపట్టిన మెగా విపక్ష ఐక్యతకు ధీటుగా బిజెపి కూడా కౌంటర్ ఆపరేషన్స్ మొదలుపెట్టింది. అయితే కర్ణాటకలోని తాజా డీల్‌పై కొందరు బిజెపి నాయకులు వ్యతిరేకంగా ఉన్నారు. ఈపార్టీతో పొత్తులు అంతప్రయోజనకరం ఏమీ కాదని చెపుతున్నారు. తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రికార్డుస్థాయిలో అంటే 135 స్థానాలను గెలిచి ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. బిజెపితో వెళ్లేందుకే దేవెగౌడ ఆసక్తిచూపించారు. అందువల్లనే ఇండియా కూటమి నేతల ఆహ్వానాలపై స్పందించకుండా ఉన్నారు.

# అణుదాడుల జలాంతర్గామి సిద్ధం చేసిన ఉత్తరకొరియా

**ప్యాంగ్యాంగ్, సెప్టెంబరు 8:** ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్ ప్రపంచానికి ఇచ్చే షాక్‌లు మామూలుగా ఉండవు. దేశంలో పేదరికం రాజ్యమేలుతున్నా అణు క్షిపణుల తయారీని మాత్రం తగ్గించలేదు. సరికదా అణు పరీక్షలు కూడా నిర్విరామంగా జరుపుతూనే ఉన్నారు. ఇపుడు తాజాగా అణు దాడులను ప్రతిఘటించే జలాంతర్గామిని నిర్మించారు. టాక్టికల్ న్యూక్లియర్ అటాక్ సబ్‌మరైన్‌నుతయారుచేసినట్లు ప్రకటించింది. రెండురోజులక్రితమే ప్యాంగ్యాంగ్‌లోజరిగిన కార్యక్రమంలో కిమ్ పాల్గొన్నారు. ఓ షిప్‌యార్డ్‌లో సబ్‌మెరైన్‌ను పరిశీలిస్తున్న ఫొటో విడుదల చేసారు. దీనినుంచి అణ్వాయుధాలు కూడా ప్రయోగించవచ్చని ఉత్తరకొరియా న్యూస్ ఏజెనీ కెఎన్‌సిఎ ప్రకటించింది. ఇది సోవియట్ కాలంనాటి రోమియోశ్రేణి సబ్‌మెరైన్ డిజైన్ ఆధారంగా చేసినట్లు నిపుణులు చెపుతున్నారు. ఈ కొత్త సబ్‌మెరైన్‌కు హీరో కిమ్ గన్ ఒకే అని పేరుపెట్టారు. దీని హల్‌నంబర్ 841. ఈ జలాం తర్గామి నుంచి రెండు వరుసల్లో పది అణుబాలిస్టిక్ మిస్సైల్స్‌ప్రయోగించే వీలుంది. రనష్యా జలాంతర్గాముల్లో ఉత్తరకొరియా భారీ మార్పులుచేసిందని నౌకాదళ నిపుణులు చెపుతున్నారు. ఇది కేవలం అణుదాడిచేసేదిమాత్రమే కావచ్చని ఇది అణుశక్తితో నడిచేది కాకపోవచ్చని అమె రికా నిపుణులు చెపుతున్నారు.



కిమ్‌జోంగ్ ఉన్ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌తో త్వరలో భేటీ అయ్యే అవకాశం ఉందని అమెరికా అధికారి ఒకరు వెల్లడించారు. ఉక్రె యిన్‌తో యుద్ధం జరుగుతున్నందున రష్యాకు ఆయుధాలను సరఫరా చేయాలని చూస్తోందని, ఈనేపథ్యంలోనే కిమ్ ఆదేశంలో పర్యటించే అవకా శాలున్నట్లు తెలిపారు. గతనెలలో రష్యా రక్షణ మంత్రి సెర్గీ షోయిగు ఉత్తర కొరియా వెళ్లారని అమెరికా జాతీయ భద్రతామండలి ప్రతినిది ఆడ్రియన్ వాట్సన్ తెలిపారు. క్రెమ్లిన్‌కు ఆయుధాలు విక్రయించేలా చర్చలు జరిపారని చెప్పారు. అదే సమయంలో కొత్త న్యూక్లియర్ అటాక్ సబ్‌మెరైన్‌ను ప్యాంగ్యాంగ్ ఆవిష్కరించింది. ఇటీవలే అమెరికా దక్షిణకొ రియా చేపట్టిన సంయుక్త సైనిక విన్యాసాలు ముగి యడంతోనే ఉత్తరకొరియా పెద్ద ఎత్తున క్రూయిజ్ క్షిపణుల్ని సముద్రంపైకి ప్రయోగించింది. 11రోజులపాటు అమెరికా దక్షిణ కొరియా చేసిన విన్యాసాలు తమపై దురాక్రమణకోసమేనని ఆరోపించింది.



# మంత్రిపై పసుపు చల్లి, సిఎంకు వార్నింగ్!

## మహారాష్ట్రలో ఓ మంత్రికి ఊహించని పరిణామం!

**ముంబయి, సెప్టెంబరు 8:** మహారాష్ట్ర మంత్రి రాధాకృష్ణ విఖే పాటిల్‌కు చేదు అనుభవం ఎదురైంది. ఆయన్ను కలిసేందుకు వచ్చిన ప్రజలతో మాట్లాడుతుండగా ఓ వ్యక్తి ఉన్నట్లుండి ఆయన తలపై పసుపు చల్లాడు. ఆ చర్యతో మంత్రి అవాక్యయారు. ప్రస్తుతం ఈ దృశ్యాలు ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతున్నాయి. రిజర్వేషన్లను డిమాండ్ చేస్తున్న ఓ వర్గానికి చెందిన ప్రజలను శుక్రవారం విఖే పాటిల్ కలుసుకున్నారు. ఈ క్రమంలో ఇద్దరు వ్యక్తులు మంత్రికి ఒకలేఖను ఇవ్వగా ఆయన దానిని చదువుతున్నారు. అంతలోనే వారిలో ఒకరు తన జేబులో నుంచి పసుపు తీసి పాటిల్ తలపై చల్లాడు. దాంతో అవాక్కైన మంత్రి అతడికి దూరం జరిగారు. ఈ చర్యతో ఆగ్రహానికి గురైన మంత్రి అనుచరులు అతడిని నేలమీదకు ఈడ్చి, దాడి చేశారు. మరోపక్క తన్నులు తింటూ ఆ వ్యక్తి రిజర్వేషన్ల గురించి తన డిమాండ్ వినిపించాడు. సోలాపూర్‌లోని ప్రభుత్వ రెస్ట్‌హౌస్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ వ్యక్తి పేరు శేఖర్ బంగలే. అతడు తర్వాత మీడియాతో మాట్లాడుతూ తన వర్గం ఎదుర్కొంటోన్న సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే అలా చేసినట్లు చెప్పాడు. ఎస్టీ విభాగంలో తమకు రిజర్వేషన్లు కల్పించాలని కోరాడు. ఈ ఘటనపై మంత్రి స్పందించారు. పసుపు సంతోషానికి గుర్తు అని, అలాగే నిరసనకారులపై ఎలాంటి చర్యలకు ఆదేశించలేదని చెప్పారు.

# ఎస్వీఅన్నప్రసాదంకు సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా కోటి విరాళం



**తిరుమల,సెప్టెంబర్ 8ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి అన్నప్రసాదం ట్రస్టుకు సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా కోటిరూపాయలు డిడిని విరాళంగా అందించింది . బ్యాంకు ఎండి, సిఈఓ మటం వెంకటరావు,జోనల్ అధినేత ధారాసింగ్ నాయక్‌తో కలిసి ఈ డిడి విరాళాలను టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి శుక్రవారం సాయంత్రం అందజేశారు.

# తిరుమలకు సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ మిశ్రా



**తిరుమల,సెప్టెంబర్ 8ప్రభాతవార్త ప్రతినిధి:** వేంకటేశ్వరస్వామి దర్శనార్థం శుక్రవారం రాత్రి సుప్రీంకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్‌మిశ్రా కుటుంబంతో కలసి తిరుమలకు చేరుకున్నారు. పద్మావతి అతిథి గృహం వద్ద టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.



# స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

## - హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యామ్‌సుందర్

**తిరుమల,సెప్టెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దేశప్రజలు సంతోషంగా ఉండాలని, స్వామి వారి ఆశీస్సులు కలగాలని హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ శ్యామ్‌సుందర్ ఆకాంక్షించారు . శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్‌లో జస్టిస్ శ్యామ్‌సుందర్ కుటుంబసభ్యులు వెంకన్నను దర్శించుకున్నారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు.

# సాగర్‌లో నీటి నిల్వలు లేవు

## కుడికాల్వ ఆయకట్టు పరిధిలో వరిసాగు వద్దు

## - ఉమ్మడి గుంటూరు జడ్పీ సమావేశంలో మంత్రి అంబటి రాంబాబు



శుక్రవారం సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి అంబటి రాంబాబు, హాజరైన సభ్యులు

**గుంటూరు, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో పూర్తిస్థాయిలోపోస్టుల భర్తీతోపాటు, వైద్యపరికరాల ఏర్పాటు, మౌలిక సౌకర్యాలు కల్పించారని మంత్రి అంబాటిరాంబాబు అన్నారు. శుక్రవారం జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా అధ్యక్షతన ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలోమంత్రి మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గ్రామీణ ప్రాంత ప్రజలకు అవసరమైన వైద్యసేవలు అందించేలా జిల్లాస్థాయి వైద్యాధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పిహెచ్‌సిల్లో సుఖ ప్రసవాలు చేసేలా వైద్యులను, సిబ్బందిని మోటివేషన్ చేయాలన్నారు. హైరిస్క్ ఉన్న గర్భిణీలను సమీపంలోని ఏరియా వైద్యశాలకు , జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేయాలన్నారు.. ప్రసవాలు జరగని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను జిల్లాస్థాయి వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి క్షేత్రస్థాయిలోపరిశీలించి అక్కడ వైద్యసేవలు మెరుగుపర్చేందుకు సూచనలు చేయాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు స్థానిక ప్రజాప్రతినిధులను తప్పనిసరిగా ఆహ్వానించాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లోప్రోటోకాల్ పాటించని మండలస్థాయి అధికారులపై జిల్లాస్థాయి అధికారులుచర్యలు తీసుకోవాలన్నారు. గుంటూరు ఛానల్ పొడిగింపు, ఆధునీకరణకు సేకరించిన భూములకు నిధులు మంజూరయ్యేలా సిఎంను కోరటం జరుగుతుందన్నారు. వరికపూడిశిల ప్రాజెక్టుకు కేంద్ర అటవీశాఖ నుంచి అనుమతులు మంజూరైనందున పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. గత 122 సంవత్సరాల్లో లేనవిధంగా ఆగస్టు నెలలో వర్షపాతం తక్కువగా ఉండటం, విభిన్న వాతావరణ పరిస్థితులు , నాగార్జునసాగర్ జలావయంలో నీటి నిల్వలు లేకపోవటం వలన సాగర్‌కుడికాల్వ ఆయకట్టు పరిధలో వరిసాగు రాదని, ఆరుతడి పంటలు మాత్రమేవేసుకోవాలని ప్రజాప్రతినిధులు రైతులకు తెలియజేయాలన్నారు.. కృష్ణా పశ్చిమ డెల్టా కెనాల్‌లో పరిధిలో మాత్రం ఖరీఫ్ సీజన్‌లో వేసిన మొదటి పంటకు నీటిని అందించటం జరుగుతుందన్నారు. సాగునీటిని సద్వినియోగం చేసుకుంటూ రైతులకు నష్టాలు తగ్గించేందుకు నీటి యాజమాన్య పద్ధతలుపాటిస్తూ వారాబందీని అమలు చేయటం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో ఆశించిన స్థాయిలో వర్షాలుపడితే పుష్కలంగా సాగునీరుఅందించటం జరుగుతుందన్నారు. సమావేశంలో శాసన మండలి చీఫ్ విప్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, బాపట్ల జిల్లాకలెక్టర్ రంజిత్ బాషా, పల్నాడు జిల్లా సంయుక్త కలెక్టర్ శ్యాంబాబు, మండలిసభ్యులు కెఎస్ లక్ష్మణరావు, చంద్రగిరి ఏసురత్నం, ఎమ్మెల్యేలు కిలారి వెంకట రోశయ్య, గుంటూరుజిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి,గుంటూరు జడ్పీ సిఇఒ మోహానరావు, ఉమ్మడి గుంటూరు జిల్లాల జడ్పీటీసీలు, ఎంపిపిలు, జిల్లా అధికారులుపాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్ధే టిడిపి ధ్యేయం

## డ్వాక్రా సంఘాలను మొదట తీసుకువచ్చిన ఘనత టిడిపికే దక్కుతుంది : నారా చంద్రబాబు నాయుడు



కార్య క్రమంలో మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**బనగానపల్లెరూరల్,సెప్టెంబర్8,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమ ంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఒంగోలు,నెల్లూరు జిల్లాల పార్లమెంట్ కో ఆర్డినేటర్,బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి వారి సతీమణి,రాష్ట్రథాయ్ బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డిల అధ్య క్షతన శుక్రవారం పట్టణంలోని జీఎంఆర్ ఫంక్షన్‌హాల్ నందు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నారా చంద్రబాబు నాయుడు బనగానపల్లె నియోజకవర్గంలోని మహిళలతో ముఖాముఃః సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ముఖ్ యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ మహిళల సాధికారతనే టీడీపీ ప్రధాన ధ్యేయమని ఆయన అన్నారు.ఇందులో భాగంగానే ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు మహిళల ఆర్థికాభివృద్ధి మెరుగుపరచడం కోసం ఎన్నో పథకాలను తీసుకురావడం జరిగిందన్నారు.మహిళలు ఏ పనిచేయాలన్నా తమ భర్త పై,తండ్రి పై ఆధారపడకుండా వారే స్వయంగా సమకూర్చుకోవాలనే ఉద్దేశ్యంతో మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు.స్థానిక సంస్థల్లో మహిళలకు 9శాతం ఉన్న రిజర్వేషన్‌ను 33 శాతానికి పెంచడం జరిగిందన్నారు.అదే విధంగా మహిళలకు జిల్లాకు ఒక అకాడమిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అలాగే మహిళలు చదువుకునే చదువుల్లో,ఉద్యోగాల్లో 33శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందన్నారు.అలాగే ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశ్యంతో మొట్టమొదటిసారిగా డ్వాక్రా సంఘాలను తీసుకురావడం జరిగిందన్నారు.ఈ డ్వా క్రా సంఘాల వల్ల మహిళలకు వారి శక్తి ఏంటో తెలిసేలా చేయడం జరిగిందన్నారు.అదే విధంగా 1997వ సంవత్సరంలో బాలిక శిశుసంరక్షణ పథకం తీసుకువడం జరిగిందని ఈ పథకం ద్వారా ప్రతి బాలికకు రూ.5వేలు డిపాజిట్ చేయడం జరిగిందన్నారు.ఆ డిపాజిట్ సొమ్ము పెద్దయ్యాక వారి చదువులకు మరియు వివాహ కార్యక్రమాలకు తోడ్పడేదని తెలిపారు.అలాగే 7,8,9 తరగతులు చదివే బాలికలకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు.తన తల్లి కట్టెలపొయ్యితో వంటవార్పు చేస్తున్న సమయంలో కళ్లకు నీళ్లు వచ్చేవని దానిని అలాగే గుర్తుపెట్టుకుని తాను ముఖ్యమంత్రి అయ్యాక ప్రతి మహిళకు ఇలాంటి పరిస్థితి రాకూడదనే ఉద్దేశ్యంతో దీపం పథకం ద్వారా వంటగ్యాస్ సిలిండర్లను పరిచయం చేయడం జరిగిందని తెలిపారు.అలాగే గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లులేక ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి వ్యక్తిగత మరుగుదొడ్లకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని ఆయన తెలియజేశారు.అలాగే గర్భిణీ మహిళలకు సామూహిక శ్రీమంతం కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని వారికి పెళ్లికానుకలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు.అలాగే ఒకపూట తిని మరోపూట తినలేని నిరుపేదలను పరిగణనలోనికి తీసుకుని అన్నక్యాంటీన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.నిరుపేద గర్భిణీ స్త్రీలు ఆసుపత్రికి వెళ్లాలంటే అద్దెకు వాహనాలు తీసుకుని వెళ్లే పరిస్థితి ఉండేదని కాని టీడీపీ ప్రభుత్వం వచ్చాక వారి కోసం తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ పేరుతో వాహనాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు.వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తాను అధికారంలోకి వస్తే నవరత్నాలు పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తామని చెప్పి ఇప్పుడు అన్ని ధరలు పెంచి ప్రజలను ముఖ్యంగా మహిళలను కూడా మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తే మద్యాన్ని దశల వారిగా నిషేధిస్తామని చెప్పి ఇప్పుడు మద్యంషాపులను దశలవారిగా పెంచుకుంటూ పోతున్నారని,గతంలో ఉండే మద్యంకాకుండా ఇప్పుడు నాసిరకం మద్యాన్ని తీసుకువచ్చి దాన్ని గతంలో ఉండే ధర కంటే రెండు రెట్లు ఎక్కువగా అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నరన్నారు.ఈ మద్యం తాగి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు.అలాగే మద్యం పై వచ్చే ఆదాయాన్ని చూపి రూ.14వేల కోట్ల అప్పులు తీసుకువస్తున్నారని ఆయన అన్నారు.ఈ మద్యం అధిక ధర ఉండడంతో ప్రజలు గంజాయికి అలవాటు పడుతున్నరన్నారు.ఈ గంజాయి తాగి వారు మహిళల పై అత్యాచారయత్నాలకు పాల్పడుతున్నరని ఆయన ఆరోపించారు.అలాగే మహాశక్తి సూపర్‌సిక్స్‌లో మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు.కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రూపొందించిన మేనిఫెస్టోలో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు.తల్లివందనం పథకంలో భాగంగా ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతుంటే అంత మందికి ఒక్కొక్కరికి రూ.15వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు.18-59 సంవత్సరాలోపు ఉన్న మహిళలకు నెలకు రూ.1500ల చొప్పున సంవత్సరానికి రూ.18వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రతి మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు.ప్రతి ఇంటికి కుళాయి సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు.అలాగే దీపం పథకం ద్వారా ఉచితంగా మూడు లేక నాలుగు వంటగ్యాస్ సిలిండర్లు అందించడం జరుగుతుందన్నారు.

# వెంకన్న అభిషేకసేవలో క్రికెటర్ కోనభరత్



**తిరుమల,సెప్టెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని శుక్రవారం వేదపఠనం భారత క్రికెటర్ కోన శ్రీకరభరత్ దంపతులు పాల్గొన్నారు. ఎంతో పవిత్రమైన స్వామివారి అభిషేకసేవలో పాల్గొనడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వేకువ జామున ఆలయంలోనికి చేరుకుని ఆనంద నిలయంలోని సన్నిధిలో మూలవిరాట్టుకు జరిగే అభిషేకసేవలో స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు వేదాశీర్వచనం చేసి,స్వామివారి తీర్థప్రసాదాలు బహూకరించారు.

# వేడుకగా ఉట్లోత్సవం - మాడవీధుల్లో ఉట్టికొట్టిన గోవిందుడు



**తిరుమల,సెప్టెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీకృష్ణజన్మాష్టమి(గోకులాష్టమి)పర్వదినం మరుసటిరోజు శుక్రవారం కలియుగవైకుంఠం తిరుమలలో ఉట్లోత్సవం వేడుకగా జరిగింది. శుక్రవారం సాయంత్రం నిత్యకైంకర్యాలు పూర్తిచేసుకున్న శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి బంగారుతిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామి మరో తిరుచ్చిపై ఆలయం ముందుకు వేంచేపుచేశారు. ఇక్కడ ఆలయానికి ఎదురుగా ఉట్లు ఏర్పాటు చేయడంతో అక్కడకు చేరుకుని శాస్త్రోక్తంగా హథీరాంజీమహంతు, పెద్దజీయర్,చిన్నజీయర్ సమక్షంలో ఆలయ మర్యాదలతో పూజలు అందుకుని ఉట్టికొట్టారు. ఇక్కడ ప్రత్యేక నివేదనలు ,కర్పూర హారతులు అందుకున్నారు. భక్తులను కటాక్షిస్తూ ఆలయం ముందునుండి దక్షిణమాఢవీధి, పడమరమాఢవీధి, ఉత్తరమాఢవీధి, తూర్పుమాఢవీధుల్లో ఏర్పాటుచేసిన ఉట్లను పర్యవేక్షిస్తూ మలయప్ప, శ్రీకృష్ణస్వామి యువతతో ఉల్లాసంగా ఉట్లను కొట్టారు. ఈ వేడుకల్లో పెద్దజీయంగారు, చిన్నజీయంగారు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, ఆలయ అర్చకులు, తిరుమల స్థానికులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో స్వయంగా దాతలు వస్తేనే గదులు

## రెండు గదులపైన విరాళమిచ్చిన దాతలకు ప్రాధాన్యత

**తిరుమల,సెప్టెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చే దాతలైన భక్తులకు సాధారణంగా వసతి కల్పించడంతో బాటు దర్శన భాగ్యం తిరుమల తిరుపతి దేవస్థానం కల్పిస్తుంది. అయితే రానున్న వారంరోజుల్లో తిరుమలలో మొదలుకానున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 18నుంచి 26వతేదీ వరకు, తిరిగి అక్టోబర్ 15నుండి 24వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో మాత్రం దాతలకు గదుల కేటాయింపులో నిబంధనలు అమలుచేస్తున్నారు. కాటేజీ విరాళాల పథకానికి దాతలు రెండు కంటే ఎక్కువ గదులకు దాతలుగా ఉంటే అలాంటి వాళ్ళు దేవదేవుని బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిదిరోజులు స్వయంగా వస్తేనే గదులు కేటాయిస్తారు. ఈ రెండు బ్రహ్మోత్సవాల్లో ఆయా రోజుల్లో కాటేజీ దాతలు స్వయంగా వస్తేనే గదులు కేటాయించడం జరుగుతుందని టిటిడి అధికారులు తెలిపారు. దాతల సిఫార్సుపై ఎలాంటి గదులు కేటాయింను జరగదన్నారు. దాతలు "తిరుపతిబాలాజీ.ఎపి.జిఒవి.ఇన్"వెబ్‌సైట్ ద్వారా గదులను రిజర్వుచేసుకోవాలని సూచించారు. అయితే బ్రహ్మోత్సవాల్లో ఈనెలలో 22న గరుడసేవ సందర్భంగా 20వతేదీ నుండి 22వరకు మూడురోజులు దాతలకు కూడా ఎలాంటి గదులు కేటాయింపు ఉండదన్నారు. ఒక కాటేజీలో రెండు గదులు ఇచ్చిన దాతలు స్వయంగా వస్తే రెండు గదులను, ఒకే కాటేజీలో ఒకగదిని విరాళంగా ఇస్తే ఒక గదిని రెండురోజులపాటు కేటాయించడం జరుగుతుందని టిటిడి తెలిపింది.

# జిరాక్స్ రిజిస్ట్రేషన్ విధానం ఎవరికోసం?

## పాతపద్ధతిలోనే రిజిస్ట్రేషన్లు జరిగేలా చూడాలి

## టిడిపి జాతీయ అధికార ప్రతినిధి మొహమ్మద్ నజీర్ అహ్మద్



**అమరావతి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏళ్ల తరబడి సజావుగా సాగుతున్న రిజిస్ట్రేషన్ విధానం స్థానంలోతీసుకొచ్చిన జిరాక్స్ రిజిస్ట్రేషన్ విధానం ఎందుకోసం, ఎవరి కోసం ప్రవేశపెట్టారని తెదేపా జాతీయ అధికార ప్రతినిధి మొహమ్మద్ నజీర్ అహ్మద్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.. కేవలం కమీషన్ల కోసమే జగన్‌రెడ్డి ఈ విధానాన్ని తీసుకొచ్చారని విమర్శించారు..శుక్రవారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. 24 ఏళ్ల నుంచి రిజిస్ట్రేషన్ వ్యవహారాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా సేవలందిస్తున్న నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్‌ను ప్రభుత్వం ఎందుకు పక్కనపెట్టిందన్నారు. ఎలాంటి అనుభవం, డేలా రికవరీ సామర్థ్యం లేని క్రిటికల్ రివర్ ఇన్ఫర్మేషన్ ప్రై.సంస్థకు రిజిస్ట్రేషన్ల బాధ్యత అప్పగించటం ప్రజల ఆస్తులతో చెలగాటమాడటం కాదా? అని ప్రశ్నించారు.. ఎపి ప్రభుత్వం నూతన ప్రవేశపెట్టిన జిరాక్స్ రిజిస్ట్రేషన్ విధ్యానం లోపభూయిష్టంగా , సొమ్ము ఒకరిది సోకు ఒకరిది అన్నట్టుగా ఉందన్నారు.. కష్టపడి ఆస్తులు సంపాదించుకున్న సమాస్య ప్రజల్ని ఇబ్బందిపెట్టేలా పాలకుల ఆలోచనలు, విధానాలు ఉండటం బాధాకరమని అన్నారు. భారతదేశంలో ఏ ప్రభుత్వం అనుసరించని అనాలోచిత విధానాలను వైకాపా ప్రభుత్వం అనుసరిస్తోందన్నారు. గత 24 సంవత్సరాల నుంచి నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ రిజిస్ట్రేషన్ శాఖకుచెందిన సాంకేతిక అంశాలపై సమర్ధవంతంగా పనిచేస్తోందన్నారు.. ఎక్కడా, ఏ ఇబ్బంది లేకుండా , ఇన్నేళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది రిజిస్ట్రేషన్లు జరిగేలా ఆ సెంటర్ సమర్ధవంతంగా కార్యకలాపాలను నిర్వహించిందన్నారు.. అలాంటి సంస్థను పక్కనపెట్టి, ఎపి ప్రభుత్వం క్రిటికల్ రివర్‌ఇన్ఫర్మేషన్ అనే ప్రై.సంస్థకు రిజిస్ట్రేషన్ల తంతుని అప్పగించటం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు.అనుభవం లేని సంస్థకు అప్పగిస్తే, రికవరీ యాక్ట్ కింద సదరు సంస్థ డేటా రికవరీ చేసే అవకాశం ఉందా? అని ప్రశ్నించారు. దీనిపై ప్రభుత్వం ఎలాంటి పద్ధతిని అనురించబోతోందో స్పష్టం చేయాలన్నారు. జిరాక్స్ అధారిత రిజిస్ట్రేషన్ విధానంలో కార్డ్ ప్రైమ్ మాడ్యూల్-2 అనేపద్ధతి పెట్టారని, ఆన్‌లైన్‌లో ఇరువర్గాలు ఫలానా ప్రాపర్టీని తాము రిజిస్టర్ చేసుకుంటున ్నట్టు దరఖాస్తు చేయగానే, ఇంత రుసుం కట్టిన వెంటనే రిజిస్ట్రేషన్ అయిపోతుందని అంటున్నారని ,

గతంలో రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చిన క్రయ,విక్రయ దరఖాస్తులపై సంబంధిత కార్యాలయ రిజి స్ట్రార్ కూలంకుషంగా పరిశీలించి, ఆస్తులు, భూముల వివరాలను నిశితంగా గమనించి, ఎవరికి ఎలాంటి అభ్యంతరాలు లేవన్న తర్వాతే రిజిస్ట్రేషన్‌కు అనుమతించేవారని అన్నారు.క్రయ, విక్రయదారుల ఆధార్ కార్డులు, వేలిముద్రలు, ఫొటోలతో కూడిన పూర్తి సమాచారం సేకరించేవారని అన్నారు.



జీ 20 సదస్సులో పాల్గొన్న విద్యార్థినిలు

# ఆర్థిక శాస్త్ర విద్యార్థులకు జి 20 సదస్సు

**తిరుపతి (మహిళావర్సిటీ), సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయనశాఖ ఆర్థిక శాస్త్ర విద్యార్థులకు ఇండియాస్ జి 20 సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్ డాక్టర్ పి. నీరజ మాట్లాడుతూ ఇండియా యొక్క జీ 20 సదస్సు ప్రాముఖ్యతను గురించి తెలిపారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. మాధవి మాట్లాడుతూ ఉద్యోగ అవకాశాలు పొందడానికి సమకాలిన ఆర్థిక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. అదే విధంగా ఇండియా యొక్క జీ ట్వంటీ సదస్సు ప్రాముఖ్యతను వివరించారు. అదే విధంగా ఇండియా యొక్క జీ ట్వంటీ సదస్సు ప్రాముఖ్యతను వివరించారు. అదే విధంగా ఆర్థిక మార్కెట్, చేరిక, ప్రపంచ ఆర్థిక నిచ్చితి, అంతర్జాతీయ సంబంధాలు, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు గురించి వివరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. పద్మావతి మాట్లాడుతూ ఆర్థిక రంగంలో మహిళ సాధికారత, సమాన వేతనం, ఉన్నత చదువులను అధిరోహించడానికి ఎలా కృషి చేయాలని వివరించారు. మహిళలు అన్ని రంగాలలో చురుగ్గా పాల్గొన్నప్పుడే ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఆర్థిక శాస్త్ర విద్యార్థినులు, లా విద్యార్థులు గ్రీన్ డెవలప్మెంట్, ఇంక్లుజివ్ అండ్ రెజిలియంట్ గ్రోత్ టెక్నాలజికల్, ట్రాన్స్ఫర్మేషన్, సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్, ఉమెన్ డెవలప్మెంట్ అను పలు అంశాలపై సదస్సును, పోస్టర్స్ ప్రజెంటేషన్ విద్యార్థులుకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్థిక శాస్త్ర అధ్యాపకులు, రీసస్ స్కాలర్స్, ఆర్థిక శాస్త్ర విద్యార్థినులు, లా విద్యార్థులు పాల్గొన్నారు.

# 14న ఐదు వైద్యకళాశాలలు ప్రారంభించనున్న సిఎం జగన్

**విజయవాడ,సెప్టెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కొత్తగా ఈ విద్యా సంవత్సరం నుంచి ఐదు వైద్యకళాశాలలు ప్రారంభమవుతున్నాయి. ఏపీ వైద్యరంగ చరిత్రలో ఇది ఒక నూతన అధ్యయనం కానున్నది.వైద్యవిద్యకు సంబంధించి ప్రభుత్వపరంగా తగినన్ని కళాశాలలు లేనందున జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ నిర్మాణం చేస్తానని అధికారం చేపట్టిన వెంటనే ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రకటించారు.వీటిలో ఈ నెల 14వ తేదిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అయిదు నూతన వైద్యకళాశాలను ప్రారంభిస్తారు.వీటిలో ఈ విద్యా సంవత్సరం నుంచే తరగతులు ఆరంభమవుతాయి. విజయనగరం వైద్యకళాశాలను సీఎం జగన్ నేరుగా ప్రారంభిస్తారు. అక్కడ నుంచి రాజమండ్రి,ఏలూరు,మచిలీపట్టణం, నంద్యాల కళాశాలలను వర్చువల్‌గా ప్రారంభిస్తారు.రాష్ట్రంలో వైద్యవిద్య అభివృద్ధికి ప్రతి జిల్లాలో ఒక ప్రభుత్వ వైద్యకళాశాల ఉండేలా సీఎం జగన్ చేపట్టిన యజ ్ఞంలో భాగంగా ఒక్కో కళాశాలకు రూ.8480 కోట్లు వ్యయం చేస్తున్నారు.

మొత్తం 17 కొత్త వైద్యకళాశాలల్లో ఇప్పుడు వీటిలో ఈ విద్యాసంవత్సరం నుంచి ఆరంభమయ్యే అయిదు కళాశాలల్లో ఒక్కో కళాశాలలో 150 చొప్పున 750 ఎంబీబీఎస్ సీట్లల్లో అడ్మిషన్లు జరుగుతాయి.వచ్చే విద్యాసంవత్సరంలో మరో అయిదు వైద్యకళాశాలలు ప్రారంభమవుతాయి.

# జగజ్జనని చిట్‌ఫండ్స్ ఆస్తులు జప్తు : ఎపి సిఐడి

**విజయవాడ,సెప్టెంబర్7,ప్రభాతవార్తప్రతినిధి:**టీడీపీ ఏపీ విభాగం అధ్యక్షుడు అచ్చేన్న నాయుడు కుమార్తె ఎంఎల్‌ఏ ఆదిరెడ్డి భవాని కుటుంబానికి చెందిన జగజ్జననీ చిట్‌ఫండ్స్ ప్రైవేటు లిమిటెడ్‌కుచెందిన ఆస్తులను రాష్ట్ర ప్రభుత్వం జప్తు చేసింది.ఏపీ సీఐడీ విభాగం అధిపతి ఎన్.సంజయ్ విడుదల చేసిన ప్రకటనన అనుసరించి జగజ్జననీ చిట్‌ఫండ్స్ ప్రైవేటు లిమిటిడెట్‌కు చెందిన రూ9కోట్లు్ల విలువైన ఆస్తులను సిఐడీ సిఫారు ్సలను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం జప్తు చేసింది.సంస్థపై వచ్చిన ఫిర్యాదులపై విచారణ సీఐడీ నిర్వహించిందన్నారు.ఆయా అభియోగాలప స్పష్టమైన ఆధారాలు,సమాచారం లభించిందన్నారు.ఈ సంస్థపై సీఐడీ పరిధిలో కేసును నమోదు చేయడం జరిగిందన్నారు.తదనుగుణంగా ప్రభుత్వానికి నివేదికను ఇవ్వడమే కాకుండా ఆస్తుల సిఫార్సు ు చేయడం జరిగిందన్నారు. ఆ సంస్థ పేరిట ఉన్న స్థలాలు, వ్యవసాయ భూములు, ప్లాట్లుల తదితర ఆస్తులు జప్తు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఏపీ సీఐడీ విభాగం అధిపతిఎన్.సంజయ్ తెలిపారు, జగజ్జననీ చిట్‌ఫండ్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థపై నమోదైన కేసు దర్యాప్తు కొనసాగుతుందని వివరించారు.

# 12న కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం

## విఐపి బ్రేక్‌దర్శనాలు రద్దు -11న సిఫార్సులు తేవద్దు

**తిరుమల,సెప్టెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామికి జరగనున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు ముందు మంగళవారం 12వతేదీ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా జరగనుంది. ఈ సందర్భంగా 12వ తేదీ మంగళవారం విఐపి బ్రేక్ దర్శనాలు టిటిడి రద్దు చేసింది. విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి 11న సోమవారం సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. ప్రతి ఏడాది నాలుగుసార్లు కోయిల్ ఆళ్వారుతిరుమంజనం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సామాన్యభక్తులకు సర్వదర్శనం కూడా ఉదయం 11గంటలకు మొదలువుతుంది.

# శ్రీవారి సేవలో తమిళనాడుమంత్రి రామచంద్రన్



**తిరుమల,సెప్టెంబర్ 8ప్రభాతవార్తప్రతి నిధి:** శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్‌లో తమిళనాడు మంత్రి రామచంద్రన్ కుటుంబసభ్యులు వెంకన్నను దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# నేడు హిందూ సమైక్య గర్జన ర్యాలీ

**తిరుపతి (మహిళావర్సిటీ), సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** తమిళనాడు ముఖ్యమంత్రి కుమారుడు, ఆ రాష్ట్ర మంత్రి ఉదయనిధి స్టాలిన్ భారతీయ సనాతన ధర్మంని డెంగ్యూ, మలేరియా, కరోనాతో పోలుస్తూ సనాతన ధర్మాన్ని హేళన చేసినందుకు ఈ నెల 9వ తేది ఉదయం 9 గంటలకు శాంతియుతమైన హిందూ సమైక్య గర్జన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మహిళలు పేర్కొన్నారు. శుక్రవారం ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మహిళలు మాట్లాడుతూ ఉదయనిధి స్టాలిన్ చేసిన దుష్ట వ్యాఖ్యలు ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యాత్మిక పట్టణంలో నగర మహిళలు, ప్రముఖులు, విద్యార్థులు ఆధ్వర్యంలో తిరుపతి మహతి ఆడిటోరియం నుండి అలిపిరి వరకు సాగుతుందన్నారు.

ప్రజల చేత ఎన్నిక కాబడి ఒక రాష్ట్రానికి మంత్రి హోదాలో ఉంటూ ఉదయనిధి చేసిన వ్యాఖ్యాలు కుట్ర పూరితమన్నారు. ఇది అతను పాల్గొన్న సభలో కేవలం ఆవేశంలో చేసిన వ్యాఖ్యాలు కావు అని అతను ముందుగా వ్రాసి సిద్ధం చేసుకుని వచ్చిన ప్రతిని అక్కడ చదవడం పైన తాను క్రిష్టియన్ మతాన్ని అనుసరిస్తున్నానని దానికి గర్విస్తున్నా అని చెప్పడం కూడా మత భవిష్యత్తులో మత మార్పిడులు, మత కలహాలకు అనైక్యతకు దారి తీస్తుందన్నారు.

# రెండు కేసుల్లో 33 ఎర్రచందనం దుంగలు, రెండు కార్లు స్వాధీనం - ముగ్గురు స్మగ్లర్ల అరెస్టు



**తిరుపతి కార్పొరేషన్, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త** ండు కేసుల్లో ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేయగా, 33 ఎర్రచందనం దుంగలు, రెండు కార్లు టాస్క్‌ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ చెంచుబాబు ఆధ్వర్యంలో రిజర్వు పోలీసు ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన రెండు టీమ్‌లు గురువారం రాత్రి నుంచి కూంబింగ్ చేపట్టాయి. అలాగే ఆర్ఎస్ఐ లింగాధర్ టీమ్ తిరుమల చేరి, డౌన్ ఘాట్ రోడ్డులో తిరుపతి వైపు ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేస్తుండగా, శుక్రవారం ఉదయం తిరుపతి రూరల్ మండలం, టిఎన్ పాలెం సెక్షన్ వద్ద అలిపిరి ఫారెస్టు బీట్ పరిధిలో ఒక వాహనం నిలుపబడి ఉంది. అందులో దుంగలు ఎక్కిస్తుండగా, వారిని చుట్టుముట్టారు. వారిలో అన్నమయ్య జిల్లా కెవీ మండలంకు చెందిన ఎస్. ఫయాజ్ (23)ను పట్టుకోగలిగారు. మిగిలిన వారు చీకట్లో తప్పించుకున్నారు. అక్కడ ఇండిగో మాంజా కారు, 33 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. మరో సంఘటనలో ఆర్ఎస్ఐలు వినోద్ కుమార్, కె. సురేష్ బాబు రంగంపేట చేరి, అక్కడ నుంచి మంగళంపేట వైపు తనిఖీలు చేసుకుని వెళ్తుండగా, శుక్రవారం ఉదయం పనబాకం రేంజి, చంద్రగిరి సెక్షన్ భీమవరం ఫారెస్టు బీటు పరిధిలో కాలిబాట వద్దకు చేరుకోగా, అక్కడ మహీంద్ర స్కార్పియో నిలబడి ఉంది. కారులోని వ్యక్తులను విచారించగా, పొంతన లేని సమాధానాలు చెప్పారు. దీంతో అనుమానం వచ్చి కారులో తనిఖీ చేయగా అందులో రెండు పిడిలేని గొడ్డళ్లు కనిపించాయి. కారులోని వారిని తమిళనాడు తిరుపత్తూరు జిల్లా అంబూరు తాలుకాకు చెందిన రామరాజ్ నటరాజన్ (35), వానియంబాడి తాలూకాకు చెందిన మోహన్ వేల్ (24) లుగా గుర్తించి అరెస్టు చేశారు. విచారణలో వారి ఎర్రచందనం దుంగల కోసం వచ్చినట్లు అంగీకరించారు. ఈ రెండు కేసులను టాస్క్‌ఫోర్సు పోలీసు స్టేషన్‌లో నమోదు చేశారు. ఎస్ఐలు మోహన్ నాయక్, రఫీలు విచారిస్తున్నారు. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న సిబ్బందిని కర్నూలు రేంజి డీఐజీ సెంథిల్ కుమార్ అభినందించారు.

# శ్రీసిటీని సందర్శించిన స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులబృందం



శ్రీసిటీని సందర్శించిన స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులబృందం

**సత్యవేడు, సెప్టెంబర్ 08, ప్రభాతవార్త:** స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ సైన్స్, టెక్నాలజీ, మ్యాథమెటిక్స్ విభాగానికి చెందిన 20 మంది అధ్యాపకులు, విద్యార్థుల ప్రతినిధుల బృందం శుక్రువారం శ్రీసిటీని సందర్శించారు. ప్రొఫెసర్ మైకెల్ కోచెండర్‌ఫర్, పీహెచ్‌డి స్కాలర్ డైలాన్ మిచెల్ అస్మార్ నేతృత్వంలో విచ్చేసిన బృందానికి శ్రీసిటీ ఆపరేషన్స్ ప్రెసిడెంట్ సతీష్ కామత్ సాదర స్వాగతం పలికారు. ఈసందర్భంగా శ్రీసిటీ చైర్మేన్ శ్రీనిరాజు వర్చువల్‌మోడ్‌లో వీరితో మాట్లాడుతూ 1980లో స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంతో ఉన్న తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వర్క్, లివ్, లెర్న్, ప్లే సూత్రం ఆధారంగా సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా పచ్చదనం, పరిశుభ్రత, పారిశ్రామిక అనుకూల వాతావరణంలో శ్రీసిటీ ప్రగతి సాగుతోందని ఆయన పేర్కొన్నారు. భారతదేశంలో మొట్టమొదటి కార్బన్ న్యూట్రల్ పారిశ్రామిక వాడగా శ్రీసిటీ అవతరించాలన్నది తమ ఆకాంక్ష అన్నారు. శ్రీసిటీ ప్రాజెక్టు ఖచ్చితమైన ప్రణాళిక, ప్రపంచ శ్రేణి సదుపాయాలపట్ల స్టాన్‌ఫోర్డ్ సభ్యుల బృందం సంతృప్తి వ్యక్తం చేశారు. క్రియా అడ్మిషన్ విధానం, కోర్సు సమాచారం, శ్రీసిటీ పారిశ్రామిక, వ్యాపార వాతావరణంలో చదువుకోవడం వల్ల కలిగే విశిష్ట ప్రయోజనాలు మొదలైన పలు అంశాలు గురించి స్టాన్‌ఫోర్డ్ విద్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకోగా స్టాన్‌పోర్డ్ కోర్సులు వాటి కంటెంట్ గురించి క్రియా విద్యార్థులు అడిగితెలుసుకున్నారు.

# చంద్రబాబుపై రూ.118కోట్లు ఐటీ స్కామ్ ఆరోపణల్లో కీలక మలుపులు

## - విదేశాలకు వెళ్లిపోయిన కేసులో కీలక వ్యక్తులు మనోజ్‌వాసుదేవ్, పెండ్యాల శ్రీనివాసరావు

**విజయవాడ,సెప్టెంబర్8,ప్రభాతవార్త ప్రతినిధి:** విపక్షనేత చంద్రబాబుపై రూ.118కోట్లు ఐటీ స్కామ్ ఆరోపణల్లో కీలక మలుపులు చోటు చేసుకుంటున్నాయి. ఈ కేసుపై దృష్టి సారించిన ఏపీ సీఐడీ దర్యాప్తుకు సిద్ధపడింది. అయితే ఐటీ నోటీసులు సమాచారం తెలుసుకుని వాటిలో కీలకంగా ప్రస్తావించిన మనోజ్‌వాసుదేవ్ ఈ నెల5న దుబాయ్‌కి, చంద్రబాబు పీఏగా వ్యవహరించిన పెండ్యాల శ్రీనివాసరావు కుడా హైదారాబాద్‌లోని నివాసంలో లేరు. శ్రీనివాసరావు ఈ నెల6న అమెరికాకు వెళ్ళినట్లు సీఐడీ అధికారులు గుర్తించారు. టీడీపీ ప్రభుత్వ హాయంలో 2016 నుంచి 2019 మధ్యకాలంలో ఇన్‌ఫ్రా సంస్థల సబ్‌కాంట్రాక్టుల ద్వారా రూ.118కోట్లు ముడుపులు చేతులు మారినట్లు తీవ్ర ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో చంద్రబాబుకు ఐటీ నోటీసులు జారీ చేసింది. ఈ అంశం రాజకీయంగా సంచలనంగా మారింది. 2016లో చంద్రబాబు తన పీఏ శ్రీనివాస్ ద్వారా షాపూరి జ పల్లోంజి సంస్థ ప్రతినిధి మనోజ్ వాసుదేవ్ పార్థసాని సబ్ కాంట్రాక్టరుగా వ్యవహారంపై వచ్చిన ఆరోపణలపై ఐటీ శాఖ సమాచారం అందుకుంది, షాపూరి జ పల్లోంజి సంస్థ ప్రతినిధి మనోజ్ వాసుదేవ్ పార్థసాని ఇంట్లో తనిఖీలు చేపట్టింది. బోగస్ కాంట్రాక్టులు, వర్క్ ఆర్డర్లు ద్వారా ముడుపులు చేతులు మారినట్లు షాపూరి జ పల్లోంజి సంస్థ ప్రతినిధి మనోజ్ వాసుదేవ్ పార్థసాని అంగీకరించినట్లు ఐటీ శాఖకు వాంగ్మూలం ఇచినట్లు ఐటి శాఖ స ్పష్టం చేసినట్లు ఓ జాతీయ దిన పత్రిక కీలక కథనం ప్రచురించిందిజ. ఫోనిక్స్ ఇన్ఫ్రాం అండ్ పార్ అనే సంస్థకు సబ్ కాంట్రాక్టు ఇవ్వడం ద్వారా నగదు మళ్ళించారనే ఆరోపణలు వచ్చాయి, ఈ క్రమంలో ఐటీ నోటీసుల వ్యవహారంలో చంద్రబాబు స్పందించాలంటూ రాష్ట్ర మంత్రులు, అధికార పార్టీ ప్రజా ప్రతినిధు, పార్టీ నేతలపై పెద్ద ఎత్తున ధ్వజమెత్తున్నారు. ఐటీ నోటీసులపై చంద్రబాబు స్పష్టత ఇవ్వకున్నా, తనను రెండు, మూడు రోజుల్లో అరెస్ట్ చేస్తారంటూ వ్యాఖ్యలు సంచలనం సృష్టించారు.

ఈ క్రమంలో కీలక పరిణామం చోటు చేసుకున్నట్లు ఏపీ సీఐడీ అధికారులు వెల్లడించారు. ఐటీ నోటీసుల్లో కీలకంగా ప్రస్తావించిన మనోజ్‌వాసుదేవ్, పెండ్యాల శ్రీనివాసరావులు విదేశాలకు వెళ్ళి పోయినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ అంశం రాజకీయం కీలక చర్చనీయాంశంగా మారింది.

# వేడుకగా వరలక్ష్మీ వ్రతాలు

## - నలుగురు ఆహ్వానిత ట్రస్టు బోర్డు మెంబర్లు నియామకం

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 8, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం ఆర్జిత మరియు ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతములు నిర్వహించడమైనది. మహారాజ మండపం, 6వ అంతస్థులో నిర్వహించిన వరలక్ష్మి వ్రతముల్లో ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు నిర్వహించే ఆర్జిత సేవకు రూ.1500/లు రుసుము నిర్ణయించడమైనది. అనంతరం ఆర్జిత సేవ భక్తులను రూ.300/-లు దర్శనమునకు పంపబడతారు. ఆర్జిత సేవ ఉభయ దాతలకు 150 గ్రాముల కుంకుమ, శేషవస్త్రము-1, రవిక-1, పెద్ద లడ్డు-1, పూర్ణాలు-2, గాజులు-6, పులిహోర-200 గ్రాములు అందజేశారు. ఉదయం 9.30 నుండి 11.30 వరకు నిర్వహించే ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతానికి 500 మందికి ఉభయదాతల ప్రసాదంగా కుంకుమ 150 గ్రాములు, గాజులు-6, పూర్ణాలు-2 అందచేయబడ్డాయని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. - ఆహ్వానిత బోర్డు మెంబర్లు : ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆలయ 15 మంది ట్రస్టుబోర్డు సభ్యులతో పాటు 1.చెన్నా జనార్ధనరావు, 2.జక్కిరెడ్డి ప్రభాకరరెడ్డి, 3.కోసూరి వెంకటరాజు, 4.మర్నీడి రాఘవ రాగిణి అనే నలుగురు ప్రత్యేక ఆహ్వానిత బోర్డు సభ్యులను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేయడం జరిగినది. ఆ క్రమంలో జక్కిరెడ్డి ప్రభాకరరెడ్డి శుక్రవారం ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబను కలిసి ప్రత్యేక ఆహ్వానితులుగా చేరారు. - ఆలయంలో ప్రముఖులు : ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానమునకు విజయవాడ నగర కార్పోరేషన్ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ వారి కుటుంబ సభ్యులతోను ఆలయానికి రాగా వారిని ఆలయ మర్యాదలతో ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ ఆహ్వానించి, స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేసి ప్రసాదము శేషవస్త్రము అందచేశారు.



# దళిత, గిరిజన బిడ్డలకు సర్కారు అన్యాయం

● బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**చండూరు, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** దళిత బంధు పేరుతో దళితులను, గిరిజన బంధు పేరుతో గిరిజనులను మోసం చేసేందుకు కెసిఆర్ కుట్రపన్నారని ఆయన మాయలో పడి మరోసారి మోసపోవద్దని బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో దళిత గిరిజనులకు అన్ని విధాల అన్యాయం జరిగిందని బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటి చైర్మన్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ మండిపడ్డారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని సాయిరమ్య ఫంక్షన్ హాల్‌లో బిజెపి నియోజకవర్గం విస్తృత స్థాయి బూత్ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కెసిఆర్ మాటలకు చేతలకు పొంతన ఉండదని, ఎన్నికల వరకు బయట ఎన్నికల తరువాత ప్రగతి భవన్‌లో ఉంటూ ప్రజా సమస్యలు పట్టవని ఈటెల రాజేందర్ ఆరోపించారు. ఆడబిడ్డలను అమ్ముకున్న పేద లంబాడ కుటుంబాలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా గిరిజనులను మోసం చేసిన ఘనత కెసిఆర్‌కు దక్కిందని అన్నారు. హైదరాబాద్‌లోని నందనవనంలో ఉంటున్న చందంపేట మండలానికి చెందిన బాలకను నలుగురు చెరిపిన ఘటన, దేవరకొండ మండలానికి చెందిన మరో గిరిజన మహిళ లక్ష్మిని ఎల్బీనగర్‌లో కాపాడాల్సిన పోలీసులు బూట్లతో తన్ని ఒళ్లు కమిలేలా కొట్టిన ఘోర ఘటనలు కెసిఆర్ ప్రభుత్వంలో జరిగాయని విమర్శించారు గుడుంబా బంద్ చేసిన తండాల్లో గ్రామాల్లో కెసిఆర్ లిక్కర్ వచ్చిందని ఎద్దేవా చేశారు. కెసిఆర్ సారా సీసాలు అమ్మి ఆడబిడ్డల పుస్తెలు తెంచి సంపాదిస్తుంది 45వేల కోట్లని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకాలు కెసిఆర్ ఇస్తున్నా అంటున్నాడు ఎవరి సొమ్ము ఎవరికి ఇస్తున్నాడో ప్రజలు ఆలోచించాలన్నారు. నేనే వచ్చి కుర్చి వేసుకుని కూర్చుని ఎస్ఎల్బీసి సొరంగాన్ని పూర్తి చేస్తానని అన్న కెసిఆర్ ఎక్కడ పోయాడని ఈటెల ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కెసిఆర్ డబ్బులతో వస్తాడు, మన సొమ్మే తీసుకోండి, కెసిఆర్‌ను ఓడగొట్టండి అని ప్రజలకు పిలుపునిచ్చారు. త్వరలో జరగబోయే ఎన్నికలలో కౌరవుల పాత్ర పోషిస్తున్న బిఆర్ఎస్ పార్టీని మట్టికరిపించాల్సిన అవసరం ప్రజ లకు ఉందని అన్నారు. నరేంద్రమోడి ఆశీర్వాదంతో దేశంలో, తెలంగాణలో దేవరకొండలో బిజెపి పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. దళితులు, గిరిజనులు ప్రజలు కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే కెసిఆర్‌కు గుర్తువస్తారని అన్నారు. అసెంబ్లీ సమస్యలపై ప్రశ్నిస్తే స్పీకర్ మైక్ బంద్ చేస్తారని, కెసిఆర్ తన మాటలతో దాటేస్తారని మండిపడ్డారు.

ేసి ఎన్నికలకు రావాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీని పట్టించు కోవాల్సిన అవజనం ప్రజలకు లేదన్నారు. అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బిజెపి ఎస్టీ నియోజకవర్గాల చైర్మన్ గరికపాటి మోహన్‌రావు, కోఆర్డినేటర్లు చాడా సురేష్‌రెడ్డి. కుత్బుల్లాపూర్ మాజి ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, చింత సాంబమూర్తి, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, అశ్వద్ధామరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, రాష్ట్ర నాయకులు కేతావత్ లాలు నాయక్ , రవికుమార్, గార్లపాటి జితేందర్, కళ్యాణ్ నాయక్, అంకురి నరసింహా, గుండాల అంజయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరసింహారావు, రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ జాల్దా భాస్కర్, వివిద మండలాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో మంటలు చెలరేగి ట్రావెల్స్ బస్సు దగ్ధం

## డ్రైవర్ అప్రమత్తతతో తప్పిన పెనుప్రమాదం.. ప్రయాణికులు సురక్షితం



మిర్యాలగూడలో దగ్ధమైన ప్రైవేట్ టావెల్స్ బస్సు

**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** పట్టణంలోని హనుమాన్‌పేట ఫ్లైఓవర్ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రైవేట్ టావెల్స్ బస్ దగ్ధం కాగా, డ్రైవర్ అప్రమత్తతతో ప్రయాణికులు సు రక్షితంగా బయ టపడిన సంఘటన చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.

వేమూరి కావేరి ట్రావెల్స్‌కు చెందిన స్లీపర్‌కోచ్ బస్సు 26మంది ప్రయాణికులతో హైద్రాబాద్ నుండి నెల్లూరు వెళ్తుండగా మిర్యాలగూడ పట్టణ శివారులోని హనుమాన్‌పేట ప్లై ఓవర్ సమీపంలో ఒక్కసారిగా వెనక టైర్ పేలి పోవడంతో మంటలు చెలరేగాయి. అందరూ గాఢనిద్రలో ఉన్నప్పటికీ మంటలను గమనించిన డ్రైవర్ వెంటనే బస్సును నిలిపివేసి ప్రయాణికులను అప్రమత్తం చేసి సురక్షితంగా కిందికి దింపి వేయడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా వారు ఘటనా స్థలానికి చేరుకునేలోపే బస్సు పూర్తిగా దగ్ధమైపోయింది. మంటల పక్కనే ఉల్లిగడ్డల లోడుతో వెళ్తున్న లారీపై పడడంతో లారీ టర్పాలిన్ పట్టాకు మంటలు అంటుకున్నాయి. గమనించిన డ్రైవర్ లారీ టార్పాలిన్ పట్టాను తొలగించడంతో మరో ప్రమాదం తప్పిపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

ఈ సంఘటనపై డ్రైవర్ యాజమాన్యానికి సమాచారం అందజేయడంతో ప్రయాణికులను మరో బస్సులో సురక్షితంగా గమ్యస్థానానికి తరలించారు. డ్రైవర్ అప్రమత్తతతో పెనుప్రమాదం తప్పి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# పొలిటికల్ టెర్రరిస్ట్ కెసిఆర్‌కు గుణపాఠం చెప్పాలి

## శాసనసభ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పాలనలో తెలంగాణ అధోగతిపాలైందని ఆయన ఆర్థిక విధానాలతో రాష్ట్రాన్ని వినాశనం వైపు తీసుకెళుతున్నారని తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచారకమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ ఒక పత్రికా ప్రకటనలో ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన సంపన్న తెలంగాణ రాష్ట్రంను అప్పుల కుప్పగా మార్చిన పొలిటికల్ టెర్రరిస్టు కెసిఆర్, ముదనష్టపు బిఆర్ఎస్ పాలన అని వ ం ద. ్ ం య ్ ా షీ ( శాపనార్థాలు పెట్టారు. తెలంగాణ రాష్ట్రం ఐదు లక్షల కోట్ల రూపాయలు అప్పుల్లో మునిగిందని సాక్షాత్తు కాగ్ తెలిపిందని ఆయన పేర్కొన్నారు. రుణాలు, గ్యారంటీలు కలిసి రాష్ట్రాన్ని నిలువునా అప్పుల్లో ముంచేశాయి. తెచ్చిన అప్పులు ఏ కలుగులో ఉన్నాయో ఎవరి బొక్కసంలో భద్రంగా ఉన్నాయో ప్రజలంతా అర్థం చేసుకోవాల్సిన సమయం ఇదే అని ఆయన తెలిపారు. దేశమంతటా ఎన్నికల ఖర్చును భరిస్తాననే స్థాయికి కెసిఆర్ ఎదిగిండంటే ఈ అప్పులు ప్రగతి భవన్‌నేలమాళిగలో దాచిపెట్టడం కారణంగానే అంతగా అవినీతి సొమ్ముతో ధీమా ఆయనలో వచ్చిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినప్పటి నుంచి ప్రజలను తాగుడుకు కెసిఆర్ బానిస చేసిండని వారి రక్తమాంసాలను సైతం పీక్కుతిని 2లక్షల కోట్ల రూపాయలుగా మార్చు కున్నాడని అన్నారు. ఆసరా పింఛన్ల ద్వారా కెసిఆర్ విదిల్చింది కేవలం ముష్టి 68వేల కోట్ల రూపాయలు మాత్రమే, త ా ల ం గ ా ణ న ్ ం సస్యశ్యామలం చేసే ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును నిట్టనిలువునా చంపేసి కాళేశ్వరం పేరుతో మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల వంటి మూడు చెక్‌డ్యాంలు కట్టి లక్షల కోట్ల రూపాయలను కెసిఆర్ దోచేశాడు. కాళేశ్వరం నీళ్ళు అని చెబుతున్న కెసిఆర్ ఆప్రాజెక్టునుంచి నీరు తరలించేందుకు కుడి ఎడమల ఏవైనా కాలువలు నిర్మించారా డిస్టిబ్యూటరీ కెనాల్ ఏర్పాటుచేశారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పాలని ఆయన కోరారు.

# ఎన్నికల్లో ఐదువేల కోట్ల ఖర్చుకు కెసిఆర్ సిద్ధం!

● బిఆర్ఎస్‌తో కొట్లాడినోళ్లకు పదవులు ఇవ్వని బిజెపి: టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

● కాంగ్రెస్‌లో చేరిన బిజెపి నేత వినయ్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రజావ్యతిరేక విధానాలతో కొట్లాడినోళ్లకు బిజెపిలో పదవులు ఇవ్వడంలేదని బిజెపి బిఆర్ఎస్ ఒకరి కొకరు సహకరించుకుంటున్నాయని తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో ఐదువేల కోట్ల రూపాయలను ఖర్చు చేసేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ సిద్ధమయ్యారని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆర్మూర్ నియోజకవర్గ బిజెపి



నాయకుడు ప్రొద్దుటూరి వినయ్‌రెడ్డి శుక్రవారం గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వినయ్‌రెడ్డికి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ దోపిడీ ని బలపరుస్తున్నదని విమర్శించారు. బండిసంజయ్, కిషన్‌రెడ్డి, అరవింద్‌ను అడుగుతున్నా బిఆర్ఎస్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నా ఎందుకు చర్యలు తీసుకోవడంలేదు అని రేవంత్ నిలదీశారు. అర్వింద్ కూడా మోడి చెప్పింది చేయాలే కానీ ఆయన ఏంచేలేదు. కాంగ్రెస్ నాయకులపై ఇడి, సిబిఐ కేసులు పెట్టిన బిజెపి ప్రభుత్వం కెసిఆర్‌పై ఎందుకు పెట్టలేదు. కెసిఆర్ ఏమైనా సత్యహరిశ్చంద్రుడా? మహాత్ముడా? శాండ్ లాండ్ మైనింగ్ దందాలో బిఆర్ఎస్ నేతలు పీకల్లోతు కూరుకుపోయారు అని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలోని ప్రతి అరాచరికంకు బిఆర్ఎస్ కెసిఆర్ కారణం అని ఆయన నిందించారు. కెసిఆర్ రూ.లక్షల కోట్లు దోచుకొన్నారని రేవంత్ ఆరోపించారు. ఒక్కో ఎమ్మెల్యేకు రూ. 50 కోట్లు ఖర్చుపెట్టి గెలువాలని కెసిఆర్ భావిస్తున్నారు. రాష్ట్రం ఏడున్నర లక్షల కోట్ల అప్పులో కూరుకు పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పుట్టబోయే బిడ్డపై కూడా లక్షన్నర రూపాయల అప్పుభారం కెసిఆర్ మోపినాడు. ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఇడి అమీన్ వంటి నియంత అని ఆయన అభివర్ణించారు. ఆర్మూర్‌కు ఆయన చేసింది ఏమీలేదు. జీవన్‌రెడ్డి పనిపట్టండి ఆర్మూర్‌కు నేను వస్తా కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా వుంటా అని ఆయన భరోసా ఇచ్చారు. జమిలి ఎన్నికల పేరుతో బిజెపి బిఆర్ఎస్ కాంగ్రెస్ ను ఓడించాలని చూస్తున్నాయని ఇద్దరు కాదు వంద మంది ఒక్కసారి వచ్చినా కాంగ్రెస్‌ను ఏమీ చేయలేరు అని ధీమాను వ్యక్తం చేశారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళ్యాణమండంలో శనివారం కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులకు బ్లాక్ అధ్యక్షులకు శిక్షణకార్యక్రమాలు నిర్వహిస్తామని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లురవి ఒక ప్రకటనలో తెలిపారు. ఏఐసిసి ఇంచార్జిమానిక్‌రావ్‌ఠాక్రే, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నాయకుడు భట్టీవిక్రమార్క, ఎఐసిసి సినియర్ నాయకుడు కొప్పుల రాజు పాల్గొంటారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణా తరగతులలో అహింస, సత్యనిష్ఠ, గాంధీ తత్వం సమకాలీన రాజకీయ అంశాలపై మండల, బ్లాక్ నాయకులకు కాంగ్రెస్ సైద్ధాంతిక అంశాలపై తర్ఫీదు ఇస్తారు.

# రాఖీ లక్కీడ్రా విజేతలకు నగదు బహుమతులు

● ఆర్టీసికి రూ. 22కోట్ల 65లక్షలు ఆదాయం : ఎండి సజ్జనార్


**హైదరాబాద్ (గోషామహల్), సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** టిఎస్ఆర్‌టిసి మహిళా ప్రయాణికుల రాఖీ లక్కీడ్రా విజేతలకు 33 మందికి తెలంగాణ



లక్కీడ్రా విజేతల బహుమతులను అందచేసిన ఆర్‌టిసి ఎండి సజ్జనార్

ఆర్‌టిసి మేనేజింగ్ డైరెక్టర్ వి.సి.సజ్జనార్ 33మందికి నగదుతోపాటు పురస్కారాలను అందచేశారు. శుక్రవారం మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రాఖీ పండుగ లక్కీ డ్రా విజేతల సన్మానం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఖీ పండుగ సందర్భంగా మహిళల కోసం ఆగస్టు 30, 31 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా లక్కీ డ్రా ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. ప్రతి రీజియన్‌లో ప్రథమ బహుమతి 25వేలు, ద్వితీయ బహుమతి కింద 15వేలు, తృతీయ బహుమతి 10వేల రూపాయలను అంద చేసినట్లు వివరించారు. సుమారు 5లక్షల50వేల రూపాయలను అందచేశామన్నారు. రాఖీపండుగ లక్కీ డ్రాకు అనూహ్యస్పందన వచ్చిందన్నారు. దాదాపు 3లక్షల మంది మహిళా ప్రయాణికులు ఈలక్కీ డ్రాలో పాల్గొన్నారన్నారు. ఒక మంచి కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. విజేతలకు నగదు చేయడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. విజేతలలో గృహిణులు, ఉపాధ్యాయులు అధికంగా ఉన్నట్లు తెలిపారు. 10నుంచి45సంవత్సరాల వరకు ప్రయాణం చేస్తూ ఆర్టీసి బస్సుతో అనుబంధం కలిగి ఉండటం హర్షణీయమన్నారు. రాఖీపండుగ రికార్డుస్థాయిలో రూ. 22కోట్ల 65లక్షలు ఆదాయం సమకూరిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఒకరోజులో ఇంత మొత్తంలో ఆదాయం రాలేదన్నారు. పండుగకు ప్రయాణికులనుంచి మంచి విశేష స్పందన లభించందన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఆర్టీసి ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సివోవో డాక్టర్. వి. రవిందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, వెంకటేశ్వర్లు, సిటిఎం జీవనప్రసాద్, సిఇటి రాజశేఖర్, సిఎఫ్ఎం విజయపుష్పరంగారెడ్డి, సికిందరాబాద్, హైదరాబాద్ ఆర్ఎంలు శ్రీధర్, ఖుస్రోషాఖాన్, వరప్రసాద్‌లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## 'గద్దర్-2' ఆల్‌టైమ్ రికార్డుకు దగ్గరలో..



బాలీవుడ్ సీనియర్ నటుడు సన్నీడియోల్, ఉత్కర్ష్ శర్మ, అమీషా పటేల్ ప్రధాన పాత్రల్లో నటించిన తాజా మాస్ యాక్షన్ డ్రామా 'గద్దర్-2'. అనిల్ శర్మ గ్రాండ్‌గా తెరకెక్కించిన ఈ చిత్రం ఇటీవల ఆడియెన్స్ ముందుకు వచ్చి పెద్ద సక్సెస్‌ను అందుకుంది.. మిథూన్ సంగీతం అందించారు. ఈమూవీని జీస్టూడియోస్‌తో కలిసి అనిల్ శర్మ ప్రొడక్షన్స్, ఎంఎం మూవీస్‌తో కలిసి అనిల్ శర్మ స్వయంగా భారీ బడ్జెట్‌తో నిర్మించారు.. విషయం ఏంటంటే.. ఇప్పటికే ఈచిత్రం రూ.510 కోట్ల నెట్ కలెక్షన్స్‌ను రాబట్టింది.. మరో రూ.15 కోట్లు రాబడితే. ఈ మూవీ ఆల్‌టైం రికార్డు అందుకోనుందని మేకర్స్ పేర్కొన్నారు..

## 'రూల్స్ రంజన్' ట్రైలర్ రిలీజ్

టాలీవుడ్ యంగ్ టాలెం టెడ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా యంగ్ బ్యూటీ నేహాశెట్ట హీరో యిన్‌గా నటించిన చిత్రం 'రూల్స్ రంజన్'..దర్శకుడు రథినం కృష్ణ తెరకెక్కించారు. మొదటి నుంచి మంచి బజ్ ఉన్న ఈచిత్రం నుంచి మేకర్స్ లేటెస్టుగా సినిమా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్ ఫుల్ ఫన్ మోడ్‌లో ఉంది.. నటుడు వెన్నెల కిశోర్, కిరణ్ అబ్బవరం టైమింగ్‌లు సాలిడ్‌గా పేలా యి. కిరణ్ గత చిత్రాతో పోలిస్తే ఇది




కొంచెం సెటిల్డ్‌గా ఉన్నట్టు అన్పిస్తోంది. మాస్ ఎలిమెంట్స్ ను తగ్గించి కిరణ్ నుంచి ఫుల్ ఫన్‌తోఈసినిమాను మేకర్స్ ప్లాన్ చేసినట్టు ఈ ట్రైలర్ చూస్తే తెలుస్తోంది.. అలాగే హీరో యిన్ నేహాశెట్టి తన గ్లామ్‌తోపాటుగా కిరణ్ అబ్బవరంతో మంచి కెమిస్ట్రీ కూడ కనబర్చింది.. అమ్రీష్ ఇచ్చిన మ్యూజిక్ కూడ ఈసినిమాకు పర్ఫెక్ట్‌గా ఉందని తెలుస్తోంది.. ఇలా మొత్తానికి ఈ రూల్స్ రంజన్ ఈ సెప్టెంబర్ 28న ఫన్ ట్రీట్ ఇవ్వబోతోంది.. ఈచిత్రానికి స్టార్ లైట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాణం వహించింది. ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం సమర్పణలో ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నారు.

## సెన్సార్ పూర్తిచేసుకున్న 'మార్క్ ఆంటోనీ'


కోలీవుడ్ హీరోలు విశాల్, ఎస్‌జే సూర్య ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'మార్క్ అంటోనీ'.. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించారు. ఈచిత్రం తమిళ, తెలుగు భాష ల్లో సెప్టెంబర్ 15న థియేటర్లలో విడుదలకు రెడీ అయ్యాఇ.. తాజా సమాచారం ప్రకారం ఈచిత్రం సెన్సార్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. 150 నిముషాల రన్‌టైం కలిగియుందీ చిత్రం. ఎస్. వినోద్‌కుమార్ నిర్మిస్తున్న ఈసినిమాలో రీతూ



వర్మ హీరోయిన్‌గా నటిస్తోంది.. సునీల్, సెల్వరాఘవన్, రీతూ, అభినయ, కింగ్స్, ఎంజి మహేంద్రన్ తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. మార్క్ఆంటోనీ చిత్రానికి జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు ఈచిత్రం విడుదల కోసం ప్రేక్షకులు ఎంతగానో వెయిట్ చేస్తున్నారు.

## టీవీ ప్రీమియర్‌కు రెడీ

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం కెరీర్‌లోతొలిసారిగా రవికిరణ్ రచన, దర్శకత్వంలో తెరకెక్కిన 'రాజావారు రాణిగారు' ప్రశంసలు అందుకుంది.. 2019లో ఈచిత్రం థియేటర్లలో విడుదలైంది. నాలుగేళ్ల తర్వాత ఈచిత్రం బుల్లితెరపైకి రాబోతోంది.. వరల్డ్



టెలివిజన్ ప్రీమియర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. సెప్టెంబర్ 10న సాయంత్రం 6.30 గంటలకు ఈటీవిలో ప్రసారం కానుందని తెలిపారు. రహస్య గోరక్ హీరోయిన్‌గా నటించింది.. రాజ్‌కుమార్ కసిరెడ్డి, యజుర్వేద్ గుర్రం ఇతర కీలకపాత్రల్లో నటించారు.. ఎస్ఎల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రూపొందిన ఈచిత్రానికి జైక్రిష్ సంగీతం అందించారు.




## రికార్డు: 'శ్రీమంతుడు' 200 ఎం వ్యూస్

సూపర్‌స్టార్ మహేష్‌బాబు హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'శ్రీమంతుడు'.. 8 ఏళ్ల క్రితం 2015లో విడుదలై భారీ బ్లాక్‌బస్టర్ విజయం అందుకుంది.. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై కొరటాల శివ దర్శకత్వం వహించారు.. బాక్సాఫీసు వద్ద నాన్-బాహుబలి హిట్‌గా నిలిచింది. శ్రీమంతుడు ఇపుడుమరో అరుదైన ఘనత సాధించింది.యూట్యూబ్‌లో 200 ఎం ప్లస్ వ్యూస్ సాధించిన తొలి తెలుగు చిత్రంగా రికార్డు నమోదు చేసింది. యూట్యూబ్‌లో హయ్యస్ట్ వ్యూస్‌తోపాటు అత్యధికంగా ఇష్టపడిన తెలుగు చిత్రంగా నిలిచింది. ఈచిత్రం గ్రామ దత్తత నేపథ్యంలో అలరించింది... తండ్రి జన్మించిన గ్రామాన్ని దత్తత తీసుకున్న అదర్శవంతమైన యువ కుడి కథ . ఈసినిమా గ్రామాల ప్రాముఖ్యత, మానవీయ విలువలకు దర్పణంగా నిలి చింది.. మైత్రీ మూవీ మేకర్స్‌కు తొలి ప్రొడక్షన్ వెంచర్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఈచిత్రంలో శృతిహాసన్ హీరోయిన్‌గా నటించింది.. మైత్రీ మూవీ మేకర్స్ ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న మంచి సిని మాలతో టాలీవుడ్‌లో ప్రముఖ నిర్మాణ సంస్థగా ఉంది. ఈచిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు . ఈచిత్రం పలు అవార్డులను దక్కించుకున్న సంగతి విదితమే.

## గ్లామర్ ట్రీట్!



అందాల భామ మౌనీరాయ్.. మొదట హిందీ సీరియల్స్‌తో తన కెరీర్‌ను స్టార్ట్ చేసి అందరికీ పరిచయం అయ్యింది. 'నాగిని' సీరియల్‌లో ఆమె అందానికి అందరూ ఒకింత ఫిదా అయ్యారు. ఈక్రేజ్‌తో ఆమె సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది.. రణవీర్, ఆలియాభట్ నటించిన 'బ్రహ్మాస్త్ర' మొదటి భాగంలో ఏకంగా విలన్‌గా మెప్పించింది.. అందమైన విలన్‌ను చూసి అభిమానులు దాసోహ మన్నారు. ఈ మూవీ తో ఉత్తరాది ప్రేక్షకులకు మాత్రమే దక్షిణాదిన కూడ అభిమానులను సంపాదించుకుంది. ఇదిలా ఉంటే, అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ అనే సంగతి తెలిసిందే.. ఎప్పటికపుడు సోషల్ మీడియాలో లేటెస్ట్ ఫొటోలను షేర్ చేస్తూ వస్తోంది... తాజాగా బ్లాక్ కలర్ డ్రెస్ లో తళుక్కున మెరిసింది. ఈ ఫొటోలు ఇపుడు వైరల్ అవుతున్నాయి.

## 'నేనే సరోజ' ఉరఫ్ కారంచాయ్

గర్ల్స్ సేవ్ గర్ల్స్ కాన్సెప్ట్ ఆధారంగా రచయిత డాక్టర్ సదానంద్ శారద ఎస్-3 క్రియేషన్స్ పతాకంపై శ్రీమాన్ గుమ్మడవెల్లి దర్శకత్వంలో నిర్మించిన చిత్రం నేనే సరోజ ఉరఫ్ కారం చాయ్.. శాన్వి మేఘన, కౌశిక్‌బాబు, జంటగా నటించారు. ఈచిత్రం టీజర్‌ను ఎమ్మెల్యే ముఠా



గోపాల్ లాంచ్ చేశారు.. కార్యక్రమంలో రచయిత, నిర్మాత డాక్టర్ సందానంద్ శారద, దర్శకుడు శ్రీమాన్ గుమ్మడవెల్లి, సంగీత దర్శకుడు రమేష్ ముక్కెర తదితరులు పాల్గొన్నారు. మేకర్స్ మాట్లాడుతూ, కుటుంబ సమేతంగా చూసే చిత్రమన్నారు.. శాన్వి మేఘన వీరోచిత పోరాటాలు ప్రత్యేకంగాఉంటాయన్నారు. సెన్సార్ పూర్తయిందని యు సర్టిఫికెట్ అందుకుందన్నారు.

## కోలీవుడ్ నటుడు, దర్శకుడు మారిముత్తు ఆకస్మిక మృతి



కోలీవుడ్ ప్రముఖ నటుడు, ప్రముఖ దర్శ కుడు జి.మారిముత్తు (57) ఆకస్మికంగా మృతి చెం దారు.. గుండెపోటుతో ఆయన మృతిచెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.. దర్శకుడిగా, నటుడిగా కోలీవుడ్‌లో ముత్తు తన దైన ముద్ర వేసుకున్నారు. దాదాపు 100 చిత్రాల్లో నటించారు.. రీసెంట్‌గా సూపర్‌స్టార్ రజనీకాంత్ మూవీ 'జైలర్'లో ముత్తు కీలక పాత్రలో నటించారు.మారి ముత్తుకు సినిమాల్లో రావటానికి చాలా కష్టపడ్డారు.. ఆయనకు చిన్న తనం నుంచి సినిమాల్లో నటించాలనే కోరిక ఉండేది. ఇంట్లోవాళ్లు అంగీకరించక పోయినా చెప్పకుండా వచ్చి ఇండస్ట్రీలో స్థానాన్ని పదిలపర్చు కున్నారు. చిన్న చిన్న పాత్రలతో కెరీర్ స్టార్ట్‌చేశారు.. ఆ తర్వాత డైరెక్టర్‌గా కూడ రాణించారు. పలు సినిమాలకు దర్శకత్వం వహిం చారు. మణిరత్నం, వసంత్, ఎస్‌జే సూర్య వంటి దిగ్గజ దర్శకుల వద్ద పనిచేశారు.. 'కన్నుమ్ కన్నుమ్' సినిమాతో దర్శకుడిగా పరిచయం అయ్యారు. మారి ముత్తు మృతిపట్ల ఇండస్ట్రీలో విషాదం నెలకొంది.. పలువురు సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు.

## 'స్కంద' సెన్సార్ కంప్లీట్

రామ్ పోతినేని తాజా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'స్కంద'.. ఈచిత్రంపై అభిమానులతోపాటు ఆడియెన్స్‌లో మొదటి నుంచి భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. బోయపాటి శ్రీను భారీస్థాయిలో తెరకెక్కిస్తున్న ఈచిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటించింది.. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ప్రచార చిత్రాలు ఆడియెన్స్‌ను ఆకట్టుకుని మూవీపై హైప్ మరింత పెంచేశాయి. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ పతాకంపై శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నాయి... ఈచిత్రం



సెప్టెంబర్ 28న పలు భాషల ఆడియెన్స్ ముందుకు రానుంది.. తాజాగా స్కంద చిత్రం సెన్సార్ పూర్తిచేసుకుని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. తొలిసారిగా స్కంద మూవీతో పాన్‌ఇండియా స్థాయిలో రామ్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.


**ట్రైలర్‌కు 50 మిలియన్ వ్యూస్:**

రామ్ నటించిన స్కంద మూవీకి సంబంధించిన ట్రైలర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది.. ట్రైలర్ ప్రస్తుతం యూట్యూబ్‌లో50 మిలియన్ వ్యూస్‌తో ట్రెండింగ్‌లో దూసుకుపోతోంది..

## క్రిష్‌చే 'ద్రోహి' ఫస్ట్‌లుక్ లాంచ్

సందీప్ కుమార్ బొడ్డపాటి, దీప్తి వర్మ జంటగా గుడ్ ఫెల్లోస్ మీడియా ప్రొడక్షన్స్, సఫైరస్ మీడియా, వెడ్‌నెస్‌డే ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం ద్రోహి. క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది.. విజయ్ పెందుర్తి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకాంత్‌రెడ్డి, విజయ్ పెందుర్తి, రాజశేఖర్.ఆర్ నిర్మాతలు.. ఈచిత్రాన్ని ఈనెలలోనే విడుదల చేయటానికి





సన్నాహాలు చేస్తున్నారు. ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను ప్రముఖ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి విడుదల చేశారు. క్రిష్ మాట్లాడుతూ, సినిమాకు సంబం ధించిన లుక్స్, గ్లింప్స్ చూశానని, చాలా ప్రామిసింగ్‌గా ఉన్నాయన్నారు.. చక్కని తారాగణం ఈ రంగంలో నిలదొక్కుకోవాలని ఆశిస్తు న్నానని అన్నారు. దర్శక నిర్మాతలు మాట్లాడుతూ, ఇదే నెలలో సినిమాను విడుదల చేస్తామన్నారు.

## రామలక్ష్మణ్‌లచే ఆధ్యాత్మిక గురుసమ్మేళనం



బ్రహ్మర్షి పితామహ పత్రీజీ దివ్యస్ఫూర్తితో వసుదైక ఫౌండేషన్ వార్షికోత్సవం సందర్భంగా ధ్యానయోగం రామలక్ష్మణ్‌ల ఆధ్యాత్మిక గురుసమ్మేళనం వైభవంగా జరిగింది. ప్రముఖ ఆధ్యా త్మిక గురువులు సదానంద గిరి గురూజీ, ప్రభాకర్ గురూజీ, బోలేనాథ్ గురూజీ, లక్షణానంద గురూజీ, భిక్షమయ్య గురూజీ, సూర్య నారాయణ గురూజీ పాల్గొని దివ్య ప్రవచనం చేశారు.. చిత్ర పరిశ్రమకు చెందిన రచయిత,నటుడు, దర్శకుడు తనికెళ్ల భరణి, నటుడు రాజారవీంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆధ్యాత్మిక గురువులు, ఆధ్యాత్మిక ప్రముఖుల రామ్‌లక్ష్మణ్‌లు ఘనం గా సత్కరించారు. పరిణితీ పత్రిజీ, విజయ్‌భాస్కర్‌రెడ్డి, మారం శివప్రసాద్, విక్రమాదిత్య, రాంబాబు, వసుదైక ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## 'కోటబొమ్మాళి పిఎస్' సాంగ్ రిలీజ్ డేట్

గీతా ఆర్ట్స్2 సంస్థ, జీఏ2 పిక్చర్స్ బ్యానర్ ద్వారా హిట్ సినిమాలు నిర్మించగా, కొన్ని అన్ని భాషల్లో సినిమాలను కూడ తెలుగులో రిలీజ్ చేసి సక్సెస్ అందుకున్నారు. తాజాగా మల యాళ సూపర్‌హిట్ మూవీ నాయా ట్టు కి రీమేక్‌గా కోట బొమ్మాళి పిఎస్ పేరుతో తెలుగులో విడుదల చేస్తున్నారు.. ఈసినిమాకు నిర్మాత లుగా బన్నీవాస్, విద్యా కొప్పినీడి వ్యవహరిస్తున్నారు... శ్రీకాం



త్ మేక ప్రధాన పాత్రలో నటిస్తునాననరు. ఈసినిమాలో వరలక్ష్మిశరత్‌కుమార్ ప్రత్యేక పాత్రలో నటిసు_న్నారు. రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ కీలకపాత్రలు పోషిస్తున్నారు.. ఇప్ప టికే విడుదలైన మోషన్ పోస్టర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెం చింది.. ఈచిత్రం నుంచి మాస్సీ శ్రీకా కుళం ఫోక్లోర్ ఫస్ట్ సింగిల్‌ను ఈనెల 11న విడుదల అవుతుందని ప్రకటించారు. ఇంట్రెస్టింగ్ పోస్టర్‌తో అప్‌డేట్ ఇచ్చారు.. తేజ మార్ని ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.



# శనగపిండితో ఆరోగ్య ప్రయోజనాలు..

- శనగపిండిలో గ్లూటెన్ ఉండదు కాబట్టి చాలారకాల అలర్జీలను కలిగించదు.
- శనగల గ్లైసిమిక్ విలువ తక్కువ. కాబట్టి శనగపిండి వల్ల అంత త్వరగా బరువు పెరగదు. స్థూలకాయం కూడా త్వరగా రాదు.
- శనపిండిలో తక్కువ గ్లైసీమిక్ విలువ కారణంగా డయాబెటిస్ రోగులకు ఇదెంతో మంచిది. అందుకే డయాబెటిస్ ఉన్నవారు గోధుమ కంటే దీనితో చేసిన పరోఠాలూ, రోటీలు తీసుకోవడం మేలు.
- శనగల్లో నీటిలో కరిగే పీచు ఉండటం వల్ల శనగపిండి వాడేవారి గుండె ఆరోగ్యం దీర్ఘకాలం పాటు బాగుంటుంది. శనగపిండి రక్తపోటును కూడా అదుపులో ఉంచుతుంది.
- రక్తహీనతను నివారిస్తుంది. దెర్మటైటిస్ హెర్పిటోఫార్మిస్, కొన్ని రకాల ఆటోఇమ్యూన్‌వ్యాధులు, స్క్లెరోసిస్, ఆటిజమ్, ఏడిహెచ్‌డీ వంటి వాటిని నివారిస్తుంది.
- శనగపిండిలో గ్రోత్ హార్మోన్స్ ఎక్కువ. అందుకే ఎదిగే పిల్లలకు దీనితో తయారు చేసిన పదార్థాలు పెట్టడం మంచిది. ఇందులోని ఫాస్ఫరస్ వల్ల ఎదిగే పిల్లల ఎముకలు బాగా గట్టిపడతాయి.
- ఇందులో ఫోలేట్ ఎక్కువగా ఉండటం వల్ల కాబోయే తల్లులు, ప్రెగ్నెన్సీ ప్లాన్ చేసుకున్న మహిళలూ దీని వాడటం మేలు. ఇది ఎర్రరక్తకణాలనూ పెంపొందిస్తుంది.

**ఈ జాగ్రత్త పాటించాలి మరి...**

శనగపిండి కాస్త కడుపు ఉబ్బరం కలిగిస్తుంది. అందుకే మల్టీ బ్రెయిన్స్ ఆటాతో కలిపి తీసుకుంటే ఈ పొట్ట ఉబ్బరం వంటివి తగ్గుతాయి. శనపిండిలో ఉండే ఈ ఒక్క ప్రతికూల అంశం కారణంగా దానితో కలిగే అనేక ప్రయోజనాలను వదులుకోవడం సరికాదు. ❑

# చెత్తను బంగారంగా మార్చడమే..

**అసలు పేరు వాణీమూర్తి.. అభిమానులంతా 'వామ్ రాణీ' అని ఇష్టంగా పిలుచుకుంటారు. అంటే పురుగుల రాణీ అని అదేం పేరు అనుకుంటున్నారా? 60 ఏళ్ల వయసులో ఇన్‌స్టాగ్రామ్‌లో మూడులక్షల మంది అభి మానులని సంపాదించుకున్న ఈమె ప్రత్యే కత.. చెత్తను బంగారంగా మార్చడమే. మీరూ ఆ బంగారం గురించి తెలుసుకోవాలంటే వాణీమూర్తి చెబుతున్న 'చెత్త' పాఠాల గురించి చదివేయాల్సిందే?**



చారులోకి రెండు టొమాటోలు కావాలన్నా.. తాలింపులోకి గుప్పెడు కరివేపాకు అవసరమున్నా ఫ్రిజ్ తెరవడమో, రైతు బజారుకి పరుగు పెట్టడమో చేయరామె. చక్కగా మిద్దెపైకి వెళ్లి కావాల్సిన కాయగూరలు తెచ్చుకుని తాజాగా వండుకుంటారు. రసాయనాలు చల్లకుండా సేంద్రియ ఎరువులతో పెరిగిన మిద్దెపంట ఏమో. వంట ఘుమఘుమలు రెండిళ్ల అవతలికి రావాల్సిందే! అదేమంత గొప్ప.. మాకు మిద్దె పంటలున్నాయి అంటారా? నిజమే కానీ.. వాణీమూర్తి ఈ సేంద్రియ సంగతులని సామాజిక మాధ్యమాల ద్వారా దేశవ్యాప్తంగా యువతకి చేరుస్తున్నారు. అందుకే ఆమె ఇన్‌స్టా అభిమానుల్లో 70 శాతం మంది 30 ఏళ్లలోపు యువతే. అర్బన్ ఫార్మర్ కంపోస్టింగ్ గురు, ఛేంజ్‌మేకర్, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా తెలిసిన వాణీ మూర్తి బెంగళూరులో నివాసం ఉంటారు. మల్లేశ్వరంలోని ఆమె ఇల్లు మిద్దె పంటలకేకాదు. పురుగు, పుట్రా అన్నింటికీ ఆవాసమే. ఆ తోటకి రక్షణగా కంచెలుగానీ, నెట్‌గానీ ఉండవు. మాది ఉమ్మడి కుటుంబం ఆ బాధ్యతలతో క్షణం తీరిక లేకుండా సగం జీవితం గడిపేశా. నలభై ఏళ్ల తర్వాతే నాకు కాస్త తీరిక చిక్కింది. అప్పుడే ప్రముఖ గైనకాలజిస్ట్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిపుణురాలు మీనాక్షీభరత్ పరిచయమయ్యారు. ఆమె ప్రభావం నాపై పడింది. ఆ స్ఫూర్తితో రసాయన, ప్లాస్టిక్ రహిత ప్రపంచంవైపు కొత్తగా అడుగులు వేయడం ప్రారంభించా. మా పెరట్లో పండే కూరగాయలు, పండ్లు తినడానికి..కోతులు, కాకులు, రకరకాల పక్షులూ వస్తుంటాయి. వాటిని నేను ఎదిరించను అదిలించను. అవి తింటే నాకే నష్టం లేదు. ఇక మొక్కలకి పట్టే పురుగులంటారా! మా పిల్లలు ఎలానూ పెద్దవాళ్లయ్యారు. ప్రస్తుతం ఈ పురుగులతోనే కాలం గడుపుతున్నా. మీరు కుక్కలూ, పిల్లుల్ని పెంచుకున్నట్టుగా నేను వాన పాముల్ని, పురుగుల్నీ పెంచుకుంటూ. అవే బంగారం లాంటి ఎరువుని ఇస్తాయి. అని నవ్వుతూ అంటారు వాణి. చెత్తతో సులభంగా ఎరువుని తయారు చేసుకునే నైపుణ్యాలకి, ర్యాప్ పాటలని జోడించి ఆసక్తికరమైన రీల్స్ ద్వారా వివరిస్తారు. ఇలా దేశవ్యాప్తంగా ఉన్న యువతకి తన సేంద్రియ పాఠాలని తేలిగ్గా చేరువ చెయ్యగలుగుతున్నారామె.

**అందుకే పురుగులు రాణి..** మన దేశంలో ప్రతి రోజూ 42 మిలియన్ టన్నుల చెత్త వృథా అవుతోంది. ఇందులో 90 శాతాన్ని ఎరువుగా మార్చుకోవచ్చు. ఆకలి చావుల్లేకుండా చేయగలిగే సంజీవని ఈ ఎరువు. వంటింటి వ్యర్థాలను డీకంపోజ్ చేయగలిగే నైపుణ్యాలు తెలిసి ఉంటే ఇంట్లోనే బంగారంలాంటి ఎరువుని తయారుచేసుకోవచ్చు. అంటారు వాణి. వానపాముల సాయంతో చేసే వర్మీ కంపోస్ట్. జపనీస్ పద్ధతిలో చేసే బొకాషీ, ఎరోబిక్ కంపోస్ట్ విధానాలని వీడియోల ద్వారా నేర్పిస్తున్నారు. సాలిడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్ రౌండ్ టేబుల్ సంస్థని స్థాపించి పద్నాలుగేళ్లుగా వర్క్‌షాపులు నిర్వహిస్తూ వేలమందికి కంపోస్టింగ్ విధానాలపై అవగాహన తీసుకొచ్చారు. ఓసారి మాకు దగ్గర్లోని మావల్లిపుర ల్యాండ్ ఫిల్లింగ్‌ని చేశా. పెద్ద కొండల ఉంది కనీసం మా ఇంటి చెత్తనయినా వేరుచేసి ఎరువుగా మార్చాలి. ఆ కంతలో మా ఇంటి చెత్త చేరకూడదు. అనుకున్నా. అలా ప్రారంభమైంది కంపోస్టింగ్‌పై ఆసక్తి తర్వాత.. స్నేహితులతో కలిసి 'ఉయ్ కేర్ ఫర్ మల్లేశ్వరం' ప్రారంభమైది కంపోస్టింగ్‌పై ఆసక్తి తర్వాత.. స్నేహతులతో కలిసి 'ఉయ్ కేర్ ఫర్ మల్లేశ్వరం' ప్రారంభించి అందరి ఇళ్లలో కంపోస్టింగ్‌ని ప్రోత్సహించా. అలా నాకు తోడుగా వందలమంది ఈ బాటపట్టారు. తర్వాత బెంగళూరు, హైదరాబాద్ వంటి నగరాల్లోనూ సత్యాగ్రహ పేరుతోఎ కంపోస్టింగ్‌న ప్రోత్సహిస్తున్నాం. ప్లాస్టిక్ రహిత పెళ్లిళ్లు, వేడుకల్లో స్టీల్ పళ్లాలు. గ్లాసులని వాడటం కూడా అజెండాలో లక్ష్యాలే' అనే వాణి టెడెక్స్ స్పీకర్‌గానూ లక్షలమందిని ప్రభావితం చేస్తున్నారు. ఈ కృషికే డిస్నీ హాట్‌స్టాటర్, నేషనల్ జియోగ్రఫిక్ ఛానెళుల.. వన్ ఫర్ ఛేంజ్ పేరుతో ఆమె పై ఆసక్తి కరమైన లఘు చిత్రాన్ని నిర్మంచాయి. ❑

# బ్లవుజులకి మయూర సొగసులు..




శ్రావణమాస వస్త్రాలు, పండుగలు , వేడుకల్లో ఆడపడుచుల పట్టుచీరల సందడి మొదలయిపోతుంది. అలాగని చీర అందంగా ఉంటే సరిపోదు వాటిపైకి ధరించే బ్లవుజులూ అంతే ఆకర్షణీయంగా ఉండానలుకుంటోంది ఈతరం. వీరిని మెప్పించేందుకే సిల్కు దారాలతో సింగారించుకున్న నెమళ్లు రవికలపై అందంగా అమరిపోతున్నాయి. ఈ బ్లవుజుల్ని శుభకార్యాల వేళ ధరిస్తే మగువ మయూరంలా మెరిసిపోవడం ఖాయం. మీరూ ఓ సారి చూసి ప్రయత్నించండి..





















**చెలి చిట్కా**

గదిలో తేమ, పెయింగ్ వాసనలు పోవాలంటే అరగంట పాటు కొవ్వొత్తిని వెలిగించాలి. ❑

# పిల్లల్లో చర్మ వ్యాధులు-3

ఆరోగ్య భాగ్యం



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**బాక్టీరియల్ ఇన్ఫెక్షన్స్ వల్ల వచ్చే చర్మ వ్యాధులు :**

**స్కార్‌లెట్ ఫీవర్:** గ్రూప్ ఎ స్ట్రెప్టోకాకస్ ఇన్ఫెక్షన్ వల్ల స్ట్రెప్‌త్రోట్, స్కార్‌లెట్ ఫీవర్ 2-8 సంవత్సరాల పిల్లల్లో వస్తుంది. జ్వరం, గొంతునొప్పి, తలనొప్పి వచ్చి ఛాతీ, మెడపై ఎర్రటి రాష్ వచ్చి శరీరమంతటా వ్యాప్తిస్తుంది. రాష్ గరుకుగాసాండ్ పేపర్‌లాగా ఉంటుంది. ఇది సన్ బర్న్ లాగా ఉండే అంటువ్యాధి.

**ఇంపెటెగో:** గ్రూప్ ఎ స్ట్రెప్టో, స్టఫలోకాకస్ వల్ల అపరిశుభ్రత వల్ల 2-5 పిల్లల్లో కన్పించే అంటువ్యాధి, రాష్, నీటి పొక్కులు వచ్చి పక్కులు కడతాయి. ముక్కు నోరు, గడ్డం పై వచ్చే ఇంపెటెగో వల్ల ఇరిటేషన్ ఉంటుంది.

**ఫంగల్ ఇన్ఫెక్షన్స్ వల్ల వచ్చే చర్మవ్యాధులు:**

**తామర :** ఎర్రటి, గుండ్రటి పాచెస్ గరుకుగా ఉండే అంచులతో శరీరంపై ఎక్కడైనా రావచ్చు. ఇవి దురద, నొప్పిగా ఉండి కొద్దిగా ఉబ్బివాపుతో 4-10 సంవత్సరాల పిల్లల్లో కన్పించే అంటువ్యాధి.

**టీనియా ఇన్ఫెక్షన్ :** కాండిడయాసిస్ వల్ల తల, కాళ్ళు గోళ్లు, గజ్జలపై 6-15 సంవత్సరాల పిల్లల్లో కన్పించే అంటువ్యాధి.

**గజ్జి:** చిన్న ఎర్రటిగుల్లలు గుంపులుగా చర్మం ముడతలున్న వ్రేళ్ళు కాళ్ళ సంధులు, అరికాళ్ళు, చేతులపై మైట్స్ వల్ల వచ్చే అంటువ్యాధి దురదకి గోక్కోవడం వల్ల శరీర మంతటా వ్యాపించి ఒకరి నుంచి మరొకరి వ్యాపిస్తుంది. ఇది స్కూల్స్, హాస్టల్స్, జనసమర్థ్యమేళ, మురికి ప్రాంతాల్లోని పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది.

**టితింగ్ రాష్:** పండ్లు వచ్చేటప్పుడు చిగుళ్ళ ఇరిటేషన్ వల్ల పిల్లలు ఛాతీపై వచ్చి చర్మంపై చిన్న చిన్న ఎర్రటి పొక్కులు వచ్చి పోతుంటాయి.

**కెరటోసిస్ :** 2 సెం.మిలో పుండే పింక్ లేదా గోధుమ వర్ణం పాచెస్ చేతులు, ముఖం, మెడ, తలపై వచ్చి పొట్టు లేచి పక్కులు కడతాయి.

**దద్దులు:** దీన్నే అర్టికేరియా, హైవ్స్ అంటారు. వైరల్, ఫంగల్ పారిసైటిక్ ఇన్ఫెక్షన్స్ వల్ల ఎలర్జీ ఆహారం, మందులు, కెమికల్స్ చల్లని వాతావరణం, స్ట్రెస్ వంటి రియాక్షన్ వల్ల దురదలు ఎర్రగా, చిన్నగా గుండ్రంగా దద్దుర్లుంటాయి. తాకినా నొప్పి ఉంటాయి కొందరిలో మైల్డ్‌గా ఉంటే మరికొందరిలో ఎక్కువగా కొద్ది రోజులు, వారాలుంటాయి.

**బొబ్బలు :** 1 సెం.మి. సైజులో ఒకటి లేదా గుంపులుగా నీటి ద్రవంతో నిండిన బొబ్బలు శరీరంపై ఎక్కడైనా రావచ్చు. సెకండరీ ఇన్ఫెక్షన్ వల్ల బొబ్బలు చీము పడతాయి. నీటిని పగులకొట్టరాదు. ఇవి వాటంతట అవే అణిగి పోయి పొట్టులేచి లేదా పక్కులు కట్టి రాలిపోతుంటాయి.

**పులిపిర్లు :** రోగనిరోధక శక్తి ఉన్న పిల్లల్లో హెచ్‌పివి వైరస్ వల్ల చేతులు వ్రేళ్లు, ముఖ్యం, పాదాలు, మెకాళ్ళు,జననేంద్రియాలు వంటి శరీరంలోని అనేక ప్రాంతాల్లో వస్తాయి.ఇవిచూడడానికి ఎబ్బెట్టుగా ఉంటాయి. కొన్ని పులిపిర్లు నొప్పిని, కల్గిస్తాయి. బర్త్ మార్క్స్ లేదా పుట్టు మచ్చలు

**ఎర్రటి బర్త్ మార్క్స్:** రక్త కేశ నాళికలతో చేరి ఒకటి లేదా అంత కన్నాఎక్కువగా ఉండవచ్చు.

**స్ట్రాబెర్రీ హీమంజి యోమా :** ఎర్రటి స్పాంజీ ముక్కల వంటి రక్త గడ్డలుగా ముఖం, తలపై చర్మం, వీపు, ఛాతీపై ఉంటాయి. కొన్ని ఎర్రగా, చిన్నగా గట్టిగా ఉంటాయి. కొన్నిసార్లు వాటంతట అవే తగ్గిపోతాయి.

**కావర్నస్ హీమోంజి యోమా :** మెత్తగా చర్మంలోపలి డార్క్ కలకిలో ఉండి వాటంతట అవే తగ్గిపోతాయి. ఇవి రక్తంతో కూడి ఉంటాయి.

**పోర్ట్ వైన్ స్టయిన్స్ :** వ్యాకోచించిన రక్త కేశ నాళికలున్న ఎర్రటి పింక్ కలర్‌లో ముఖంపై రకరకాల ఆకృతుల్లో ఉంటాయి. చికిత్స తీసుకోకపోతే పర్మనెంట్‌గా, దట్టంగా, డార్క్ కలర్‌లోకి మారుతాయి.

**సాల్మన్ పాచెస్ :** వీటినే స్టోర్క్ బైట్స్, ఎంజెల్స్ అని అంటారు. ఇవి చిన్న రక్తనాళాలతో నుదురు, కనురెప్పలు, పై పెదవులు, కనుబొమ్మలు, మెడ వెనుక వస్తాయి.



**పిగ్మెంటేషన్ మచ్చలు మంగోలియన్ స్పాట్స్ :** నీలి వర్ణంలో మచ్చలు చంటి పిల్లల పిరుదులు, వీపు క్రింది భాగంలో, కొన్ని సార్లు ఛాతీ, చేతుల్లో ఉండి దానంతట అదే తగ్గిపోతుంది.

**పిగ్మెంటెడ్ నీవె :** వీటినే మోల్స్ అంటారు. బ్రౌన్ లేదా బ్లాక్ కలర్‌లో చర్మంపై ఒకటి లేదా గుంపులుగా అనేకం ఉండవచ్చు. ❑



# హే కృష్ణా ముకుందా

శ్రీకృష్ణుడు సాక్షాత్తు శ్రీ మన్నారాయణుడు. దుష్టులను శిక్షించడానికి ఆయా కాలాలలో అతనుఎత్తిన అవతారాలలో శ్రీకృష్ణావతారం ఒకటి. శ్రీకృష్ణుడు జగానికి ఆద్యుడు. భారత దేశంలోనే కాక చాలా దేశాలలో కూడా శ్రీకృష్ణ మందారాలు ఉన్నాయి. శ్రీకృష్ణుని కొలిస్తే ఓ ఆనిర్వచనియమైన ఆనందం కలుగుతుంది. సకల కళా వల్లభుడు శ్రీకృష్ణుడు. 1966లో అమెరికా దేశంలో ఇస్కాన్ మందిరాన్ని శ్రీ ప్రభు పాద దాస్ గారు స్థాపించారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా 108 ఇస్కాన్ దేవాలయాలు ఉన్నాయి. ఇస్కాన్ అనగా, ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణా కాన్షియస్ నెస్ అని అర్థం శ్రీకృష్ణుని గురించి చెప్పాలంటే ఒక ఉద్ గ్రంధమే అవుతుంది. చాలామంది వేలాది మంది భార్యలు ఉన్నారు అని చెబుతారు. వేలాది మంది అతన్ని కోరి వచ్చినవారే కాని శ్రీకృష్ణుడు ఎవరిని మోహించలేదు. చర పట్టు లేదు మోసగించ లేదు. స్వాతహాగా అతన్ని ఆరాధించి భార్యలు అయిన వారు ఉన్నారు. రుక్మిణి ఆ విధంగానే భార్య అయింది. రుక్మిణి హృదయంలో ఎప్పుడు శ్రీ కృష్ణుడు ఉండేవాడు. ఆమె చాలా ఆరాధనగా శ్రీకృష్ణుని ప్రేమించింది. అతని భార్యగా కావాలి అనుకుంది. అలా ఇష్ట సఖిలలో ఒకరిగా రుక్మిణి స్థానం పదిలం. పసి తనంలో శ్రీకృష్ణుని లీలలు ఇన్నీ, అన్నీ కావు. చూడముచ్చటగా ఉండటం, అందమైన వచ్చస్తు, చెరగని చిరునవ్వ శ్రీ కృష్ణుని సొంతం. బుడి, బుడి అడుగులు వేస్తూ రేపల్లె అంతా కలియ తిరిగే వాడు. కృష్ణుని అల్లరి అంతా, ఇంతా కాదు. వెన్న దొంగ అని అందరూ పిలిచే వారు. అందుకే ఉట్టి పై వెన్న కుండ ఉంచే వారు. కృష్ణుడు తెలివిగా తన పరివారంతో వెళ్ళి, వారి వీపుపై ఎక్కి వెన్న ఉట్టి అందుకుని తనివితీరా తల ఆడిస్తూ తాను అరగించి తన మిత్రులకు ఇచ్చే వాడు. అలా ప్రతి ఇంటిలో వెన్న లేకుండా పాయింది. వెన్న పోవడం చూసి అమ్మలక్కలు లబో దిబో అనేవారు. వాళ్లందరిని శ్రీ కృష్ణుడు నవ్వుతూ వెన్నలాంటి లాభలే వచ్చి పడ్డాయట. అలా రేపల్లెలో అందరి వాడైనాడు గోపాలుడు. కురు పాండవులకు ఇద్దరికీ కావాల్సిన వ్యక్తి శ్రీ కృష్ణుడు అడుగు పెట్టిన ప్రతి ఇంటికి వెన్నలాంటి లాభలే వచ్చి పడ్డాయట. అలా రేపల్లెలో అందరి వాడైనాడు గోపాలుడు. కురు పాండవులకు ఇద్దరికీ కావాల్సిన వ్యక్తి శ్రీకృష్ణుడు. కృష్ణునికి అర్జునుడంటే ఇష్టం. ఆయన సోదరుడు బాలరాముడికి దుర్యోధనుడు అంటే మహా ఇష్టం. అలా అన్న దమ్ములు ఇద్దరు చెరో పక్షం ఉండవలసి వచ్చింది. పాండవులకు అసాంతం శ్రీకృష్ణుడు అండగా ఉన్నాడు. కృష్ణుడి అండనే లేకపోతే పాండవులు ఏపాటి వారో అందరికీ తెలుసు. అయినా పాండవులు శ్రీకృష్ణుని ఎన్నడూ తులనాడ లేదు. పైగా ఆయన అంటే మంచి భక్తి, విధేయత ఉంది. వాళ్ళు కృష్ణుని ఆరాధించారు. ధర్మజుడు రాజసూయాగం చేసినప్పుడు అగ్రాధిపత్యం ఎవరికీ ఇవ్వాలి అని ఆలోచనలలో ఉండగా మీ అందరికీ ఆప్తుడు. మాకు ఇష్టమైన వాడు శ్రీకృష్ణునికే ఎస్ అధిపత్యం అని అందరూ చెప్పారు. ఇది కౌరవులకు ఇష్టం లేదు. పైకి ఏమీ అనకుండా గుంబనంగా ఉన్నారు. అందరి మాట గౌరవించి పాండవులు శ్రీ కృష్ణునికి అధిపత్యం ఇస్తున్న తరుణంలో, అదే సమయంలో శిశుపాలుడు శ్రీకృష్ణుని తులనాడటం, కృష్ణుడు ఆనాడు తన అత్తకు ఇచ్చిన మాట నెరవేర్చడం, శిశుపాలుని వధించటం అంతా కృష్ణలీలే. హే ముకుందా అని పిలువగానే కరుణించే ప్రదాత శ్రీకృష్ణుడు.

- కనుమ ఎల్లారెడ్డి.

ఆధ్యాత్మికం

# జలుబుకు చెక్ చెప్పేద్దాం..

వర్షాకాలం కదా.. చిరుజల్లులూ, జడివానలూ కురుస్తూనే ఉంటాయి. గొడుగులూ రెయిన్‌కోట్‌లూ సంచి లోంచి తీసేలోపే కాస్తయినా తడుస్తుంటాం. ఆ మాత్రానికే తమకేదో పిలుపు అందినట్టుగా జలుబూ జ్వరం వచ్చిపడతాయి. ఎంత విసుగ్గా, అసహనంగా ఉంటుందో కదూ! అందుకే పడిశం పది రోగాల పెట్టు అన్నారు. ఇక సైనసైటిస్ గనుక ఉంటే చెప్పాల్సిందే ముంది? కాస్త చల్లటి గాలి సోకినాముక్కు మూసుకుపోయి నానా యాతనగా ఉంటుంది. ఈ సమస్య నుంచి ఉపశమనం కోసం భుజంగాసనాన్ని ప్రయత్నించండి.



**ఎలా చేయాలంటే..** భుజంగమంటే పాము, పాములా శరీర ముందు భాగాన్ని పైకి లేపడమే భుజంగాసనం. బోర్లా పడుకుని రెండు అరచేతులూ ఉదరభాగానికి పక్కన అనించి ఉంచాలి. రెండు కాళ్లనూ దగ్గరగా పెట్టుకోవాలి. కదిలించకూడదు. మెల్లగా శ్వాస తీసుకుంటూ తలను పైకి లేపాలి. ఒకేసారి కాకుండా కొద్దికొద్దిగా వెనక్కి వంగాలి. కొన్ని క్షణాలు ఆగి మెల్లగా శ్వాస వదులుతూ నుదుటి భాగాన్ని కిందికి పెట్టాలి. భుజాలను, తలను ఎంత వరకూ లేపగలి గితే అంతవరకే పైకి లేపి వీలైనంత వెనక్కి వంగేందుకు ప్రయత్నించాలి. ఈ స్థితిలో 5 నుంచి 10 క్షణాల వరకూ ఉండి, శ్వాస వదులుతూ ముందుకు రావాలి. ఇలా 3 నుంచి 6 సార్లు జాగ్రత్తగా చేయాలి.

**ఇవీ లాభాలు..**
- ఊపిరితిత్తులు బలపడ తాయి. ఉబ్బసం, సైన సైటిస్ సమస్యతో బాధపడుతున్న వారికి ఉపశమనం కలుగుతుంది.
- శరీరం సరళంగా వంగుతుంది. భుజాలు, నడుము, వెన్నెముక, పొత్తికడుపు భాగాలు ఉత్తేజితమవు తాయి. అధిక కొవ్వు తగ్గుతుంది.
- రక్త సరఫరా సవ్యంగా ఉంటుంది. జీర్ణప్రక్రియ మెరుగవుతుంది. నెలసరి సమస్యలు, మానసిక ఒత్తిడి నుంచి బయటపడొచ్చు. ❑

# నువ్వుల బొబ్బట్లు



**కావలసినవి :**
తెల్లనువ్వులు : 2 కప్పులు,
బెల్లం తురుము : 2 కప్పులు,
యాలకులపొడి : ఒకటిన్నర టీస్పూన్లు,
జాజిపువ్వు పొడి : పావుటీస్పూను,
మైదా పిండి : ఒకటిన్నర కప్పులు,
నూను లేదా నెయ్యి: వేయించడానికి సరిపడా,
ఉప్పు: చిటికెడు.

**తయారుచేసే విధానం :** మైదాపిండిలో ఉప్పు, కొద్ది నెయ్యి వేసి కలపాలి. తరవాత తగినన్ని నీళ్లపోసి, పూరీపిండిలా కలిపి తడిబట్ట కప్పి ఉంచాలి. బాణలిలో నువ్వులు వేసి బంగారు వర్ణంలోకి వచ్చేవరకూ వేయించాలి. చల్లారిన తరవాత బెల్లం తురుము వేసి రెండూ కలిపి మిక్సీలో వేసి మెత్తగా చేయాలి. లేదా రోట్లో దంచినా మంచిదే. తరవాత యాల కులపొడి, జాజిపువ్వు పొడి కూడా కలిపి ఉంచాలి. మైదా పిండిని చిన్న ఉండలగా చేసుకోవాలి. ఒక ఉండని పూరీ లా వత్తి అందులో నువ్వుల మిశ్రమం పెట్టి బొబ్బట్లు మాదిరిగా వత్తాలి. ఇలాగే అన్నీ చేసు కుని నూనె లేదా నెయ్యి వేస్తూ పెనంమీద కాల్చి తీయాలి. ❑



## వన్డే వరల్డ్ కప్‌కు ఐసిసి అంపైర్ల ఎంపిక

**న్యూఢిల్లీ:** భారత్ ఆతిథ్యంలో వచ్చేనెల ఐదునుంచి జరిగే వన్డేప్రపంచకప్‌కోసం అంపైర్లను కూడా ఐసిసి ప్రకటించింది. ఈసారి 16మందిఅంపైర్లను ప్రకటించింది. నలుగురు మ్యాచ్ రిఫరీలుగా ఉంటారు. ఐసిసి అంపైర్స్ఎమిరేట్స్ ఎలైట్‌ప్యానెల్‌లో మొత్తం 12 మందితోపాటు ఐసిసి ఎమర్జింగ్ అంపైర్‌ప్యాన్‌లోని నలుగురుసభ్యులను ప్రపంచకప్‌కు అంపైర్లుగా తీసుకుంది. ఈ 16 మందిలో భారత్‌నుంచి నితిన్ మీనన్ ఒక్కరే చోటుసంపాదించారు. భారత మాజీ క్రికెటర్ జవగళ్ శ్రీనాథ్‌తో జెఫ్‌క్రోవ్, ఆండీ పైక్రాఫ్ట్, రిచీరిచర్డ్‌సన్,మ్యాచ్‌రిఫరీలుగా ఉంటారు. ఇంగ్లండ్ న్యూజిలాండ్ జట్లమధ్యజరిగే ప్రపంచకప్ ఆరంభపోరులో నితిన్‌మీనన్, కుమారధర్మసేన ఆన్‌ఫీల్డ్ అంపైర్లుగాను, పాల్ విల్సన్ థర్డ్ అంపైర్‌గాను, నాలుగో అంపైర్‌గా సైకత్, జవగళ్‌శ్రీనాథ్‌లు మ్యాచ్ రిఫరీగా వ్యవహరిస్తారు.

# ఛాంపియన్స్ ట్రోఫీ మేమే నిర్వహిస్తాం!

## జైషాకు పాక్ మాజీ ఆల్‌రౌండర్ కౌంటర్



**న్యూఢిల్లీ:** ఆసియా కప్‌ను హైబ్రిడ్‌విధానంలో పాకిస్థాన్, శ్రీలంక దేశాల్లో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.భద్రత కారణాలపై పాక్‌లో మ్యాచ్‌లు ఆడబోమని బిసిసిఐ స్పష్టంచేసింది. యుఎఇలోకొన్ని మ్యాచ్‌లు నిర్వహించాలని భావించినా చివరకు పాకిస్థాన్‌లో నాలుగుమ్యాచ్‌లు, మిగిలిన 9 మ్యాచ్‌లు శ్రీలంకలో ఆడాలన్న షెడ్యూలు ఖరారయింది. భారీ వర్షాలు శ్రీలంకలో కురుస్తుండటంతో మ్యాచ్‌లకు అంతరాయం కలుగుతోంది. సూపర్‌ఫోర్ మ్యాచ్‌లతోపాటు ఫైనల్‌మ్యాచ్‌కు వర్షం ముప్పు ఉన్నట్లు తెలుస్తోంది. దీనితో బిసిసిఐ తీరువల్లనే ఈపరిస్థితి అంటూ విమర్శలు వచ్చాయి. దీనిపై బిసిసిఐ కార్యదర్శి ఎసిసి అధ్యక్షుడు జైషా స్పందించారు. యుఎఇలోని వేడి వాతావరణంలో వన్డే మ్యాచ్‌లు ఆడేందుకు జట్లు నిరాకరించడంతోనే ఆసియాకప్‌కోసం శ్రీలంకను ఎంపికచేసినట్లు చెప్పారు. పాక్‌లో ఆర్థికసంక్షోభం, భద్రతను దృష్టిలో ఉంచుకుని మీడియాప్రసార హక్కులుపొందిన వాణిజ్య హక్కుదారులు టోర్నీ మొత్తం పాకిస్థాన్‌లో నిర్వహించేందుకు వెనుకాడారని అన్నారు. జైషా ఇచ్చిన వివరణపై పాక్ మాజీ ఆల్‌రౌండర్ షాహిద్ అఫ్రిది స్పందించాడు.

పాక్‌లో పర్యాటక ఆటగాళ్లభద్రతపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదన్నాడు. గత ఆరేళ్లలో ఏజట్టు ఎప్పుడు పర్యటించిందన్న వివరాలు పోస్టుచేస్తూ 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యం ఇవ్వడానికి పాకిస్థాన్ సిద్ధంగా ఉందని, ఈవిషయంలో జైషాకు బిసిసిఐకి ఎలాంటి అనుమానాలు అవసరం లేదని ట్వీట్‌చేసాడు. షెడ్యూలుప్రకారం 2025 ఐసిసి ఛాంపియన్స్‌ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. ఇక ఆసియాకప్ సూపర్‌ఫోర్‌మ్యాచ్‌లోభాగంగా పదిన భారత్ పాక్ మధ్య మ్యాచ్‌జరగనుంది. మ్యాచ్‌కు వర్షంముప్పు పొంచి ఉండటంతో మరుసటిరోజును కూడా రిజర్వ్‌డేగా ప్రకటించారు.



# సచిన్‌కు గోల్డెన్ టికెట్

**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా వచ్చేనెల ఐదునుంచి ప్రారంభం అవుతున్న వన్డే వరల్డ్‌కప్ మ్యాచ్‌లు వీక్షించేందుకు టికెట్లు కొనుగోళ్లు అంటేనే భారీ డిమాండ్ ఏర్పడింది. అయితే వన్డే వరల్డ్‌కప్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బిసిసిఐ పరంగా కొంతమంది ప్రముఖులకు గోల్డెన్ టికెట్లు జారీచేస్తోంది. బిగ్‌బీ అమితాబ్‌బచ్చన్‌కు గోల్డెన్ టికెట్ అందించిన బిసిసిఐ ఇపుడు క్రికెట్ దిగ్గజం, దేవుడుగా భావించే సచిన్ టెండూల్కర్‌కు కూడా గోల్డెన్ టికెట్ అందించింది. బిసిసిఐ చీఫ్ సెక్రటరీ జైషా సచిన్‌కు ఈ టికెట్‌ను అందచేసారు. ఈటికెట్లు పొందినవారికి విఐపి యాక్సెస్‌తో మ్యాచ్‌లు చూసే వెసులుబాటు ఉంది. సుమారు 20 ఏళ్లపాటు భారత్ తరపున క్రికెట్ ఆడిన సచిన్‌ను బిసిసిఐ గోల్డెన్ టికెట్‌తో సత్కరించింది. గోల్డెన్ టికెట్స్ ఫర్ ఇండియా ఐకాన్స్ ప్రోగ్రామంలో భాగంగా బిసిసిఐ గౌరవ కార్యదర్శి జైషా భారత రత్న సచిన్ టెండూల్కర్‌కు గోల్డెన్ టికెట్ అందించినట్లు బిసిసిఐ ట్వీట్‌చేసింది. దేశంలోని పది స్టేడియంలలో జరిగే వన్డే వరల్డ్‌కప్ టోర్నీకి సర్వం సిద్ధంచేసారు. 46 రోజులపాటుజరిగే 48 మ్యాచ్‌లు ఇపుడు క్రికెట్‌ఫ్యాన్స్‌కు కీలకం అయ్యాయి.

# ఐపిఎల్‌లోకి మళ్లీ మిచెల్‌స్టార్క్ రీఎంట్రీ!



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా స్టార్‌పేసర్ మిచెల్ స్టార్క్ ఎట్టకేలకు తన నిర్ణయం మార్చుకున్నాడు. కొన్ని సీజన్లు ఉద్దేశ్యపూర్వకంగానే ఐపిఎల్‌కు దూరంగా ఉన్న ఈ ఎడమచేతి పేసర్ తన నిర్ణయం మార్చుకుని ఐపిఎల్ 2024లో పాల్గొంటానని వెల్లడించాడు. ఇందుకోసం ఈ ఏడాది చివరిలోనిర్వహించే వేలంలో పాల్గొంటానని స్టార్క్ స్వయంగా వెల్లడించాడు. ఐపిఎల్‌లో అత్యధిక ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న జట్లలో ఒకటిగా ఉన్న ఆర్సీబీ తరపున 2014, 2015 సీజన్లలో ఆడిన స్టార్క్ రెండుసీజన్లలోను 276 మ్యాచ్‌లు ఆడాడు. 34 వికెట్లుతీసాడు. గాయం కారణంగా ఐపిఎల్ 2016 సీజన్ ఆడలేదు. అంతర్జాతీయ షెడ్యూలు వలత్ల 2017లో ఐపిఎల్ ఆడకూడదని స్టార్క్ నిర్ణయించుకున్నాడు. 2018లో వేలంలోకి రాగా కెకెఆర్ ఆతడిని సొంతంచేసకుంది. గాయం కారణంగా ఆసీజన్‌కు స్టార్క్ దూరం అయ్యాడు. అప్పటినుంచి మళ్లీ వేలానికి రాలేదు. జాతీయ జట్టే ముఖ్యమని అందుకే ఐపిఎల్ ఆడటంలేదని చెప్పాడు. స్వదేశంలో జరిగిన బిగ్‌బాష్‌లీగ్‌సహా ఇతర ఏటి20లీగ్‌లలోకూడా ఆడలేదు. కేవలం ఆస్ట్రేలియా జట్టుకే పరిమితం అయిన స్టార్క్ ఈసారి ఐపిఎల్‌కు వస్తానని చెప్పాడు. 2024 జూన్‌లో అమెరికా, వెస్టిండీస్ సంయుక్త ఆధ్వర్యంలో టి20ప్రపంచకప్ ప్రారంభం అవుతోంది. అందుకు సన్నాహకంగా ఐపిఎల్ 2024ను వాడాలని స్టార్క్ చెప్పాడు. ఎనిమిదేళ్ల తర్వాత ఐపిఎల్‌లోకి అందుకోసమే మళ్లీ రీ ఎంట్రీ ఇస్తున్నాడు.



# క్రిస్‌గేల్ రికార్డుపై రోహిత్ ఫోకస్

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్ దిగ్గజం క్రిస్‌గేల్ రికార్డు తాను బద్దలుకొడితే బావుంటుందని టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ అన్నాడు. ఇలాంటి విషయాలపై తాను ఎక్కువ ఆలోచించనని అన్నాడు. 2007లో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన ఈముంబయి బ్యాటర్ ఒకప్పుడు జట్టులో చోటుకోసం ఎదురు చూసేవాడు. మాజీ కెప్టెన్ ధోనీచొరవతో ఓపెనర్‌గా ప్రమోట్ అయిన రోహిత్ హిట్‌మ్యాన్‌గా మారిపోయాడు. అద్భుత ఆటతీరుతో అంచలంచెలుగా ఎదిగి ఏకంగా టీమిండియా కెప్టెన్ అయ్యాడు. వన్డేల్లో ఎవరికీ సాధ్యంకాని రీతిలో మూడు డబుల్ సెంచరీలు బాది చరిత్రసృష్టించాడు. సిక్సర్లపరంగా కూడా టీమిండియా బ్యాటర్లందరికంటే ముందున్నాడు. టెస్టు, వన్డే, టి20 ఫార్మాట్లలో వరుసగా 77,280,182 సిక్స్‌లుబాదాడు. ఇపుడు అంతర్జాతీయ రికార్డుపై కన్నేసాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సిక్సర్లుబాదిన బ్యాటర్‌గా విండీస్ క్రికెటర్ క్రిస్‌గేల్ తన పేరిట ప్రపంచరికార్డురాసుకున్నాడు. 483 మ్యాచ్‌లలో యూనివర్సల్ బాస్ ఏకంగా 553 సవిక్స్‌లుబాదాడు. కాగా క్రిస్‌గేల్ రికార్డును అధిగమించేందుకు రోహిత్‌కేవలం 15సిక్స్‌ల దూరంలోఉన్నాడు. రోహిత్ తన తాజా ఇంటర్వ్యూలో ఇది సాధ్యమైతే అరుదైన రికార్డుగా మిగిలిపోతుంది. అయినా క్రిస్‌గేల్ రికార్డును బద్దలు కొడతానని అస్సలు అనుకోలేదు. ఇలాంటి వాటి గురించి ఆలోచించడమే ఫన్నీగా ఉంటుందని అన్నాడు. ఇప్పటివరకూ చూస్తే 539 సిక్సర్లతో రెండోస్థానంలోనే రోహిత్ కొనసాగుతున్నాడు.



# ట్రంప్‌తో కలిసి ధోనీ గోల్ఫ్

**న్యూయార్క్:** అమెరికా పర్యటనలో యుఎస్ ఓపెన్ టోర్నీని సన్నిహితులతోకలిసి ప్రత్యక్షంగా పాల్గొని వీక్షించిన మాజీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీ తాజాగా అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఆహ్వానంతో ఆయన గోల్ఫ్‌క్లబ్‌లోట్రంప్‌తో కలిసి గోల్ఫ్ ఆడారు. ట్రంప్‌కు సొంతంగా ఉన్న నేషనల్ గోల్ఫ్‌క్లబ్ బెడ్మినిస్టర్‌లో ఇరువురూ గోల్ఫ్‌లో పాల్గొన్నారు. ధోనీ ట్రప్ గోల్ఫ్ ఆడుతున్న విడియోను వాణిజ్యవేత్త సంఘ్వీ ఇన్‌స్టాగ్రామ్‌స్టోరీగా పోస్టుచేసారు. దుబాయ్‌లో వ్యాపారాలుచేస్తున్న సంఘ్వీకూడా ధోనీ, ట్రంప్‌తో కలిసి ఫోటోదిగారు. ధోనీతో కలిసి బోలెడన్ని ఫోటోలు దిగిన సంఘ్వీ వాటిని ఇన్‌స్టాలో అప్‌లోడ్‌చేసారు. ట్రంప్‌ను కలవడానికిముందు రోజు ధోనీయ ఉఎస్ ఓపెన్‌మ్యాచ్ చూసారు. అమెరికా ఓపెన్ టెన్నిస్‌లో కార్లోస్ అల్కరాజ్, అలెగ్జాండర్ జ్వెరేవ్‌మధ్యజరిగిన క్వార్టర్‌ఫైనల్స్ మ్యాచ్ ఆసాంతం ధోనీ వీక్షించాడు. ధోనీ అమెరికాలో ఉన్న సమాచారం తెలిసిన మాజీ అధ్యక్షుడు ట్రంప్ ధోనీని ఆహ్వానించారు. ఈమేరకు ట్రంప్ గోల్ఫ్ కోర్టులోనే ఇరువురు కలిసి కొంతసేపు ఆడారు.

# నగదు నిల్వల నిష్పత్తి దశలవారీ తొలగింపు: ఆర్‌బిఐ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** పెరుగుతున్న నగదు నిల్వల నిష్పత్తిని దశలవారీగా నిలిపివేస్తున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించింది. వచ్చే ఒక నెలలో పెరుగుతున్న నగదు నిల్వల నిష్పత్తి దశలవారీగా తగ్గించనున్నట్లు పేర్కొంది. 'సమీక్షలో, ఐ-సిఆర్‌ఆర్‌ని దశలవారీగా నిలిపివేయాలని నిర్ణయించబడింది' అని ఆర్‌బిఐ ఒక ప్రకటనలో తెలిపింది. సమీక్ష తర్వాత పెరుగుతున్న నగదు నిల్వల నిష్పత్తిని దశలవారీగా ఉపసంహాకరించుకోవాలని నిర్ణయించినట్లు ఆర్‌బిఐ వివరించింది. రూ.2వేల నోటు ఉపసంహారణ ప్రకటన తర్వాత, బ్యాంకుల వద్దనగదు పెరిగింది. దీనిని తగ్గించేందుకు ఆగస్టు 10, 2023న ద్రవ్య విధానాన్ని ప్రకటిస్తూ, ఆర్‌బిఐ గవర్నర్ బ్యాంకులు 10 శాతం పెరిగిన నగదు నిల్వల నిష్పత్తిని కొనసాగించాలని నిబంధన పెట్టారు. ప్రస్తుత, అభివృద్ధి చెందుతున్న లిక్విడిటీ పరిస్థితుల అంచనా ఆధారంగా,



ఐ-సిఆర్‌ఆర్ కింద జప్తు చేయబడిన మొత్తాలను దశలవారీగా విడుదల చేయాలని నిర్ణయించారు. తద్వారా సిస్టమ్ లిక్విడిటీ ఆకస్మిక మార్పులకు గురికాకుండా ఉంటాయని చెప్పింది. ఆర్‌బిఐ సెప్టెంబరు 9న నిర్వహించే ఐ-సిఆర్‌ఆర్ కొనసాగిస్తారు. దీన్ని అక్టోబరు 7న విడుదల చేయనున్నట్లు సెంట్రల్ బ్యాంకు తెలిపింది. ఇంక్రిమెంటల్ క్యాష్ రిజర్వ్ రేషియో కింద డిపాజిట్ చేసిన మొత్తాన్ని దశలవారీగా విడుదల చేస్తామని ఆర్‌బిఐ తెలిపింది. ఆగస్టు 10, 2023న జరిగిన ఆర్‌బిఐ ద్రవ్య విధాన సమావేశంలో, బ్యాంకులకు 10శాతం పెరుగుతున్న నగదు నిల్వల నిష్పత్తిని పక్కన పెట్టాలని ఆర్‌బిఐఆదేశించింది. అయితే ఇప్పుడు పండుగల సీజన్ కావడంతో నగదుకు డిమాండ్ పెరుగుతోంది. అటువంటి పరిస్థితిలో బ్యాంకులు దానిని వెనక్కి తీసుకోవాలని నిరంతరం అభ్యర్థిస్తున్నాయి. పండుగ సీజన్‌లో బ్యాంకులు గరిష్టంగా రుణాలు ఇవ్వడానికి వీలుగా, పెరుగుతున్న నగదు నిల్వల నిష్పత్తి నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆర్‌బిఐ నిర్ణయించింది.

## తప్పనిసరి హాల్‌మార్కింగ్ మరింత విస్తరణ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** బంగారు నగలకు హాల్‌మార్కింగ్ తప్పనిసరి చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని మరిన్ని జిల్లాలకు కేంద్రం వర్తింపచేసింది. మూడో దశలో భాగంగా 16 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పరిధిలోని 55 జిల్లాల్లో కొత్తగా అమల్లోకి తీసుకొచ్చింది. ఎపి నుంచి 5, తెలంగాణలో 4 జిల్లాలు తాజాగా ఈ జాబితాలో చేరాయి. బంగారం స్వచ్ఛతను సూచించే హాల్‌మార్కింగ్‌ను 2021 జూన్ 16 వరకు స్వచ్ఛందంగా అమలు చేయాలని సూచించింది. ఆ తర్వాత నుంచి దశలవారీగా అమలు చేస్తూ వస్తోంది. మూడో దశతో దేశవ్యాప్తంగా 343 జిల్లాల్లో తప్పనిసరి నిబంధన అమల్లోకి వచ్చినట్లయింది. ఈ మేరకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ నోటిఫికేషన్ జారీచేసింది. 2021 జూన్ 23న తొలుత 256 జిల్లాల్లో బంగారు ఆభరణాలకు హాల్‌మార్కింగ్ తప్పనిసరి నిబంధనను కేంద్రం తీసుకొచ్చింది. 2022 ఏప్రిల్ 4 నుంచి రెండో ఫేజ్‌లో భాగంగా 32 జిల్లాలను, తాజాగా 55 జిల్లాల్లో హాల్ మార్కింగ్‌ను తప్పనిసరి చేశారు. హాల్‌మార్కింగ్‌కు నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తున్న బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఈ నిబంధనను సమర్థంగా అమలు చేస్తోం దని, రోజుకు సగటున 4 లక్షల బంగారు ఆభరణాలకు హాల్‌మార్కింగ్ జరుగుతోందని



కేంద్రం తెలిపింది. రిజిస్టర్డ్ జ్యుయెల్లర్స్ సంఖ్యతో పాటు పరీక్ష, హాల్ మార్కింగ్ కేంద్రాల సంఖ్య కూడా పెరిగిందని పేర్కొంది. బిఐఎస్ కేర్ యాప్ ద్వారా వినియోగదారులు ఆభరణాల స్వచ్ఛతను ఆభరణంపై ఉండే హెచ్‌యుఐడి ఎంటర్ చేసి తనఖీ చేసుకోవచ్చని తెలిపింది. బిఐఎస్ కేర్ యాప్ డౌన్‌లోడ్స్ కూడా 2021-22లో 2.3 లక్షలుగా ఉండగా, ప్రస్తుతం ఆర్థిక సంవత్సరానికి 12.4 లక్షలకు చేరినట్లు వెల్లడించింది.

## భారీగా పెరిగిన చమురు ధరలు

**ముంబై, సెప్టెంబరు 8:** గత కొంత కాలంగా తగ్గుతూ వస్తున్న చమురు ధర ప్రస్తుతం భారీగా పెరుగుతోంది. గత సెషన్‌లో ఒక శాతానికిపైగా పెరిగి 10 నెలల గరిష్టస్థాయికి చేరుకుంది. ఫ్రంట్-మంత్ బ్రెంట్ ఫ్యూచర్స్ ఆరు నెలల్లో ధరల కంటే బ్యారెల్ 4.13 డాలర్ల వద్ద తొమ్మిది నెలల గరిష్టస్థాయికి చేరుకుంది. సౌదీ అరేబియా, రష్యా తమ చమురు ఉత్పత్తిని సంవత్సరం చివరి వరకు పొడిగించాయి. బ్రెంట్ ముడి చమురు ధర వారంలోనే సుమారు 6.5 శాతం వరకు పెరిగింది. రష్యా కొద్ది నెలలుగా ఎగుమతుల్లో స్వచ్ఛంద కోత విధిస్తోంది. ఒపెక్ ప్లస్ తాజా నిర్ణయంతో మంగళవారం తొలిసారిగా బ్యారెల్ ముడి చమురు ధర 90 డాలర్ల ఎగువకు





చేరింది. మార్కెట్ పరిస్థితులను బట్టి కోతలను పెంచడం లేదా ఉత్పత్తిని పెంచడం కోసం సౌదీ అరేబియా, రష్యా రెండు దేశాలు తమ నిర్ణయాలు నెలవారీగా సమీక్షించుకుంటున్నాయి. సౌదీ అరేబియా, రష్యా సంయుక్తంగా 1.3 ఎంబిపిఎస్ స్వచ్ఛంద కోతను విధిస్తున్నాయి. రష్యా భారత్‌కు ఎగుమతి చేసే ముడి చమురుపై రాయితీ ఇవ్వడం కూడా తగ్గిస్తోంది. ప్రస్తుత మార్కెట్ ధర బ్యారెల్ చమురుకు 86డాలర్లుగా డబ్ల్యూటిఐ క్రూడాయిల్ అక్టోబరులో 84.50డాలర్లు, రెసిస్టెన్స్ 88-90 డాలర్ల వద్ద ఉంటుందని బిఎన్‌పి పరిబాస్ ఇమ్రాన్ చెప్పారు. చమురు ధర పెరగడంతో చమురును ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్న దేశాలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. ముఖ్యంగా భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశం ఉంది.

# వాణిజ్యం

## ఆపిల్‌కు రెండు రోజుల్లో రూ.16 లక్షల కోట్లు ఆవిరి!

**వాషింగ్టన్, సెప్టెంబరు 8:** అమెరికా టెక్ దిగ్గజం ఆపిల్‌కు చైనా సెగ గట్టిగానే తాకింది. ఈ సంస్థ షేర్లు కేవలం రెండు రోజుల్లో 200 బిలియన్ డాలర్లు అంటే రూ.16.63 లక్షల కోట్లు మేరకు విలువ కోల్పోయాయి. ఇది కంపెనీ మొత్తం విలువలో సుమారు ఆరు శాతానికి సమానం. ఆపిల్‌కు ఉన్న అతిపెద్ద మార్కెట్లలో చైనా కూడా ఒకటి. ఆ సంస్థ మొత్తం ఆదాయంలో 18శాతం ఇక్కడి నుంచే వస్తుంది. దీంతోపాటు ఆపిల్ ఫోన్ల ఉత్పత్తి సంస్థ ఫాక్స్‌కాన్‌కు చైనాలో అతిపెద్ద తయారీ యూనిట్ ఉంది. వాల్‌స్ట్రీట్‌లో అతిపెద్ద మార్కెట్ విలువ ఉన్న కంపెనీల్లో ఆపిల్ కూడా ఒకటి. దీని మార్కెట్ విలువ 2.8 లక్షల కోట్ల డాలర్లు. ఇటీవల చైనాలో ప్రభుత్వ ఉద్యోగులు ఎవరూ ఆఫీసు పనులకు ఆపిల్ ఐఫోన్లు సహా ఇతర ఏ విదేశీ బ్రాండ్ ఫోన్లూ వాడొద్దని సూచించినట్లు వాల్‌స్ట్రీట్ జర్నల్ బాంబు పేల్చింది. ఇక ప్రభుత్వ ఆధీనంలోని కంపెనీల ఉద్యోగులు కూడా ఆపిల్ ఫోన్లను తీసుకురాకూడదని ఆదేశించే అవకాశం ఉందంటూ ఆ మర్నాడే బ్లూమ్‌బెర్గ్ వెల్లడించింది. సెప్టెంబరు 12న ఐఫోన్-15 విడుదలకు ముందు వచ్చిన ఈ కథనాలు ఆపిల్ పెట్టుబడిదారుల్లో భయాల్ని రేకెత్తించాయి. చైనా మాత్రం ఈ కథనాలపై ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు.



బీజింగ్-వాషింగ్టన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితిలో తాజా కథనాలు ఆజ్యం పోశాయి. ఈ యేడాది అమెరికా తన మిత్రదేశాలైన జపాన్, నెదర్లాండ్స్‌తో కలిసి చైనాకు చిప్ టెక్నాలజీ ఎగుమతులను నియంత్రించింది. దీనికి ప్రతిగా చైనా నుంచి పశ్చిమ దేశాల సెమీకండక్టర్ పరిశ్రమకు సరఫరా అయ్యే రెండు కీలక పదార్థాల ఎగుమతులను చైనా నిలువరించింది. దీంతోపాటు దేశీయ చిప్ పరిశ్రమను బలోపేతం చేయడానికి ఏకంగా 40 బిలియన్ డాలర్లను బీజింగ్ కేటాయించింది. అంతేకాకుండా ఇటీవల చైనాకు చెందిన హువావే సంస్థ అత్యాధునిక మేట్ 60 ప్రో ఫోన్‌ను ఆవిష్కరించింది. దీనిలో చైనాకు చెందిన ఎస్ఎంఐసి తయారు చేసిన 5జి కిరిన్ 9000ఎస్ ప్రాససర్‌ను వాడింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబరు 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం కూడా లాభాల్లోనే ముగిసాయి. దాదాపు ఈ వారం మొత్తం సూచీలు సానుకూలంగానే కదలాడాయి. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటికీ, మన సూచీలురాణించడం విశేషం. రూపాయి పతనం, ముడి చమురు ధరలు కలవర పెడుతున్నా సూచీలు మాత్రం లాభాల్లోనే కొనసాగాయి. చివరికి సెన్సెక్స్ 333.35 పాయింట్లు పెరిగి 66,598.91 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 92.90 పాయింట్లు పెరిగి 19,819.95 పాయింట్ల వద్ద స్థిరపడింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో మారకంలో రూపాయి రూ.82.97 వద్ద నిలిచింది. ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, ఎల్‌అండ్‌టి, బజాజ్ ఫిన్‌సర్వ్, భారతీఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, టైటాన్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐసిఐసిఐబ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐటిసి, అల్ట్రాటెక్ సిమెంట్స్, టెక్ మహీంద్రా, టాటా స్టీల్, విప్రో, టిసిఎస్, జెఎస్ డబ్ల్యూ స్టీల్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




ల్యాండ్‌మార్క్ కార్స్ తమ డీలర్‌షిప్ నెట్‌వర్క్‌కు ఎంఅండ్‌ఎంను కూడా చేర్చింది. దీంతో ఈ షేరు శుక్రవారం 12.53 శాతం పెరిగి రూ.815 వద్ద నిలిచింది. భారత్‌లో ఏఐ అభివృద్ధికి రిలయన్స్ ఇండస్ట్రీస్ న్విడియాతో భాగస్వామ్యం కుదుర్చుకొంది. రిలయన్స్ షేరు శుక్రవారం 0.78 శాతం పెరిగి రూ.2,451 వద్ద నిలిచింది. క్యాటరింగ్ కాంట్రాక్ట్‌ను రైల్వేలు ఐఆర్‌సిటిసికి అప్పగించాయి. ఐఆర్‌సిటిసి షేరు 2.50 శాతం పెరిగి రూ.724.90 వద్ద నిలిచింది.

## సెమీకండక్టర్ తయారీలోకి రిలయన్స్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** బిలియనీర్ ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ సెమీకండక్టర్ తయారీలోకి అడుగుపెట్టనుంది. అందుకోసం ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. రిలయన్స్ నిర్ణయంతో దేశీయంగా పెరుగుతున్న చిప్‌ల డిమాండ్‌ను, సరఫరా అవసరాలను తీర్చగలదని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఇద్దరు వ్యక్తులు తెలిపారు. సెమీకండక్టర్ తయారీ కోసం టెక్నాలజీ సహకారంలో భాగంగా విదేశీ కంపెనీతో ప్రారంభ చర్చలు జరిపినట్లు ఒకరు పేర్కొన్నారు. ఈ రంగంలో పెట్టుబడులు పెట్టే ఉద్దేశం ఉన్నప్పటికీ, ఎప్పటిలోగా అనేది సంస్థ నిర్ణం తీసుకోలేదని, ఇంకా దీనిపై సరైన స్పష్టత కోసం కొంత సమయం పడుతుందన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి రిలయన్స్ సంస్థ అధికారికంగా స్పందించాల్సి ఉంది. భారత్‌ను ప్రపంచానికి సెమీకండక్టర్లను అందించే కేంద్రంగా మార్చాలని కోరుకుంటున్నట్లు భారత ప్రధానిమోడీ ఒక ప్రకటనలో చెప్పిన విషయంవిదితమే. 2021లో మొదటగా దీని కోసం ప్రభుత్వం చర్యలు మొదలు పెట్టినప్పటికీ సవాళ్లు ఎదురయ్యాయి. ఆ తర్వాత దేశీయ వేదాంత, తైవాన్‌కు చెందిన ఫాక్స్‌కాన్‌లు జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసినప్పటికీ ఆ తర్వాత ఇది రద్దయింది. ప్రస్తుతానికి దేశంలో చిప్‌ల తయారీ కేంద్రాలు లేవు. ఒకవేళ రిలయన్స్ సంస్థ ఈ విభాగంలోకి అడుగుపెడితే టెలికం, ఎలక్ట్రానిక్ పరికరాల వ్యాపారాలను ప్రభావితం చేయగలదని, అనేక ప్రయోజనాలు ఉంటాయని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.